


**న్యూస్-9**
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 29 | వెల : 4 | శనివారం 11 జనవరి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12



- కాలుష్య కారక వాహనాలకు అవుటర్ రింగ్‌రోడ్‌కు
- స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది మహిళలు
- వారు క్యాంటీన్లు ఏర్పాటు చేసుకుందుకు చర్యలు
- విద్యార్థులకు 40 శాతం డైట్, 200 శాతం కాస్మొటిక్ ఛార్జీలను పెంచాం
- సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

## చంద్ర మండలానికి వెళ్లిన
# భూమ్మీద ఎలా ఉండాలో తెలియటం లేదు

హైదరాబాద్,జనవరి 10 : హైదరాబాద్ ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు ప్రయ త్నిస్తున్నామని, చంద్రమండలానికి వెళ్తున్నాం.. కానీ భూమిపైన ఎలా ఉండాలో మాత్రం తెలుసుకోలేక పోతున్నామని అన్నారు. సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశం శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహిం చారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐఐ ప్రతినిధులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. కాలుష్య కారక వాహనాలను అవుటర్ రింగ్ రోడ్డు అవతలికి తరలిస్తున్నామన్నారు. తెలంగా ణలో స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని, ప్రభుత్వ కార్యాలయాల్లో స్వయం సహాయక మహిళా సంఘాలతో క్యాంటీన్లు ఏర్పాటు చేయించామన్నారు. మహిళా సంఘాలతో సోలార్ పవర్ స్టేషన్లు ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తి చేసేలా మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామని, హైటెక్ సిటీ పక్కనే మహిళా సంఘాల ఉత్పత్తులను విక్రయించుకు నేందుకు మూడున్నర ఎకరాల స్థలంలో స్టాల్స్ ఏర్పా టు చేశామని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ ఛార్జీలను పెంచామని సీఎం

వివరాలు 2లో

## రాష్ట్రాలకు పన్నుల
# వాటా విడుదల

- తెలంగాణకు రూ.3,637 , ఆంధ్రప్రదేశ్‌కు రూ.7,002 కోట్లు




/న్యూఢిల్లీ,జనవరి 10: దేశంలోని వివిధ రాష్ట్రాలకు కేంద్రం శుభవార్త చెప్పింది. పన్నుల్లో వాటా కింద తెలంగాణతో పాటు పలు రాష్ట్రాలకు నిధులను విడుదల చఏసింది. దేశంలో ని 28 రాష్ట్రాలు/యూటీలకు కలిపి జనవరి నెలకు మొత్తం రూ. 1,73,030 కోట్లు

వివరాలు 2లో

## హరీష్ అరెస్ట్ విషయంలో
# హైకోర్టు ఆదేశం

### - మధ్యంతర ఉత్తర్వులు పొడిగింపు



/హైదరాబాద్,జనవరి 10 : ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్‌రావును అరెస్టు చేయ వద్దన్న మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టును పొడిగించింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి గాదగోని చక్రధర్ గౌడ్ ఫిర్యాదు మేరకు నమోదైన కేసుపై తాజాగా హైకోర్టు విచారణ చేపట్టింది. కౌంటర్ దాఖలు చేయాలని చక్రధర్ గౌడ్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 28వ తేదీకి వాయిదా వేసింది. అప్పటివరకు హరీశ్‌రావును అరెస్టు చేయవద్దనే ఉత్తర్వులను పొడిగించింది. హరీశ్‌రావు మంత్రిగా ఉన్న సమయంలో తన ఫోన్ ట్యాపింగ్ చేశారని, తనపై బెదిరింపులకు పాల్పడ్డారని గత నెల 1వ తేదీన సిద్దిపేటకు చెందిన రియల్‌ఎస్టేట్ వ్యాపారి, కాంగ్రెస్ నేత గాదగోని చక్రధర్ గౌడ్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో హరీశ్‌రావుపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో తనపై నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్‌ను రద్దు చేయాలని, తనను అరెస్టు చేయకుండా ఆదేశాలివ్వాలని హరీశ్‌రావు అప్పట్లో హైకోర్టును ఆశ్రయించారు. హరీశ్‌రావు పిటిషన్‌పై గతంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. ఆయన్ను అరెస్టు చేయరాదని పోలీసులను ఆదేశించింది. హరీశ్‌రావుపై ఎటువంటి కఠిన చర్యలు తీసుకోరాదని కూడా పంజాగుట్ట పోలీసులకు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. హరీశ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసిన చక్రధర్‌గౌడ్‌కు నోటీసులు జారీచేసింది. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ఆయనను ఆదేశించింది.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ

- ఫార్ములా రేస్ కేసులో నిధులు ఎందుకు బదలాయించారు
- 700 కోట్లు ఎ క్కడ లాభాలు వచ్చాయో కెటిఆర్ చెప్పగలడా
- కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు



కరీంనగర్,జనవరి10: ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్ అరెస్ట్ అయితే ఆందోళనలు ఎందుకు చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ ఏమైనా స్వాతంత్ర్య సమరయోధు డా అని ప్రశ్నించారు. అందుకోసం ఏమైనా జైలుకు వెళతారా అని నిలదీస్తూ.. బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్ అయ్యారు. శుక్రవారం ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. సర్కార్ సొమ్మును అక్రమ ంగా కట్టబెట్టి పైగా అడ్డగోలుగా మాట్లాడతవా అని కేటీఆర్ పై సీరియస్ అయ్యారు. కేబినెట్ ఆమోదం

వివరాలు 2లో



## నేటి నుంచి
# సంక్రాంతి సెలవులు

### - మళ్లీ 18వ తేదీన తెరుచుకోనున్న బడి తలుపులు

/హైదరాబాద్,జనవరి 10 : తెలంగాణలో సంక్రాంతి పండుగ హడావుడి మొదలైంది. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. ఎందుకంటే రేపట్నుంచి స్కూళ్లకు సంక్రాంతి సెలవులు కాబట్టి. స్కూల్ విద్యార్థులు

వివరాలు 2లో

## ఎమ్మెల్సీ ఎన్నికలకు బిజెపి అభ్యర్థుల ప్రకటన

- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి
- టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్క కొమురయ్య
- మరో అభ్యర్థిగా సర్వోత్తం రెడ్డిల పేర్లు వెల్లడి



/హైదరాబాద్,జనవరి 10 : తెలంగాణలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. అందరి కంటే ముందుగానే మూడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి ప్రత్యర్థి పార్టీలకు బీజేపీ షాక్ ఇచ్చింది. రాష్ట్రంలో రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎన్నికల సంఘం ప్రకటన జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు నిజామాబాద్-ఆదిలాబాద్- కరీంనగర్- మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి పేరును బీజేపీ ఖరారు చేసింది. నిజామాబాద్ -అదిలాబాద్- కరీంనగర్- మెదక్-టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్క కోమరయ

వివరాలు 2లో

## తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా
# వైకుంఠద్వార దర్శనం

- వైష్ణవాలయాలకు పోటెత్తిన భక్తజనం
- యాదాద్రి, భద్రాద్రి, ధర్మపురిల్లో ఉత్తర ద్వారదర్శనం

హైదరాబాద్,జనవరి 10 : వైకుంఠ ఏకాదశి వేడుకలు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం రాత్రి నుంచి పలు వైష్ణవాలయాలకు భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. ఆలయాలను తెరచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు ఉత్తరద్వార దర్శనం కల్పించారు. ఈ రోజు విష్ణువును దర్శించుకుంటే వైకుంఠం ప్రాప్తిస్తుందని భక్తుల నమ్మకం. దీంతో ఈ పుణ్య రోజున భక్తులు లక్షలాదిగా వైష్ణవాలయాలకు తరలివస్తారు. తిరుమలలో స్వామివారికి ఏకాంతంగా కైంకర్యాలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం 4.30 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పించారు.భద్రాచలంలో సరిగ్గా ఉదయం 5 గంటలకు భక్తులకు సీతారామచంద్ర స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు. స్వామి సేవలో తరించేందుకు భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. యాదగిరిగుట్టలో స్వామి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. గరుడ వాహనంపై వాసుదేవుడి రూపంలో స్వామివారు ఉత్తర ద్వార దర్శనం ఇవ్వనున్నారు. ఇవాళ స్వామివారికి గరుడ సేవోత్సవం, తిరువీధిసేవ నిర్వహించనున్నారు. ధర్మపురి నరసింహస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు.గోదావరిలో స్నానాలు ఆచరించిన భక్తులు



స్వామిని దర్శించుకున్నారు. జంటనగరాల్లో పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. హిమాయత్ నగర్, జూబ్లీహిల్స్ వెంకటేశ్వరాలయాలు, బంజారాహిల్స్ వేంకటేశ్వరాలయం, చిక్కడపల్లి, పెద్దమ్మగుడి, నానాక్‌రామ్ గూడ, ఓల్డ్ సిటీ రంగనాథ స్వామి ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజనలు చేసారు. వేకవ జామునుంచే ఆలయాలను దర్శించుకుని వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. చిలుకూరు ఆలయానికి కూడా భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



## రూ.168 కోట్లతో నేతన్నలకు
# అభయహస్తం పథకం

హైదరాబాద్,జనవరి 10 :రాష్ట్రంలోని చేనేత, మరమగ్గాల కార్మికుల సంక్షేమం, వారి సమగ్ర అభివృద్ధి కోసం రూ. 168 కోట్లతో చేనేత అభయహస్త పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తుందని వ్యవసాయం, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ పథకాన్ని ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదొక నిదర్శనమని ఆయన అన్నారు.ఈ పథకం ద్వారా తెలంగాణ నేతన్న పొదుపు (పొదుపు నిధి), తెలంగాణ నేతన్న భద్రత (నేతన్న భీమా), తెలంగాణ నేతన్నకు భరోసాలు అమలు చేయడం జరుగుతుందని, నేతన్న పొదుపు కోసం బడ్జెట్ ద్వారా రూ. 115 కోట్లు, నేతన్న భద్రత కోసం రూ. 9 కోట్లు, నేతన్న భరోసా పథకానికి రూ. 44 కోట్లు కేటాయింపులు జరిపినట్లు మంత్రి వివరించారు.

వివరాలు 2లో

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల

(మొదటి పేజీ తరువాయి)

విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో తెలంగాణకు రూ.3,637 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు రూ.7,002 కోట్లు ఇచ్చింది. మూలధన వ్యయం, అభివృద్ధి, సంక్షేమానికి నిధులు విడుదల చేస్తున్నట్లు పేర్కొంది. కాగా.. గత నెల(డిసెంబర్)లో రూ. 89,086 కోట్లను పన్నుల్లో వాటా కింద రాష్ట్రాలకు పంపిణీ చేసిన సంగతి తెలిసిందే.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ ఒక్కటే

(మొదటి పేజీ తరువాయి)

లేకుండా విదేశీ కంపెనీకి అంత అర్జెంట్‌గా 55 కోట్లు విడుదల చేయాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. ఫార్ములా ఈ రేస్ తో ప్రభుత్వానికి రూ.700 కోట్లు లాభం వచ్చిందని కేటీఆర్ అంటున్నారు.. మరీ ఆ లాభాలు ఎక్కడ వచ్చాయెూ చూపిం చాలని డిమాండ్ చేశారు. లొట్టపీసు సీఎం, లొట్ట పీసు ప్రభుత్వం అని కేటీఆర్ నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నా.. సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉంటున్నారు..? ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రేవంత్‌ను అడ్డగోలుగా తిడుతున్నా పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యమేంటని అన్నారు. ఢిల్లీ వెళ్లి కేసీఆర్ కాంగ్రెస్ హై కమాండ్‌కు కప్పం కడుతున్నందుకే రేవంత్ ఏం చేయలేక పోతున్నారా.. అని నిలదీశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని.. ఆ రెండు పార్టీలు ఒక్కటేనని విమర్శలు గుప్పించారు.

## నేటి నుంచి సంక్రాంతి సెలవులు

(మొదటి పేజీ తరువాయి)

సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబై పాఠశాలలకు వెళ్లారు. రాష్ట్రంలోని అన్ని రకాల పాఠశాలలకు జనవరి 11 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించారు. 18వ తేదీన పాఠశాలలు తిరిగి తెరుచుకోనున్నాయి. ఇక జూనియర్ కాలేజీలకు జనవరి 11 నుంచి 16 వరకు సెలవులు ప్రకటించారు. 17న పునఃప్రారంభం కానున్నాయి. సెలవు దినాల్లో ఎట్టి పరిస్థితుల్లో కూడా తరగతులు నిర్వహించకూడదని ఇంటర్మీడియట్ బోర్డు ప్రయివేటు కాలేజీల యాజమాన్యాలను హెచ్చరించింది. ఇంటర్ బోర్డు నిబంధనలు ఉల్లంఘించిన కాలేజీలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు బిజెపి అభ్యర్థుల ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించింది. అలాగే వరంగల్- ఖమ్మం-నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సర్వోత్తం రెడ్డిని కాషాయం పార్టీ ప్రకటించింది. అన్ని ప్రధాన పార్టీల కంటే ముందే తమ అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ.. ప్రచారంలోనూ దూకుడు పెంచేలా కసరత్తు చేస్తోంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మెరుగైన స్థానాలు సాధించడంతో ఎమ్మెల్సీ ఎన్నికలపైనా ప్రస్తుతం ఫోకస్ పెట్టింది. ముందుగానే అభ్యర్థులను ప్రకటించి ప్రజల దృష్టిని ఆకర్షించేలా చేస్తోంది. ఈ మూడు స్థానాలను సైతం కైవసం చేసుకునే దిశగా పావులు కదుపుతోంది.

## కెసిఆర్‌తో కెటిఆర్ భేటీ

/హైదరాబాద్,జనవరి 10 :ఫార్ములా- ఈ కార్ రేస్ కేసు నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ భేటీ అయ్యారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం కెటిఆర్‌తోపాటు మాజీ మంత్రి హరీష్‌రావు, బీఆర్ఎస్ నేతలు బాల్క సుమన్, పాడి కౌశిక్ రెడ్డిలు కెసిఆర్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గురువారం జరిగిన ఎసిబి విచారణకు సంబంధించిన పలు అంశాలను కెసిఆర్ దృష్టికి కెసిఆర్ తీసుకువెళ్లారు. ఎసిబి విచారణలో అధికారులు అడిగిన ప్రశ్నలు, తాను చెప్పిన సమాధానాలను వివరించారు. అలాగే ఈనెల 16వ తేదీన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్(ఇడి) విచారణకు హాజరుకావాల్సి ఉందని కెసిఆర్‌కు కెటిఆర్ తెలిపారు. దీంతో ఈనెల 16న ఇడి విచారణను ఎలా ఎదుర్కోవాలనే అంశంపై కెటిఆర్‌కు అధినేత దిశానిర్దేశం చేశారు. దాదాపు గంటన్న రపాటు జరిగిన సమావేశంలో తెలంగాణ తాజా రాజకీయ పరిణామాలు, కేసులతోపాటు పార్టీ పరంగా తీసుకోవాల్సిన అంశాలపైనా నేతలకు కెసిఆర్ సూచనలు చేశారు.

### 1+6 ఆఫర్ సీఎం వ్యవస్థను ఎప్పుడూ చూడలేదెమో : కెటిఆర్ సెటైర్లు

తెలంగాణలో ఒక ముఖ్యమంత్రిని ఎన్నుకుంటే.. ఇంకో అర డజన్ మంది ఫ్రీగా వచ్చారని, ఇది తెలంగాణ రాష్ట్ర ప్రజల అదృష్టం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. 1౦6 ఆఫర్ సీఎం వ్యవస్థని స్వతంత్ర భారత చరిత్రలో ఎప్పుడు చూడలేదెమో అని కెటిఆర్ ఎక్స్ వేదికగా సెటైర్లు వేశారు. వికారాబాద్ సిఎం తిరుపతి రెడ్డికి ఇవే నా హృదయపూర్వక శుభాకాంక్షలు అని విమర్శించారు. ప్రజా పాలన కాబట్టి ప్రజలకి మీ అనుముల సిఎంలలో ఎవరు కావాలో ఎంచుకునే అవకాశం ఇవ్వాలని కోరుకుంటునని అన్నారు.

## చంద్ర మండలానికి వెళ్లిన భూమ్మీద ఎలా ఉండాలో తెలియటం లేదు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. రాష్ట్రంలో మహిళాభివృద్ధి ధ్యేయంగా అడుగులు వేస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వ రులను చేయడమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నా మని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గ్రామీణ మహిళల సాధికారత కోసం ప్రత్యేక దృష్టి సారిస్తు న్నామన్నారు. తెలంగాణలో ఆటో మొబైల్ రంగంపై ప్రత్యేక దృష్టి సారించామని, మచిలీపట్నం పోర్ట్‌ను అనుసంధానం చేస్తు రోడ్లు రైలు మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. రీజనల్ రింగ్ రైల్వే లైన్ మంజూరు చేయాలని ప్రధాని మోదీని కోరామని చెప్పారు. చైనా తరహాలో క్లస్టర్లు ఏర్పాటు చేస్తామని, అవుటర్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డు మధ్య రేడియల్ రోడ్లు నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో ప్రతి యేడాది లక్షా పదివేల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ఉత్తీర్ణత సాధిస్తున్నారన్నారు. ఎక్కువ మంది విద్యార్థుల్లో స్కిల్ ఉండటం లేదని, టాటా గ్రూప్‌తో కలిసి 2400 కోట్లతో రాష్ట్రంలోని ఐటీఐలను ఐటీసీలుగా మారుస్తున్నామన్నారు. నైపుణ్యాల పెంపు కోసం ప్రత్యేకంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని, ఐఎస్ బీ తరహాలో స్కిల్ యూనివర్సిటీ కోసం ఆనంద్ మహీంద్రా చైర్మన్‌గా బోర్డు ఏర్పాటు చేశామని తెలిపారు. స్కిల్ యూనివర్సిటీ కార్పస్ ఫండ్ కోసం సీఐఐ ప్రతినిధులు మద్దతు ఇవ్వాలని, స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ హబ్ కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. సీఐఐ ప్రతినిధులు ఎప్పుడైనా వచ్చి తనను కలవచ్చు.. తమ ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాగా హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీని నిర్మించాలని నిర్ణయించుకున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచంలో హైదరాబాద్‌ను చైనాకు ప్లస్ సిటీగా మార్చే వ్యూహంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. న్యూయార్క్, లండన్, టోక్యో, సియోల్ , దుబాయ్ వంటి నగరాలతో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందని వివరించారు. భారతదేశంలోనే గొప్ప నగరాన్ని నిర్మించాలని అనుకుంటున్నాం.. ఇందులో సేవారంగం మాత్రమే ఉంటుందని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్, రోడ్డు పన్నును తొలగించామని ప్రకటించారు. ఫ్యూచర్ సిటీ కాలుష్య రహిత నెట్ జీరో సిటీగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. 3,200 ఈవీ బస్సులను ఆర్టీసీలోకి తీసుకువస్తున్నామని అన్నారు. భారతదేశంలోనే ఎలక్ట్రిక్ వాహనాలు అత్యంత వేగంగా తెలంగాణలో అమ్ముడవుతున్నాయని ముఖ్యమంత్రి వివరించారు.

# 26 నుంచి రైతు భరోసా, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'

- సాగుయోగ్యమైన భూమికి మాత్రమే రైతుభరోసా
- అనర్హులకు పథకాలు అందకుండా చూడాలి
- ప్రభుత్వ పథకాలకు పూర్తి బాధ్యత మీదే
- ప్రజల్లోకి వాటిని సక్రమంగా తీసుకు వెళ్లాలి
- గ్రామసభలు నిర్వహించి పక్కగా అమలు చేయాలి
- అభివృద్ధి,సంక్షేమం మాకు రెండు కళ్లు
- కలెక్టర్ల సదస్సులో సిఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు



/హైదరాబాద్,జనవరి 10 :ఈనెల 26 నుంచి రైతుభరోసా, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకాలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. పథకాలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని అమలు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. నాలుగు పథకాల అమలుపై రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో గ్రామసభలు, మున్సిపాలిటీల్లో వార్డు సభలు నిర్వహించాలని.. అందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం కలెక్టర్లకు దిశానిర్ధేశర చేశారు. ఈ మేరకు కలెక్టర్లతో జరుగుతోన్న సమావేశంలో సీఎం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 'ఈ నెల 26 తర్వాత జిల్లాల్లో పర్యటిస్తాను. అన్ని జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేస్తా. సాగు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా చెల్లించాలి. పంట వేసినా.. వేయకపోయినా.. సాగుయోగ్యమైన భూమికి రైతు భరోసా ఇవ్వాలి. అనర్హులకు ఇవ్వొద్దు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో పర్యటించి అనర్హులను గుర్తించాలన్నారు.. సాగు యోగ్యం కాని భూములను గుర్తించి మినహాయించాలి. స్థిరాస్తి భూములు, లేఅవుట్లు, నాలా కన్వర్షన్, మైనింగ్, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టులకు సేకరించిన భూముల వివరాలను సేకరించాలి. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులను క్రోడీకరించుకోవాలి. గ్రామాల మ్యాప్‌లను పరిశీలించి క్షేత్రస్థాయిలో ధ్రువీకరించుకోవాలి. వాటిపై గ్రామ సభల్లో చర్చించి నిర్ణయం తీసుకోవాలి. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు తావు లేదని సీఎం వివరించారు. ఈ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తోందని.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన కులగణన సర్వే 96 శాతం పూర్తి చేసినందుకు జిల్లా కలెక్టర్లకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది కలెక్టర్లేనని అన్నారు. కలెక్టర్ల పనితీరే ప్రభుత్వ పనితీరుకు కొలమానం అని తెలిపారు. కలెక్టర్లు తమ పనితీరును మరింత మెరుగుపరుచుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని సీఎం సూచించారు. క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని గతంలోనే ఆదేశాలు ఇచ్చాం.. కానీ కొంతమంది ఇంకా ఆఫీసులలో కూర్చునే పనిచేయాలని భావిస్తున్నారని కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. సమస్యలు వచ్చినప్పుడు సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉంది.. మీ పని తీరును మరింత మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మరోవైపు.. వ్యవసాయ యోగ్యం కాని భూములకు కూడా గతంలో రైతు పెట్టుబడి సాయం అందించారు.. అనర్హులకు రైతు భరోసా ఇవ్వొద్దని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో వెళ్లి అనర్హులను గుర్తించాల్సిందే.. భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలన్నారు. రాష్ట్రంలో వన్ రేషన్ వన్ స్టేట్ విధానాన్ని తీసుకురాబోతున్నాం.. తెలంగాణలో ఒకరికి ఒకచోట మాత్రమే రేషన్ కార్డు ఉండాలని సీఎం కలెక్టర్లకు చెప్పారు. ఈ నెల 11 నుంచి 15 లోగా పథకాల అమలుకు కావాల్సిన ప్రిపరేటరీ వర్క్ పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టర్లు అర్హుల జాబితాను ఇంఛార్జి మినిస్టర్ కు అందించాలని సీఎం చెప్పారు. ఇంఛార్జ్ మినిస్టర్ ఆమోదంతోనే కలెక్టర్లు అర్హుల జాబితాను విడుదల చేయాలన్నారు. జనవరి 26న అంత్యంత ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేయబోతున్నాం.. ఇందుకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందని, గొప్పగా పనిచేస్తున్నదన్న నమ్మకం ప్రజలకు కలిగించాలన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నెలలో ఒక్కసారైనా హాస్టల్స్ విజిట్ చేసి రాత్రి బస చేయాలని తెలిపారు. మహిళా అధికారులు బాలికల హాస్టల్స్‌కు వెళ్లి అక్కడి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపండని చెప్పారు. సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయికి చేరేలా చర్యలు తీసుకోండి.. జనవరి 26 తరువాత తాను ఆకస్మిక తనిఖీలు చేస్తానని అన్నారు. నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి కలెక్టర్లను హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు ప్రధాన పథకాలను ఈనెల 26వ తేదీ నుండి అమలుచేయాలని నిర్ణయించామన్నారు. భారీ వ్యయంతో కూడుకున్నప్పటికీ.. రాష్ట్రంలోని పేదలకు మేలు చేయాలన్న భావనతో విస్తృతంగా చర్చించిన మీదటే.. ఈ పథకాలను అమలు చేయాలనే నిర్ణయం తీసుకున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇప్పటికే.. ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేశామని.. ఈ పథకాల అమలులో ఇందిరమ్మ కమిటీల భాగస్వామ్యం తీసుకోవాలని సూచించారు. లబ్దిదారుల ఎంపికను, ప్రతీ ఉమ్మడి జిల్లాలో ఇంఛార్జి మంత్రులు ఇందిరమ్మ కమిటీలతో చర్చించిన మీదటే చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రస్తుతం నిర్ణయించే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల వివరాలను ప్రతీ గ్రామంలో ప్లెక్సీల ద్వారా ప్రకటించాలని అన్నారు. ఇప్పటికే, రాష్ట్రంలో రూ.22000 కోట్ల రైతు రుణ మాఫీలను చేశాం.. ఈ వివరాలను కూడా ప్రతీ గ్రామంలో ప్రకటించాలని తెలిపారు. ఈ నాలుగు పథకాలను సంబంధించి సవివరమైన మార్గ దర్శకులతో ఉత్తర్వులు జారీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్దిదారులను ఎంపిక చేయాలి.. ఈ పథకాలపై జిల్లాల్లో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్లకు సూచించారు.

## సినిమా టికెట్ల ధరలు, ప్రత్యేక ప్రదర్శనలపై అసంతృప్తి


- ప్రభుత్వ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని హైకోర్టు ఆదేశం
- గేమ్‌ఛేంజర్‌కు ప్రత్యేక అనుమతులపై విచారణ 24కు వాయిదా



హైదరాబాద్,జనవరి 10 : గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ల ధరలు, ప్రత్యేక ప్రదర్శనలపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రత్యేక ప్రదర్శనల అనుమతిపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. బెనిఫిట్ షోలు రద్దు చేశామంటూ పరోక్షంగా ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడమేంటని న్యాయస్థానం ప్రశ్నించింది. అర్ధరాత్రి ఒంటి గంట దాటిన తర్వాత తెల్లవారుజామున షోలకు అనుమతి ఇవ్వడంపై పునసమీక్షించాలని హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఆదేశించిన హైకోర్టు తదుపరి విచారణను ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. కాగా.. అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా రిలీజ్ సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందగా... బాలుడు అస్వస్థతకు గురయ్యాడు. ఈ కేసుకు సంబంధించి అల్లు అర్జున్ జైలుకు వెళ్లి.. బెయిల్‌పై బయటకు వచ్చారు. అయితే తొక్కిసలాట ఘటనను తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఇకపై బెన్‌ఫిట్‌షోల కు అనుమతించేది లేదని స్పష్టం చేసింది. దిల్ రాజు నేతృత్వంలో సినీ పెద్దలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలువగా ఇదే విషయాన్ని తేల్చి చెప్పారు సీఎం. ఇదిలా ఉండగా... శంకర్ దర్శకత్వంలో రాంచరణ్ నటించిన గేమ్ చేంజర్ సినిమా టికెట్‌ల ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అర్ధారత్రి ఒంటి గంటకు బెనిఫిట్ షోలకు అనుమతించని ప్రభుత్వం.. తెల్లవారుజామున 4 గంటల నుంచి 6 గంటల షోకు అనుమతినిస్తూ హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. అయితే గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ల పెంపు, స్పెషల్ షోలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కొందరు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్‌ను దాఖలు చేశారు. గురువారం ఈ పిటిషన్‌ను జస్టిస్ బి.విజయ్‌సేన్ రెడ్డి విచారించగా.. గేమ్ చేంజర్ సినిమా స్పెషల్ షోకు అనుమతి ఇవ్వడంపై పిటిషనర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. టికెట్ పెంపుపై ఉత్తర్వులు ఇవ్వకుండా ఆదేశించాలని హైకోర్టును పిటిషనర్ కోరారు.

## రూ.168 కోట్లతో నేతన్నలకు అభయహస్తం పథకం

(మొదటి పేజీ తరువాయి)



తెలంగాణ నేతన్న పొదుపు (పొదుపు నిధి) ద్వారా చేనేత కార్మికులు తమ వాటాగా 8 శాతం పొదుపు చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం 16 శాతం వాటా జమ చేస్తుందని, దీని ద్వారా దాదాపు 38,000 మంది చేనేత కార్మికులు లబ్ధిపొందే అవకాశం ఉందన్నారు. అదే పవర్ లూమ్ కార్మికులైతే వారు 8 శాతం పొదుపు చేసినట్లయితే రాష్ట్ర ప్రభుత్వం 8 శాతం వాటా జమ చేస్తుందని, దీని ద్వారా దాదాపు 15వేల మంది పవర్ లూమ్ కార్మికులు లబ్ధి పొందే అవకాశం ఉందన్నారు.తెలంగాణ నేతన్న భద్రత (నేతన్న భీమా) ద్వారా చేనేత, పవర్ లూమ్ కార్మికులు, అనుబంధ కార్మికులందరికీ జీవిత భీమా వర్తిస్తుందని, నమోదు చేసుకున్న కార్మికులు ఏ కారణంతోనైనా మరణిస్తే, మరణించిన కుటుంబం నామినీకి రూ.5 లక్షల భీమా లబ్ది చేకూరుతుందని తెలిపారు.తెలంగాణ నేతన్నకు భరోసా ద్వారా చేనేత కార్మికులు తెలంగాణ మార్క్ లేబుల్‌ను ఉపయోగించి తయారుచేసిన తెలంగాణ వస్త్ర ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు, వేతన మద్దతు అందించే విధంగా పని ఆధారంగా ఒక సంవత్సరానికి ఒక్కొక్క చేనేత కార్మికునికి రూ.18వేల వరకు, అనుబంధ కార్మికునికి రూ.6వేల వరకు మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి వివరించారు.ప్రజాప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే చేనేత రంగానికి రూ.874 కోట్లు విడుదల చేశామన్నారు. అందులో గత ప్రభుత్వం బకాయిగా ఉంచినవే రూ.465 కోట్లు ఉన్నాయని మంత్రి తుమ్మల గుర్తుచేశారు. అలాగే నేతన్నలకు నిరంతరం పనికల్పించాలనే ఉద్దేశంతో అన్నీ ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లు, సొసైటీలు తప్పని సరిగా తమకు కావలిసిన వస్త్రాలను టెస్కో ద్వారానే కొనుగోలు చేసేవిధంగా ప్రభుత్వం జీవో నెం.1 తేది: 11.03.2024 తీసుకువచ్చామన్నారు. ఇందిరా మహిళా శక్తి చీరల పథకం కూడా అమలుచేస్తున్నామని తెలిపారు. చేనేత కార్మికుల కోసం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో రూ.50 కోట్ల కార్పస్ ఫండ్‌తో నూలు డిపో ఏర్పాటు చేశామని, నేతన్నలకు చేయూత క్రింద చేనేత కార్మికులకు రూ.290.09 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి వెల్లడించారు.

# తిరుమలలో అత్యంత వైభవంగా స్వర్ణ రథం ఊరేగింపు



**తిరుమల :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో శుక్రవారం స్వర్ణ రథం ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది. శ్రీదేవి భూదేవి సమేత మలయప్ప స్వామి స్వర్ణ రథంపై కొలువై తీరి మాడ వీధుల్లో విహరించారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగులు, భక్తులు ఆధ్యాత్మిక పారవశ్యంతో గోవిందా..గోవిందా అంటూ స్వర్ణ రథాన్ని లాగారు. పాలకమండలి సభ్యురాలు సుచిత్రా ఎల్లా, అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారుఉత్తర ద్వార దర్శనం కోసం రాజకీయ, సినీ, క్రీడా ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో శుక్రవారం తెల్లవారుజాము నుంచే శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్రాల గవర్నర్లు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు స్వామివారిని దర్శించుకున్నారు.హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కేంద్ర విమానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కుటుంబ సభ్యులు,
ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనరసింహ, పొన్నం ప్రభాకర్, తెలంగాణ ఎమ్మెల్యే మల్లారెడ్డి తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండే, మాజీ సీఎం ఎన్టీఆర్ తనయుడు రామకృష్ణ, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుందర, బాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపిచంద్ ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్ తదితరులు ఏడుకొండలవాడిని దర్శించుకున్నారు.

# సింగూరు ప్రాజెక్టు వద్ద హరిత హెూటల్‌లో ప్రేమజంట ఆత్మహత్య



**సంగారెడ్డి :** సింగూరు ప్రాజెక్టు వద్ద విషాదం నెలకొంది. ఓ ప్రేమజంట ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని ప్రేమికుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు.మునిపల్లి మండలం బుసారెడ్డిపల్లి వద్ద హరిత రెస్టారెంట్‌లో నిన్న మధ్యాహ్నం ఓ ఇద్దరు ప్రేమికులు ఓ గదిని అద్దెకు తీసుకున్నారు. అయితే ఇవాళ మధ్యాహ్నం వరకు కూడా గది తెరవకపోవడంతో.. రెస్టారెంట్ సిబ్బంది అప్రమత్తమైంది. పోలీసుల సమక్షంలో ఆ గది తలుపులు తెరిచి చూడగా ప్రేమికులిద్దరూ ఉరేసుకున్న దృశ్యం కనిపించింది. పోలీసులు డెడ్‌బాడీలను కిందకు దించి.. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వం ఆస్పత్రికి తరలించారు.ప్రేమికులను నారాయణఖేడ్ పరిధిలోని నిజాంపేట్ వాసులుగా పోలీసులు గుర్తించారు. మృతులను ఉదయ్‌కుమార్(21), మౌనిక(19)గా పోలీసులు నిర్ధారించారు. ఇరు కుటుంబాల పెద్దలు వీరి ప్రేమ పెళ్లికి అంగీకరించకపోవడంతోనే సూసైడ్ చేసుకున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. మృతుల కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# చైనాలో మరో కలకలం... కొత్త వేరియంట్ తో కలవరం!

**న్యూఢిల్లీ:** ఇప్పటికే చైనాలో హ్యూమన్ మెటాన్యుమో వైరస్ (హెచ్ఎంపీవీ) కలకలం తీవ్ర సంచలనంగా మారిన సంగతి తెలిసిందే.ఇప్పటికే చైనాలో హ్యూమన్ మెటాన్యుమో వైరస్ (హెచ్ఎంపీవీ) కలకలం తీవ్ర సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ వైరస్ కు సంబంధించిన కేసులు ఇప్పుడు భారత్ లోనూ కలకలం రేపుతున్నాయి. వీటిపై భయాందోళనలు అవసరం లేదని ప్రభుత్వం చెబుతున్నా ఆందోళనలు ఆగడం లేదని అంటున్నారు. ఈ సమయంలో చైనాలో మరో కలకలం మొదలైంది.అవును... ఇప్పటికే ఒకసారి కరోనా వైరస్ తో ప్రపంచాన్ని వణికించిన చైనాలో.. ఇప్పుడు తాజాగా మంకీపాక్స్ వైరస్ కొత్త వేరియెంట్ కలకలం రేపుతోంది. దీన్ని క్లేడ్ 1బి అని పిలుస్తున్నారు. కాంగో నుంచి వచ్చిన ఓ ప్రయాణికుడిలో దీన్ని గుర్తించినట్లు చెబుతున్నారు. అతడి క్లోజ్ కాంటాక్ట్స్ లో నలుగురికి కూడా ఈ కొత్త వేరియంట్ సోకినట్లు చెబుతున్నారు.దీంతో... కరోనా వైరస్ తరహాలో ఇది స్ప్రెడ్ అవుతుందనే ఆందోళనలు మొదలైనట్లు చెబుతున్నారు. ఈ సమయంలో మంకీపాక్స్ లక్షణాలు ఎవరిలోనైనా కనిపిస్తే వెంటనే చెప్పాలని అధికారులు ప్రకటించారని చెబుతున్నారు. ఇదే సమయంలో ఆ లక్షణాలు ఉన్నవారికి దూరంగా ఉంటూ.. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.వాస్తవానికి మంకీపాక్స్ వైరస్ కొత్త వేరియంట్ ను తొలుత ఫ్రాన్స్ లో కనిపెట్టగా.. ఇప్పుడు చైనాలో మళ్లీ కనిపించిందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా చైనాలోని బీజింగ్, ఝెజియాంగ్, గ్వాంగ్డాంగ్, తియాంజిన్ పట్టణాల్లో ప్రభుత్వం తరుపున ప్రజలకు అలర్ట్స్ తో పాటు నియంత్రణ చర్యలు ప్రారంభించారని అంటున్నారు.వైరస్ లక్షణాలు!:మంకీపాక్స్ వైరస్ సోకిన వ్యక్తికి చలి, జ్వరంతో పాటు తలనొప్పులు, ఒళ్లు నొప్పులు, చర్మంపై వాపులు వస్తాయని చెబుతున్నారు. తర్వాత కొన్ని రోజుల్లో దద్దుర్లు వస్తాయని.. అనంతరం చర్మం ఎర్రగా కందిపోయి, బొబ్బలు వస్తాయి. ఆ తర్వాత నీటితో నిండిన పొక్కులు వస్తాయి. ఈ లక్షణాలు రెండు నుంచి నాలుగు వారాలు ఉంటాయి.వ్యాక్సిన్..!:వాస్తవానికి మంకీపాక్స్ కి వ్యాక్సిన్ ఉన్నప్పటికీ.. కొత్త వేరియంట్లు ఒక్కోసారి ఈ వ్యాక్సిన్ ను తట్టుకోగలవని చెబుతున్నారు. అయితే... దీనిపై మరిన్ని పరీక్షలు జరపాల్సి ఉందని అంటున్నారు. ఇదే సమయంలో.. ప్రస్తుతానికి ఆందోళన చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చైనా చెబుతోంది.



# బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు షాక్ ఇచ్చిన బీజేపీ.. అందరి కంటే ముందే



**హైదరాబాద్:** తెలంగాణ జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. అందరి కంటే ముందుగానే మూడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి ప్రత్యర్థి పార్టీలకు బీజేపీ షాక్ ఇచ్చింది. రాష్ట్రంలో ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు నిర్వ హించాలని ఎన్నికల సంఘం ప్రకటన జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు నిజా మాబాద్- ఆదిలాబాద్- కరీంనగర్- మెదక్ గ్రాడ్యుయేట్?ఎమ్మెల్సీ అభ్యర్థిగా చేసింది.

# వైకుంఠ ఏకాదశి కూటమి వర్సెస్ వైసీపీ.. !



**తిరుమల :**టోకెన్ల పంపిణీ వ్యవహారంలో తలెత్తిన నిర్లక్ష్యం కావొచ్చు.. ప్రణాళిక లేకపోవడం కావొచ్చు.. ఏదేమైనా.. ఇప్పుడు కూటమి సర్కారుకు తిరుపతిలో జరిగిన ఘటన ఇబ్బంది పెట్టిందనే చెప్పాలి.ఏడాదికి ఒక్కసారి వచ్చే వైకుంఠ ఏకాదశి పర్వదినం.. ప్రతి ప్రభుత్వానికీ సవాలుగానే మారుతోంది. అయితే.. ఇప్పుడు అది రాజకీయంగా యూటర్న్ తీసుకుంది. గతంలో ఎప్పుడూ లేని విధంగా తిరుపతిలో చోటు చేసుకున్న ఘటన కూటమి సర్కారుకు సెగ పెంచింది. టోకెన్ల పంపిణీ వ్యవహారంలో తలెత్తిన నిర్లక్ష్యం కావొచ్చు.. ప్రణాళిక లేకపోవడం కావొచ్చు.. ఏదేమైనా.. ఇప్పుడు కూటమి సర్కారుకు తిరుపతిలో జరిగిన ఘటన ఇబ్బంది పెట్టిందనే చెప్పాలి.అయితే.. ఈ సమయంలో వైసీపీ ప్రవేశ పెట్టిన టోకెన్ వ్యవహారంపై టీడీపీ నాయకులు విమర్శలు చేస్తున్నారు. అసలు టోకెన్ సిస్టమ్ ప్రవేశ పెట్టడాన్నికూడా వారు తప్పుబడుతున్నారు. మరోవైపు ఈ విషయం లో ప్రభుత్వం ఆచి తూచి వ్యవహరిస్తోంది. దీనిని విమర్శించే విషయంలో సీఎం, డిప్యూటీ సీఎంలు ఇద్దరూ కూడా ఒకింత డిఫెన్సులో పడ్డారు. టోకెన్ వ్యవహారం మంచిదేనని అధికారులు చెబుతున్నారు. దీనివల్ల.. తిరుపతి , తిరుమలకు వచ్చే భక్తులను నిలువరించేందుకు అవకాశం ఉంటుందని వారు అంటున్నారు.ఇదే విషయాన్ని తాజాగా టీటీడీ ఈవో శ్యామలరావు కూడా సీఎం వద్ద ప్రస్తావించారు. ఇదే ఆయనపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేయడానికి కారణమైంది. ఎవరో ఏదో చేశారని.. ఇప్పుడు చేస్తారా? అని ప్రశ్నించేలా చేసింది. ఇక, వైసీపీ విషయానికి వస్తే.. పొరుగున ఉన్న తమిళనాడులోని శ్రీరంగం ఆలయం లో పాటిస్తున్న టోకెన్ సిస్టమ్‌నే ఇక్కడ కూడా అప్పట్లో వైసీపీ అమలు చేసింది. తద్వారా.. ఎక్కువ మంది కి శ్రీవారి దర్శనం లభించేలా చేశారు. ఇదే సమయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకున్నారు.దీంతో అధికారులు ఈ విధానాన్నే కొనసాగించారు. కానీ, ప్రణాళిక లోపించడంతోనే తొక్కిసలాట చోటు చేసుకుంది. అదే విధంగా ఏటికేడు పెరుగుతున్న భక్తుల రద్దీని కూడా అధికారులు అంచనా వేయడంలో ఒకింత విఫలమయ్యారనే చెప్పాలి. ఇంతకు మించి తిరుపతి విషయంలో అధికారులు చేసింది కూడా ఏమీ లేదు. కానీ, ముందస్తు ప్రణాళికలు వేసుకుని దానికి తగిన విధంగా ముందుకు సాగి ఉంటే ఈ విషాదం జరిగి ఉండేది కాదు. పైగా ఈ విషయంలో పూర్తిగా టీటీడీకే అప్పగించడం కూడా ఒక పొరపాటేనన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఏదేమైనా జరగాల్సి జరిగిపోయింది.

# అగ్రరాజ్యానికి రూ.5 లక్షల కోట్ల నష్టాన్ని కలిగించిన అగ్నిప్రమాదం!



**అమెరికా:**ఈ భారీ కార్చిచ్చు ఇప్పటివరకు 15,800 ఎకరాలు బుగ్గిపాలు అయినట్లుగా చెబుతున్నారు. ఉడ్లీ ఫైర్ ను ఫైర్ సిబ్బంది అదుపులోకి తీసుకురాగా.. సన్ సెట్ ఫైర్ ప్రస్తుతం హాలీవుడ్ కొండల్ని చుట్టుముట్టిందనిఅమెరికా అధ్యక్ష పదవి అంటే మాటలా? సదరు అధ్యక్షుడు అనేటోడు ప్రపంచానికి కనిపించే వాస్తవ పెద్దన్న. అలాంటోడి కొడుకు ఇల్లు తగలబడిపోవటం అంటే.. అగ్నిప్రమాద తీవ్రత ఎంతన్న విషయాన్నిచెప్పకనే చెప్పేస్తుంది. అమెరికాలోని లాస్ ఏంజెలెస్ లో రగిలిన కార్చిచ్చు.. అంతకంతకూ విస్తరిస్తోంది. దీన్ని అదుపు చేసేందుకు చేస్తున్నప్రయత్నాలు ఒక కొలిక్కి రావట్లేదు. లాస్ ఏంజెలెస్ పరిధిలోని ఆరు చోట్ల రగుతులున్న కార్చిచ్చు పుణ్యమా అని ఇప్పటివరకు జరిగిన ఆస్తి నష్టం విలువ ఎంతో తెలుసా? అక్షరాల రూ.5 లక్షల కోట్లుగా అంచనా వేస్తున్నారు.
ఈ దారుణ కార్చిచ్చు దెబ్బకు అధ్యక్షుడు జో బైడెన్ కొడుకుతో సహా.. హాలీవుడ్ కు చెందిన ప్రముఖుల విలాసవంతమైన విల్లాలు మొత్తం అగ్నికి ఆహుతి అవుతున్నాయి. ఈ మంటల తాకిడికి ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. భారత కాలమానం ప్రకారం గురువారం రాత్రినాటికి 2 వేలకు పైగా ఇళ్లు తగలబడగా.. అందులో అత్యంత విలాసవంతమైన భవనాలు వందలాదిగాఉన్నట్లు చెబుతున్నారు.
ఈ కార్చిచ్చు కారణంగా ఇప్పటివరకు 1.37 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని చెబుతున్నారు. శుక్రవారం ఈ ప్రాంతంలో గాలుల వేగం ఎక్కువగా ఉంటుందని వాతావరణ నిపుణులు అంచనా వేయటంతో.. .ఈ కార్చిచ్చు చేసే నష్టం మరెంత భారీగా ఉంటుందన్న భయాందోళనలు ఎక్కువ అవుతున్నాయి.ఈ భారీ కార్చిచ్చు ఇప్పటివరకు 15,800 ఎకరాలు బుగ్గిపాలు అయినట్లుగా చెబుతున్నారు. ఉడ్లీ ఫైర్ ను ఫైర్ సిబ్బంది అదుపులోకి తీసుకురాగా.. సన్ సెట్ ఫైర్ ప్రస్తుతం హాలీవుడ్ కొండల్ని చుట్టుముట్టిందని.. ఇది వేగంగా విస్తరిస్తోందని చెబుతున్నారు హెలికాప్టర్లతో నీళ్లను చిమ్ముతున్నా మంటలు అదుపులోకి రావట్లేదని అధికారులు చెబుతున్నారు. గురువారం రాత్రి వేళకు హాలీవుడ్ కు 8 కిలోమీటర్ల దూరానికి కార్చిచ్చు వచ్చేసినట్లుగా చెబుతున్నారు. శుక్రవారం ఉదయానికి ఇది మరింత దగ్గరకు వచ్చే వీలుంది.తాజా మంటల కారణంగా రియాల్టీ టీవీ స్టార్ పారిస్ హిల్టన్, నటులు యూజిన్ లెవీ, బిల్లి క్రిస్టల్, జాన్ గుడ్‌మన్ ఇళ్లు సైతం దగ్ధమయ్యాయి. స్టూడియో సిటీ పరిసరాల్లో చాలామంది సినీతారలు తమ ఇళ్లను.. సంపదను కోల్పోయారు. ఒక అంచనా ప్రకారం లగ్జరీ విల్లాలు 2 వేల ఇళ్లు బుగ్గిపాలు అయినట్లుగా తెలుస్తోంది. ఇప్పటివరకు జరిగిన ఆస్తి నష్టం రూ.5 లక్షల కోట్లుగా చెబుతున్నా.. వాస్తవంలో మరింత ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. 2005లో నెలకొన్న కార్చిచ్చు తర్వాత ఇదే అతి పెద్దదిగా అభివర్ణిస్తున్నారు. తాజా అగ్నిప్రమాదం కారణంగా గాలి నాణ్యత కూడా తీవ్రంగా దెబ్బ తిందని.. ఈ నష్టం అమెరికా ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తుందన్న మాట వినిపిస్తోంది.

# ఆ షోలు రద్దు చేశామంటూ మళ్లీ ఏంటిది.. హైకోర్టు అసంతృప్తి


**హైదరాబాద్, జనవరి 10:** గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ల ధరలు, ప్రత్యేక ప్రదర్శనలపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ప్రత్యేక ప్రదర్శనల అనుమతిపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. బెనిఫిట్ షోలు రద్దు చేశామంటూ పరోక్షంగా ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడమేంటని న్యాయస్థానం ప్రశ్నించింది. అర్ధరాత్రి ఒంటి గంట దాటిన తర్వాత తెల్లవారుజామున షోలకు అనుమతి ఇవ్వడంపై పునసమీక్షించాలని హెూంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఆదేశించిన హైకోర్టు తదుపరి విచారణను ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. కాగా.. అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా రిలీజ్ సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందగా... బాలుడు అస్వస్థతకు గురయ్యాడు. ఈ కేసుకు సంబంధించి అల్లు అర్జున్ జైలుకు వెళ్లి.. బెయిల్‌పై బయటకు వచ్చారు. అయితే తొక్కిసలాట ఘటనను తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది.ఇకపై బెన్‌ఫిట్‌షోలకు అనుమతించేది లేదని స్పష్టం చేసింది. దిల్ రాజు





నేతృత్వంలో సినీ పెద్దలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలువగా ఇదే విషయాన్ని తేల్చి చెప్పారు సీఎం. ఇదిలా ఉండగా... శంకర్ దర్శకత్వంలో రాంచరణ్ నటించిన గేమ్ చేంజర్ సినిమా టికెట్‌ల ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అర్ధారత్రి ఒంటి గంటకు బెనిఫిట్ షోలకు అనుమతించని ప్రభుత్వం.. తెల్లవారుజామున 4 గంటల నుంచి 6 గంటల షోకు అనుమతినిస్తూ హెూంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు.
బ్రాండ్ ఏపీ ముందుకెళ్తోందిఅయితే గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ల పెంపు, స్పెషల్ షోలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కొందరు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్‌ను దాఖలు చేశారు. నిన్న (గురువారం) ఈ పిటిషన్‌ను జస్టిస్ బి.విజయ్‌సేన్ రెడ్డి విచారించగా.. గేమ్ చేంజర్ సినిమా స్పెషల్ షోకు అనుమతి ఇవ్వడంపై పిటిషనర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. టికెట్ పెంపుపై ఉత్తర్వులు ఇవ్వకుండా ఆదేశించాలని హైకోర్టును పిటిషనర్ కోరారు. దీనిపై విచారణను ఈరోజు వాయిదా వేసిన కోర్టు.. నేటి విచారణలో ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. తెల్లవారుజామున షోలకు అనుమతి ఇవ్వడంపై పునసమీక్షించాలని హెూంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను ఈనెల 24కు హైకోర్టు వాయిదా వేసింది.

# షాకింగ్ న్యూస్.. పది అడుగుల లోతులో పడ్డ భారీ ట్రక్



**హైదరాబాద్, జనవరి 10:** నగరంలోని ఓ ప్రాంతంలో పదే పదే రోడ్డు కుంగుబాటుకు గురవుతోంది. ఎన్ని సార్లు రోడ్డు వేసినప్పటికీ అదే ప్రాంతంలో వరుసగా రోడ్డు కుంగుబాటుకు గురవడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఆ ప్రాంతంలో నడిచి వెళ్లాలంటేనే ప్రజలు వణికిపోయే పరిస్థితి.. ఎక్కడ రోడ్డు కుంగుబాటుకు గురవుతుందో.. ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అని స్థానికులు భయపడిపోతున్నారు. తాజాగా ఈరోజు (శుక్రవారం) కూడా భారీ శబ్దంతో రోడ్డు కుంగిపోయింది. దీంతో ప్రజలు భయంతో అక్కడి నుంచి పరుగులు తీశారు. ఇంతకీ ఆ రోడ్డు ఎక్కడ.. అక్కడ పరిస్థితి ఏంటి.. తాజాగా జరిగిన ఘటన ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. నగరంలోని గోషామహల్‌లో మరోసారి చాక్నావాడికి నాలా కుంగుబాటుకు గురైంది. దారుసలామ్ రోడ్డు నుంచి చాక్నావాడికి వెళ్లే రోడ్డులో ప్లైవుడ్ దుకాణాల ముందు నాలా కుంగింది. గతంలో కుంగిన నాలా పనులు కొనసాగుతుండగా ప్రక్కనే ఉన్న మరో నాలా కుంగుబాటుకు గురైంది.ఈ సమయంలో నాలాపై ఉన్న క్రషర్ లారీ అందులో పడిపోయింది. దాదాపు పది అడుగుల లోతులో భారీ ట్రక్కు దిగబడిపోయింది. అయితే ట్రక్కులో ఉన్న లారీ డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డారు. పెను ప్రమాదం తప్పడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ఇప్పటికే చాక్నావాడికి నాలా కుంగుబాటుకు గురవడం ఇది మూడో సారిగా చెప్పుకోవచ్చు. అయితే ప్రతీసారి ఇలా నాలా కుంగుబాటుకు గురవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అతిపురాతనమైన నాలా కావడంతో కుంగినట్లుగా స్థానికులు చెబుతున్నారు. నాలా మొత్తాన్ని పునరుద్ధరించాలని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోకపోవడం వల్లే ఇలా వరుసగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. అంతే కాకుండా ప్రతీ సారి నాలా కుంగడంతో ఆ ప్రాంతంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని చెబుతున్నారు. ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని.. కానీ ఇలా జరిగి ఎవరైనా ప్రాణాలు కోల్పోతే ఎవరు బాధ్యత వహిస్తారని అక్కడి స్థానికులు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి నాలా పునరుద్ధరణ పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.బ్రాండ్ ఏపీ ముందుకెళ్తోందికాగా గత ఏడాది అక్టోబర్‌లో చాక్నివాడికి వెళ్లే మార్గంలో భారీగా రోడ్డు కుంగింది. ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అంతకు ముందు 2022లో కూడా ఇదే ప్రాంతంలో నాలా కుంగింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అత్యధిక హెచ్-1బీ వీసాలను జారీ చేస్తున్న టాప్-10 కంపెనీలివే.. 4 మనవాళ్లవే!




**అమెరికా :**అమెరికా జారీ చేసే హెచ్-1బీ వీసాల్లో భారత సంతతికి చెందిన ఐటీ కంపెనీలు దూకుడు చూపిస్తున్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికలప్పటి నుంచి హెచ్-1బీ వీసాలకు సంబంధించిన చర్చ అటు అగ్రరాజ్యంలోనూ, ఇటు భారత్ లోనూ విపరీతంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి వైట్ హౌస్ లోకి ఎంటరైతే.. ఈ వీసాలపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది తీవ్ర చర్చనీయాంశంగా మారింది.అయితే.. ఇటీవల హెచ్-1బీ వీసాలపై ట్రంప్ కాస్త సానుకూలంగానే మాట్లాడగా... ఎలాన్ మస్క్, వివేక్ రామస్వామి మాత్రం హెచ్-1బీ వీసాలను అత్యంత బలంగా సమర్థిస్తున్నారు. నేడు స్పేస్ ఎక్స్, టెస్లా లాంటి ఎన్నో కంపెనీలు స్థాపించిన తాను హెచ్-1బీ వీసా ద్వారానే అమెరికాకు వచ్చినట్లు ఎలాన్ మస్క్ బలంగా నొక్కి చెప్పారు.2012లో ఈ హెచ్-1బీ సమస్యను క్లిష్టమైనదిగా కేవలం 2.1 శాతం మంది అభిప్రాయపడగా.. గత ఏడాది ఎన్నికల సమయం అక్టోబర్ నుంచి జరిగిన యూగోవ్ పోల్ లో 14.6 శాతం మంది నమోదిత ఓటర్లు ఈ హెచ్-1బీ వీసా వ్యవహారాన్ని అత్యంత క్లిష్టమైన సమస్యగా పరిగణించారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.ఈ సమయంలో ఓ ఆసక్తికర విషయం తెరపైకి వచ్చింది. అత్యధికంగా హెచ్-1బీ వీసాలు జారీ చేస్తున్న టాప్ - 10 గ్లోబల్ కంపెనీల జాబితా తెరపైకి రాగా.. అందులో నాలుగు కంపెనీలు భారత సంతతికి చెందినవారివే కావడం గమనార్హం. ఇందులో ఇన్ఫోసిస్, టీసీఎస్, విప్రో, హెచ్.సీ.ఎల్ లు ముందున్నాయి.అవును... అమెరికా జారీ చేసే హెచ్-1బీ వీసాల్లో భారత సంతతికి చెందిన ఐటీ కంపెనీలు దూకుడు చూపిస్తున్నాయి. మొత్తం హెచ్-1బీ వీసాల్లో ఐదింట ఒక వంతు (20 శాతం) మన సంస్థలే దక్కించుకుంటున్నాయని అంటున్నారు. అమెరికా ఇమిగ్రేషన్ విభాగం గణాంకాలు ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాయి.యూఎస్ ప్రభుత్వ డేటా ప్రకారం 2015 నుంచి ప్రతీ ఏటా ఆమోదించబడిన మొత్తం హెచ్-1బీ వీసా పిటిషన్ లలో 70 శాతానిపైగా భారతదేశానికి చెందిన వ్యక్తులే ఉన్నారని అంటున్నారు. యూఎస్ జారీ చేసిన 1,30,000 హెచ్-1బీ వీసాల్లో సుమారు 24,766 భారతీయ సంతతి కంపెనీలకూ కేటాయించబడ్డాయని చెబుతున్నారు.ఈ క్రమంలో... అత్యధిక వీసాలు పొందిన వాటిలో అమెజాన్ డాట్ కామ్ సర్వీసెస్ ఎల్.ఎల్.సీ ముందుంది. ఈ సంస్థకు 9,265 వీసాలు లభించాయి. ఆ తర్వాత స్థానంలో ఇన్ఫోసిస్ 8,140 వీసాలతో నిలవగా.. కాగ్నిజెంట్ 6,321 వీసాలతో మూడో స్థానంలో నిలిచింది. భార సంస్థల్లో మాత్రం ఇన్ఫోసిస్ టాప్ లో నిలిచింది.

# జనాభాలో 30 మంది సమస్య... 'ఫ్యాటీ లివర్' పై కీలక విషయాలు!

**హైదరాబాద్ :**ఇటీవల కాలంలో ఫ్యాటీ లివర్ సమస్య ఎక్కువమందిలో ఏర్పడుతుందని అంటున్నారు. ఈ క్రమంలో మొత్తం జనాభాలో సుమారు 30 మందికి ఈ సమస్య ఉందని చెబుతున్నారు.ఇటీవల కాలంలో ఫ్యాటీ లివర్ సమస్య ఎక్కువమందిలో ఏర్పడుతుందని అంటున్నారు. ఈ క్రమంలో మొత్తం జనాభాలో సుమారు 30 మందికి ఈ సమస్య ఉందని చెబుతున్నారు. ఈ సందర్భంగా ఈ సమస్య రాకుండా ఏమి చేయాలి.. వచ్చాక ఎలాంటి ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంది మొదలైన విషయాలను వెల్లడించారు ప్రముఖ హెపటాలజిస్ట్, ఐ.ఎల్.బీ.ఎస్. డైరెక్టర్, ప్రొఫెసర్ శివకుమార్ సరిన్ అన్నారు.అవును... ప్రముఖ జీర్ణకోశ, కాలేయ వ్యాధి నిపుణులు, ఇనిస్టిట్యూట్ ఆఫ్ లివర్ అండ్ బిలియరీ సైన్సెస్ డైరెక్టర్ ప్రొఫెసర్ శివకుమార్ సరిన్ రాసిన "ఓన్ యువర్ బాడీ" పుస్తకాన్ని గచ్చిబౌలిలోని ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ (ఏఐజీ)లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో... ఏఐజీ చైర్మన్ డాక్టర్ నాగేశ్వరరెడ్డి, సైయెంట్



సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ బీవీఆర్ మోహన్ రెడ్డి, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాజలిస్ట్ డాక్టర్ జీవీ రావు పాల్గొన్నారు.కోవిడ్ కి ముందు నుంచీ వణికిస్తున్న వైరస్ ల గురించి తెలుసా?
ఈ సందర్భంగా స్పందించిన సరిన్... జనాభాలో 30 శాతం మంది ఈ ఫ్యాటీ లివర్ సమస్యను ఎదుర్కొంటున్నారని.. దీన్ని నియంత్రించడం ద్వారా మధుమేహం, గుండె జబ్బులకు దూరంగా ఉండొచ్చని అన్నారు. ఇదే సమయంలో ఈ సమస్య లివర్ సిరోసిస్ కు, లివర్ ఫెయిల్యూర్ కు దారి తీస్తుందని తెలిపారు. ఎవరికైనా మెడ వెనుక నల్లని గీత మాదిరిగా ఏర్పడితే.. మున్ముందు గుండె వ్యాధులు రావడానికి గుర్తుగా భావించాలని సూచించారు.అనంతరం.. "ఓన్ యువర్ బాడీ" పుస్తకంపై డాక్టర్ సరిన్, డాక్టర్ నాగేశ్వర రెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా.. సమతుల ఆహారం తీసుకోవడంతోపాటు.. నిత్యం గంటపాటు చెమట పట్టేలా వ్యాయామం చేయడం చేయాలని అన్నారు. ఇదే సమయంలో.. ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటం వల్ల ఫ్యాటీ లివర్ సమస్య ఉత్పన్నం కాదని పుస్తక రచయిత డాక్టర్ సరిన్ తెలిపారు.ఈ సందర్భంగా స్పందించిన డాక్టర్ నాగేశ్వర రెడ్డి... ఫ్యాటీ లివర్ సమస్యపై ఏఐజీ ఆధ్వర్యంలో పరిశోధనలు చేస్తున్నట్లు తెలిపారు. ఇదే సమయంలో... స్కూల్స్ వద్ద జంక్ ఫుడ్స్, ప్యాకెట్ ఫుడ్స్ విక్రయించకుండా నిషేధం విధించాలని అన్నారు. అనంతరం డాక్టర్ బీఆర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎవరి ఆరోగ్యానికి వారే బాధ్యులని అన్నారు.

# కుబేరుల కాలనీ, సెలబ్రెటీల స్ట్రీట్ కి దోపిడీ దొంగల సమస్య




**అమెరికా:**ఈ క్రమంలో తాజాగా 20 మంది లూటర్లను అరెస్టు చేసినట్లు అక్కడి షరీఫ్ డిపార్ట్ మెంట్ ప్రకటించారు.అగ్రరాజ్యం అమెరికాలోని లాస్ ఏంజెలెస్ ను చుట్టిముట్టిన కార్చిచ్చు మరింతగా వ్యాపిస్తుంది. ప్రఖ్యాత హాలీవుడ్ స్టూడియోనీ తాకిందని అంటున్నారు. దీంతో.. మంటలను ఆర్పేందుకు అగ్ని మాపక సిబ్బంది తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ సమయంలో ఈ కుబేరుల కాలనీకి, సెలబ్రెటీల స్ట్రీట్ కి మరో సరికొత్త ఘోరమైన సమస్య వచ్చిందని చెబుతున్నారు.లాస్ ఏంజెలెస్ ను కార్చిచ్చు చుట్టుముట్టింది. ఈ కార్చిచ్చు కారణంగా ఐదుగురు మరణించారని చెబుతున్నారు. పసడెనాలో సుమారు 500 సంపన్నుల ఇళ్లు అగ్నికి ఆహుతయ్యాయని అంటున్నారు. కట్టుబట్టలతో ఇళ్లు ఖాళీ చేసి వెళ్తున్నవారి సంఖ్య 1.3 లక్షలు ఉంటుందని చెబుతున్నారు. ఈ సమయంలో ఆ ఇళ్లను దోపిడీ దొంగలు టార్గెట్ చేస్తున్నారు.అవును... ఓ పక్క కార్చిచ్చు కమ్మేస్తుండగా.. కట్టుబట్టలతో ఇళ్లను ఖాళీచేసి, అందులోని విలువైన వస్తువులను వదిలిపెట్టి సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోతున్నారు లక్షలాది మంది ప్రజలు. దీంతో.. సందట్లో సడేమియాలాగా దోపిడీ దొంగలు పని కానిచ్చేస్తున్నారు. సంపన్నులు, హాలీవుడ్ స్టార్లు వదిలేసి వెళ్లిన ఇళ్లల్లోని విలువైన వస్తువులను కాజేస్తున్నారు.ఈ క్రమంలో తాజాగా 20 మంది లూటర్లను అరెస్టు చేసినట్లు అక్కడి షరీఫ్ డిపార్ట్ మెంట్ ప్రకటించారు. సంక్షోభ సమయంలో ఇలా దోపిడీకి పాల్పడుతున్నవారు సిగ్గుపడాలని.. వదిలేసిన ఆస్తుల జోలికి ఎవరైనా వస్తే తగిన పరిణమాలూ అనుభవిస్తారని కౌంటీ సూపర్ వైజర్ కాథరిన్ తీవ్రంగా వ్యాఖ్యానించారు. గస్తీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.మరోపక్క... పసిఫిక్ పాలిసాడ్స్ ఏరియాను ఈ కార్చిచ్చు పూర్తిగా దగ్ధం చేసిందని.. ఒక్క పాలిసాడ్స్ లోనే సుమారు 5,300 నిర్మాణాలు.. మొత్తంగా 9,000 నిర్మాణాలు కాలి బూడిదయ్యాయని చెబుతున్నారు. ఇక.. పాలిసాడ్స్ లో సుమారు 20 వేల ఎకరాలతోపాటు ఈటోన్ ఫైర్ 13,600 ఎకరాలు.. కెన్నత్ ఫైర్ 791 ఎకరాలు.. హురస్ట్ ఫైర్ 855 ఎకరాలు దహనమైనట్లు చెబుతున్నారు.ఇదే సమయంలో కాలిఫోర్నియా చరిత్రలోనే ఇది అత్యంత భారీ నష్టం చేసిన కార్చిచ్చు అని చెబుతుండగా.. ఆక్యూవెదార్ తాజా అంచనాల ప్రకారం ఈ కార్చిచ్చు కలిగించిన నష్టం సుమారు 150 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.12 లక్షల కోట్లు) గా ఉంటుందని అంచనా కాగా.. అమెరికాలోనే అత్యంత ఖరీదైన ఇళ్లు ఇక్కడ ఉండటమే ఈ భారీ నష్టానికి కారణం అని చెబుతున్నారు.

# పని ఒత్తిడి భరించలేక హైదరాబాద్ లో బ్యాంక్ ఉద్యోగిని సూసైడ్

**హైదరాబాద్ :**హైదరాబాద్ మహానగరంలో ఒక మహిళా బ్యాంక్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న వైనం ఇప్పుడు కొత్త సందేహాలకు తెర తీసేలా మారింది.వ్యాపార సంస్థల లక్ష్యాలు మారుతున్న కొద్దీ.. ఉద్యోగుల మీద ఆ ఒత్తిడి అంతకంతకూ ఎక్కువ అవుతోంది. గతానికి భిన్నంగా పలువురు దిగ్గజ వ్యాపారవేత్తలు.. కార్పొరేట్ ప్రముఖులు సైతం ఉద్యోగులు చేసే పని గంటల్ని పెంచేయాలంటూ వ్యాఖ్యానిస్తున్నారు. దీనిపై విమర్శలు వెల్లువెత్తుతున్నా.. పట్టించుకోని పరిస్థితి. ఇదిలా ఉండగా.. కార్పొరేట్ సంస్థల్లోనే కాదు.. ప్రభుత్వ రంగంలోకి విస్తరిస్తుందా? అంటే.. తాజా పరిణామాలు ఆ ధోరణినే చూపిస్తున్నాయా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది.హైదరాబాద్ మహానగరంలో ఒక మహిళా బ్యాంక్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న వైనం ఇప్పుడు కొత్త సందేహాలకు తెర తీసేలా మారింది. ఎందుకుంటే.. ఆమె పని ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నట్లుగా చెబుతున్నారు. బాచుపల్లి పరిధిలో గురువారం సాయంత్రం ఈ విషాద ఉదంతంచోటు చేసుకుంది. ఏపీలోని పిఠాపురానికి చెందిన 32 ఏళ్ల సత్య లావణ్యకు అదే ప్రాంతానికి చెందిన వీరమోహన్ తో ఐదేళ్ల క్రితం పెళ్లైంది. వారు బాచుపల్లిలో నివాసం ఉంటున్నారు. ఆమె భర్త ఐటీ ఉద్యోగి. బ్యాంక్ ఆఫ్ ఇండియాలో డిప్యూటీ మేనేజర్ గా పని చేస్తున్నారు.కొంతకాలంగా బ్యాంకులో పని ఒత్తిడి ఎక్కువైనట్లుగా ఆమె తన బంధు మిత్రుల వద్ద వాపోతున్నట్లుగా చెబుతున్నారు. సంక్రాంతి పండక్కి శుక్రవారం సొంతూరుకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.



# తాలిబన్ జోలికెళ్తే అంతే.. పాక్ అణు శాస్త్రవేత్తల కిడ్నాప్!



**న్యూఢిల్లీ:** భారత్ కు వ్యతిరేకంగా పనిచేస్తారని భావించి.. దశాబ్దాలుగా పెంచి పోషించిన తాలిబన్లు ఇప్పుడు పాకిస్థాన్ పీక పట్టుకుంటున్నారు.భారత్ కు వ్యతిరేకంగా పనిచేస్తారని భావించి.. దశాబ్దాలుగా పెంచి పోషించిన తాలిబన్లు ఇప్పుడు పాకిస్థాన్ పీక పట్టుకుంటున్నారు. తమ మీద చిన్న దాడి జరిగినందుకే పొరుగు దేశం అంతు చూస్తామని అంటున్నారు. ఇప్పటికే సరిహద్దుల్లోకి చొచ్చుకొచ్చిన తాలిబన్లు పాకిస్థాన్ లోకి దూసుకెళ్లినా ఆశ్చర్యం లేదనే పరిస్థితులు నెలకొన్నాయి.నిన్న కూలీలు..తెహ్రీక్ ఈ తాలిబన్ పాకిస్థాన్ (టీఈటీపీ).. పాకిస్థాన్ పెంపుడు సంస్థ. అయితే, మారిన కాలంతో పాటు అఫ్ఘాన్ లో అధికారం దక్కాక టీఈటీపీ వైఖరి మారింది. తమ దేశమే తమకు ప్రధానం అనే స్థితికి వారు వచ్చారు. తాజాగా అఫ్ఘాన్ పై పాక్ దాడులకు దిగింది. దీనికి ప్రతీకారంగా పాక్ సైన్యంపై బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) భారీ ఆత్మాహుతి దాడికి పాల్పడి పదుల సంఖ్యలో సైనికుల ప్రాణాలు తీసింది. మరోపక్క సామాన్య ప్రజలకు రక్షణ కల్పించలేని దుస్థితిలో ఉంది. గురువారం 16 మంది కూలీలు అపహరణకు గురయ్యారు.నేడు అణు శాస్త్రవేత్తలుశు క్రవారం పాకిస్థాన్ అణు శాస్త్రవేత్తలను తాలిబన్ అనుబంధ సంస్థ అయిన టీఈటీపీ కిడ్నాప్ చేసింది. పాక్ పై ఒంటికాలి మీద లేస్తున్న టీఈటీపీ.. ఖాబుల్ ఖేల్ అటామిక్ ఎనర్జీ మైనింగ్ ప్రాజెక్టులో పనిచేసే అణు శాస్త్రవేత్తలు, సిబ్బందిని అపహరించింది. కొన్ని డిమాండ్లు విధిస్తూ వాటిని తీర్చేవరకు శాస్త్రవేత్తలను వదిలేది లేదని స్పష్టం చేసింది. కాగా, ఇప్పటికే భద్రతా సిబ్బందిని కోల్పోతున్న పాక్ కు ఇది మరో షాక్ కిందనే లెక్క.

# మీరు మాట్లాడితేనేమో ఒప్పు.. అదే విషయం కేటీఆర్ మాట్లాడితే తప్పు ఎట్లయితది..? రేవంత్‌కు ఆర్ఎస్పీ సూటి ప్రశ్న..!

**హైదరాబాద్ :** ఎలక్ట్రిక్ వాహనాల గురించి మీరు మాట్లాడితేనేమో ఒప్పు.. అదే విషయం కేటీఆర్ మాట్లాడితే తప్పు ఎట్లయితది..? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూటిగా ప్రశ్నించారు. హైటెక్ సిటీలోని సీఐఐ గ్రీన్ బిజినెస్ సెంటర్‌లో సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశాన్ని రేవంత్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఇతర దేశాల్లోని నగరాలతో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందని, హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని రేవంత్ చేసిన వ్యాఖ్యలపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రంగా స్పందించారు.నాడు కేటీఆర్ తలపెట్టిన మొబిలిటీ వ్యాలీ ఐడియాను కవర్ పేజీ మార్చి రేవంత్ రెడ్డి భలే తస్కరించారు అని ఆర్ఎస్పీ విమర్శించారు. ఇవాళ నిర్వహించిన సీఐఐ సమావేశంలో ఆద్యంతం ఎలక్ట్రిక్ వాహనాల గురించే మీరు మాట్లాడారు. నిజానికి ఐదేండ్ల క్రితమే కేటీఆర్ వీటి గురించి జీవోలు తీసుకొచ్చారు. ఇండస్ట్రీలో ఆ బజ్ సృష్టించడానికే ఫార్ములా-ఈ రేసులను తీసుకొచ్చారు. దాన్ని మీరు అవినీతి అని అంటున్నారు. ఎలాంటి చర్చకు కూడా మీరు సిద్ధంగా లేరు. ఎందుకు..? అని రేవంత్ రెడ్డిని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.అసలు మీ ఫ్యూచర్ సిటీకి, మొబిలిటీ వ్యాలీకి తేడా ఏమిటో చెప్పండి అని రేవంత్‌కు ఆర్ఎస్పీ సవాల్ విసిరారు. ఈ రోజు మీ మాటల్లో కొన్ని .. ఫ్యూచర్ సిటీని కాలుష్య రహిత నెట్ జీరో సిటీగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 3,200 ఈవీ బస్సులను




ఆర్టీసీలోకి తీసుకువస్తున్నాం. ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్, రోడ్డు పన్నును తొలగించాం. భారతదేశంలోనే ఎలక్ట్రిక్ వాహనాలు అత్యంత వేగంగా అమ్ముడవుతున్న రాష్ట్రం తెలంగాణ. ఓఆర్ఆర్, ట్రిపుల్ ఆర్‌లను అనుసంధానించే రేడియల్ రోడ్లు కూడా నిర్మించబోతున్నాం. ఓఆర్ఆర్, ట్రిపుల్ ఆర్ మధ్య ప్రాంతం తయారీ రంగానికి కేంద్రంగా ఉండబోతుంది. ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డిఫెన్స్, ఈవీలు, సోలార్ వంటి పరిశ్రమలు ఇక్కడ ఏర్పాటు కాబోతున్నాయి. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు మాతో కలిసి రండి.. కలిసి అద్భుతాలు సృష్టిద్దాం.. భారతదేశంలోనే కాదు ప్రపంచంలోనే అత్యున్నత వ్యాపార సౌలభ్యాన్ని నేను మీకు అందిస్తాను అని రేవంత్ వ్యాఖ్యానించినట్లు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు.మీరు మాట్లాడితేనేమో ఒప్పు, అదే విషయం కేటీఆర్ మాట్లాడితే తప్పు ఎట్లయితది? అసలు ఇందులో నేరమెక్కడున్నది..?మీరూ రోజూ కక్ష సాధింపులు చేస్తూ ప్రభుత్వ పాలసీలన్నింటి మీద అక్రమ కేసులు పెడుతూ పోతే ఏ అధికారి పనిచేస్తడు, ఏ కంపెనీ పెట్టుబడులు పెడ్తది..? చెప్పండి..? అని ఆర్ఎస్పీ నిలదీశారు. మీ బంధువులకు, బినామీలకు అప్పజెప్పినంత ఈజీ కాదు పారిశ్రామిక అభివృద్ధి రేవంత్ రెడ్డి. రాత్రింబవళ్లు నిద్రాహారాలు మాని కష్టపడాల్సి ఉంటది. ఇందులో ఎన్నో నిరాశలు తిరస్కారాలు ఉంటయి. మీ పక్కన ఉన్న అధికారులను అడగండి చెబుతారు అని సీఎం రేవంత్ రెడ్డికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు.

# తప్పిపోయిన పెంపుడు కుక్కలు.. సెక్యూరిటీ ఏజెన్సీ, సిబ్బందిపై రిటైర్డ్ నేవీ అధికారి కేసు




**లక్నో:** రిటైర్డ్ నేవీ అధికారికి చెందిన రెండు పెంపుడు కుక్కలు తప్పిపోయాయి.దీంతో సెక్యూరిటీ గార్డులతోపాటు సెక్యూరిటీ ఏజెన్సీపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకీలో ఈ సంఘటన జరిగింది. సఫేదాబాద్‌లోని షాలిమార్ ప్యారడైజ్ రెసిడెన్షియల్ కాలనీలో రిటైర్డ్ నావికాదళ అధికారి అజయ్ కుమార్ పాండే నివసిస్తున్నారు. ఆయనకు లైలా, సింబా అనే రెండు పెంపుడు కుక్కలు ఉన్నాయి. లక్నో మున్సిపల్ కార్పొరేషన్‌లో వాటిని నమోదు చేయించారు.కాగా, డిసెంబర్ 28న అజయ్ కుమార్ పాండే ముంబై వెళ్లారు. అదే రోజున ఆయన రెండు పెంపుడు కుక్కలు మాయమయ్యాయి. దీంతో ముంబై నుంచి తిరిగి వచ్చిన తన ఇల్లు, కుక్కల భద్రతకు బాధ్యత వహించే సెక్యూరిటీ గార్డులు, ప్రైవేట్ సెక్యూరిటీ సంస్థపై పోలీసులకు ఆయన ఫిర్యాదు చేశారు. అక్కడి సీసీటీవీ కెమెరాలను నిలిపివేసి తన పెంపుడు కుక్కలను అపహరించినట్లు ఆరోపించారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆ కాలనీలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. అయితే పెంపుడు కుక్కల మాయంపై వారికి ఎలాంటి ఆధారం లభించలేదు.

# 25 లక్షల నగదు.. కుటుంబంలో ఒకరికి జాబ్.. తిరుపతి తొక్కిసలాట మృతుల కుటుంబాలకు టీటీడీ పరిహారం




**తిరుపతి:**తిరుపతిలో వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనం టోకెన్ల జారీ సమయంలో జరిగిన తొక్కిసలాటలో మృతిచెందిన వారి కుటుంబాలకు టీటీడీ ప్రగాఢ సానుభూతి తెలిపింది. తిరుమల అన్నమయ్య భవన్‌లో టీటీడీ పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ నాయుడు మాట్లాడుతూ.. తిరుపతిలో తొక్కిసలాట ఘటన దురదృష్టకరమని అన్నారు.తొక్కిసలాటలో మృతిచెందిన ఆరుగురి కుటుంబాలకు రూ.25లక్షల పరిహారం అందజేయాలని టీటీడీ తీర్మానించిందని బీఆర్ నాయుడు తెలిపారు. తీవ్రంగా గాయపడ్డ ఇద్దరు భక్తులకు రూ 5 లక్షలు పరిహారం, స్వల్పంగా గాయపడ్డ 31 మంది భక్తులకు రూ 2 లక్షలు పరిహారం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ఇప్పటికే చెక్కులు సిద్ధం చేశామని చెప్పారు. రేపు బాధితుల ఇళ్లకు వెళ్లి చెక్కులు అందజేస్తామని పేర్కొన్నారు. మృతుల కుటుంబసభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగమిస్తామని హామీ ఇచ్చారు. అలాగే మృతుల కుటుంబాల్లోని పిల్లల విద్య ఖర్చులు టీటీడీనే భరిస్తుందని తెలిపారు.తొక్కిసలాట ఘటనపై ఇప్పటికే ఏపీ సీఎం చంద్రబాబు న్యాయ విచారణకు ఆదేశించారని బీఆర్ నాయుడు తెలిపారు. తప్పిదం ఎలా జరిగిందనే దానిపై విచారణ చేస్తున్నామని పేర్కొన్నారు. కావాలనే చేశారా అనే అంశంపై విచారణ చేయిస్తామని చెప్పారు. విచారణ త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఇలాంటి తొక్కి సలాట ఘటనలు మున్ముందు జరగకుండా చూస్తామని చెప్పారు. తొక్కిసలాట ఘటనకు సంబ ంధించి తప్పు చేసిన ఎవరినీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. చిన్న చిన్న పొరపాట్లు జరి గాయని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. బాధ్యులపై కఠినంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# పలు ఉద్యోగాలకు ఎగ్జామ్ షెడ్యూల్ ప్రకటించిన ఏపీపీఎస్సీ

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ల పరీక్ష తేదీను ఏపీపీఎస్సీ ప్రకటించింది. ఇందుకు గాను 8 నోటిపికేషనకు సంబంధించి ఏప్రిల్‌లో పరీక్షలు జరుగుతాయని వెల్లడించింది. ఏప్రిల్ 27 నుంచి 30 వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో పరీక్షల నిర్వహణ ఉంటుందని తెలిపింది.అసిస్టెంట్ డైరెక్టర్, లైబ్రేరియన్ పోస్టులకు, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్, అసిస్టెంట్ స్పష్టం చేసింది.

# మహారాష్ట్రలో బీజేపీ విజయానికి ఆర్ఎస్ఎస్ ప్రధాన కారణం.. శరద్ పవార్ ప్రశంస



**ముంబై:** ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)ను ఆయన ప్రశంసించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అనూహ్య విజయానికి ఆ సంస్థ ప్రధాన కారణమని అన్నారు. ముంబైలో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి శరద్ పవార్ మాట్లాడారు. గత ఏడాది నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడానికి ఆర్ఎస్ఎస్ పని విధానం, దాని దూకుడు, హిందూత్వ ప్రచారం వంటివి కీలక స్తంభాలని తెలిపారు. అందుకే 149 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 132 సీట్లు గెలుచుకున్నదని అన్నారు.కాగా, అంకితభావంతో పనిచేసే ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు బీజేపీ విజయానికి ఒక ఉదాహరణ అని శరద్ పవార్ తెలిపారు. అట్టడుగుస్థాయి వరకు ఆ సంస్థ కీలకంగా పని చేసిందని ఆయన కొనియాడారు. 17 కొత్త కార్పొరేషన్ల ఏర్పాటు, ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ) ఓటు బ్యాంకు విశ్వాసాన్ని బీజేపీ తిరిగి పొందడం కూడా ఎన్డీయే విజయానికి కారణాలని అన్నారు.

# తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు బీజేపీ అభ్యర్థుల ప్రకటన



**హైదరాబాద్ :** తెలంగాణలో త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన అభ్యర్థులను బీజేపీ ప్రకటించింది. రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థులను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు.నల్లగొండ వరంగల్ ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థిగా పులి సరోత్తమ్ రెడ్డి, కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థిగా మల్కా కొమరయ్య, కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సి అంజిరెడ్డిని ఎంపిక చేసినట్టు కిషన్ రెడ్డి ప్రకటించారు.సరోత్తమ్ రెడ్డి.సరోత్తమ్ రెడ్డి వరంగల్ జిల్లాకు చెందిన వ్యక్తి. ప్రధానోపాధ్యాయుడిగా 10 ఏండ్లు, స్కూల్ అసిస్టెంట్ టీచర్‌గా 21 ఏండ్లు పని చేశారు. 2012 నుంచి 2019 దాకా పీఆర్టీయూ జనరల్ సెక్రటరీగా సేవలందించారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. టీచర్ల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేశారు సరోత్తమ్ రెడ్డి.మల్క కొమరయ్యపెద్దపల్లికి చెందిన మల్క కొమరయ్య.. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి బీఈ పట్టా పుచ్చుకున్నారు. పెద్దపల్లి, నిర్మల్, హైదరాబాద్‌లో అనేక విద్యా సంస్థలను నెలకొల్పారు. పల్లవి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు చైర్మన్‌గా సేవలందిస్తున్నారు.అంజిరెడ్డిమెదక్ జిల్లాలోని రామచంద్రాపురానికి చెందిన సీ అంజిరెడ్డి బీఏ పూర్తి చేశారు. పారిశ్రామికవేత్తగా ఎదిగారు. అంజిరెడ్డి భార్య గోదావరి.. సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. గత రెండు దశాబ్దాల నుంచి ఎస్ఆర్ ట్రస్ట్‌ను అంజిరెడ్డి నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సురక్షిత తాగునీటిని అందించేందుకు ఎస్ఆర్ ట్రస్ట్ తోడ్పాటును అందిస్తుంది. అంతేకాకుండా పేద విద్యార్థులకు విద్యా, ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది.

# ఉగ్రవాదులున్న జైలు వద్ద డ్రోన్.. 8 రోజుల తర్వాత గుర్తింపు



**భోపాల్:** ఉగ్రవాదులను ఉంచిన జైలు వద్ద డ్రోన్ ల్యాండ్ అయ్యింది. కెమెరాలున్న దీనిని 8 రోజుల తర్వాత భద్రతా సిబ్బంది గుర్తించారు. ఈ నేపథ్యంలో ఆ జైలులోని భద్రతా ప్రమాణాలపై విమర్శలు వెల్లువెత్తాయి. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ఈ సంఘటన జరిగింది. అక్కడి కేంద్ర కారాగారంలో కరుడు గట్టిన 69 మంది ఉగ్రవాదులను ఉంచిన ప్రత్యేక సెల్ బీ బ్లాక్ సమీపంలో ఒక డ్రోన్ పడి ఉంది. జనవరి 8న భద్రతా సిబ్బంది దీనిని గుర్తించారు.కాగా, కెమెరాలున్న చైనా తయారీ డ్రోన్ భోపాల్ జైలు వద్ద కనిపించడం కలకలం రేపింది. డిసెంబర్ 31న అది అక్కడ ల్యాండ్ అయినట్లు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా భద్రతా సిబ్బంది తెలుసుకున్నారు. గత ఎనిమిది రోజులుగా జైలు ప్రాంగణంలో
ఆ డ్రోన్ ఉన్నప్పటికీ ఎవరూ గమనించలేదు. ఈ నేపథ్యంలో ఆ జైలులో భద్రతా లోపాలు, సిబ్బంది నిర్లక్ష్యంపై విమర్శలు వెల్లువెత్తాయి.మరోవైపు ఆ డ్రోన్ యజమాని స్థానిక డాక్టర్ స్వప్నిల్ జైన్‌గా పోలీస్ అధికారులు గుర్తించారు. అతడి కుమారుడి కోసం కొన్న ఆ డ్రోన్ డిసెంబర్ 31న నియంత్రణ కోల్పోయి జైలు సమీపంలో పడినట్లు తెలుసుకున్నారు.కాగా, ఐఎస్‌వో సర్టిఫైడ్ భోపాల్ జైలులో జామర్లు, సీసీటీవీలు సహా బహుళ స్థాయి భద్రత ఉన్నప్పటికీ వారం రోజులకు పైగా ఆ డ్రోన్‌ను భద్రతా సిబ్బంది గుర్తించకపోవడం ఆందోళన రేపింది. ఈ నేపథ్యంలో జైలు వద్ద భద్రతను మరింత పటిష్టం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జైలు, పరిసర ప్రాంతాలను 'నో-ఫ్లై జోన్'గా పరిగణించాలని యోచిస్తున్నది.

# భార్యను భర్త ఎందుకు చూడకూడదు?.. ఎల్అండ్‌టీ చైర్మన్ వ్యాఖ్యలపై స్పందించిన గుత్తా జ్వాల



**హైదరాబాద్ :**పనిగంటలకు సంబంధించి ఎల్అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపిన విషయం తెలిసి ందే. ఉద్యోగులు వారానికి 90 గంటల పా టు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్అండ్‌టీ చైర్మన్ అన్నారు.ఎల్అండ్‌టీ ఉద్యోగులతో ఇటీవల ఆన్‌లైన్‌లో సుబ్రహ్మణ్యన్ సమా వేశమయ్యారు. ఈ సందర్భంగా సంస్థలో వారానికి ఆరు రోజుల పని విధానాన్ని అమలు చేయడాన్ని ఓ ఉద్యోగి ప్రశ్నించారు. దీనికి సమాధానంగా.. 'ఆదివారాలు కూడా మీతో పని చేయించలే కపోతున్నందుకు నేను బాధపడుతున్నాను. మీతో ఆదివారాలు సైతం పని చేయిస్తే చాలా సంతోషపడతాను. ఎందుకంటే, నేను ఆదివారాలు కూడా పని చేస్తున్నాను. ఎంత సేపు ఇంట్లో కూర్చుంటావు? ఎంతసేపు నీ భార్యను అలా తదేకంగా చూస్తూ ఉండగలవు? ఆఫీసుకు వెళ్లి పని చేయడం ప్రారంభించు' అని ఆయన వ్యాఖ్యానించారు. అయితే ఈ వ్యాఖ్యలపై పెద్ద దుమారాన్ని లేపాయి. ఇప్పటికే ఈ వ్యాఖ్యలపై నటి దీపికా ఘటుగా స్పందించింది. 'ఇంత ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు ఇలాంటి ప్రకటనలు చేయడం షాకింగ్‌గా ఉంది' అంటూ వ్యాఖ్యానించారు.ఇదిలావుంటే.. తాజాగా ఈ ఘటనపై భారత బ్యాడ్మింటన్ స్టార్ గుత్తా జ్వాల ఎక్స్ వేదికగా స్పందించింది. "ముందుగా.. భర్త తన భార్య ముఖాన్ని ఎందుకు చూడకూడదు. కేవలం ఆదివారం మాత్రమే తన భార్యను ఎందుకు చూడాలని అనుకుంటున్నాడు అంటూ ఎల్అండ్‌టీ చైర్మన్ సుబ్రహ్మణ్యన్‌ని ప్రశ్నించింది జ్వాల గుత్తా.

# ట్రంప్ నైపుణ్యం కలిగిన సంధానకర్త.. ప్రజల దృష్టిని మరల్చేందుకే అలాంటి వ్యాఖ్యలు

## : ట్రూడో



**అమెరికా:**మెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. కెనడాను అమెరికా 51వ రాష్ట్రంగా చేయాలంటూ ట్రంప్ ఇటీవలే కీలక సూచన చేసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై ఇద్దరు దేశాధినేతల మధ్య తీవ్ర వివాదం నెలకొంది. ట్రంప్ సూచనను ట్రూడో ఘాటుగా తిరస్కరించారు. యూఎస్‌లో కెనడా విలీనమయ్యే అవకాశమే లేదని ఇప్పటికే స్పష్టం చేసిన విషయం తెలిసిందే. మరోసారి అదే విషయంపై ట్రూడో స్పష్టతనిచ్చారు. సుంకాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే ట్రంప్ విలీనం వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు.ఈ మేరకు ట్రంప్‌పై ట్రూడో కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ చాలా నైపుణ్యం కలిగిన సంధానకర్త అంటూ వ్యాఖ్యానించారు. అమెరికా ప్రజలు చమురు, సహజ వాయువు, విద్యుత్, స్టీల్, అల్యూమినియం, కలప, కాంక్రీట్ వంటివన్నీ కెనడా నుంచే కొనుగోలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. తమ దిగుమతులపై 25 శాతం సుంకం విధిస్తానని ఆయన అంటున్నారు. అలా చేసే ముందు ప్రజల దృష్టిని మరల్చేందుకే విలీనం వ్యాఖ్యలు చేస్తున్నారంటూ ధ్వజమెత్తారు. అమెరికాలో కెనడా విలీనం ఎప్పటికీ జరగదని తేల్చి చెప్పారు. తమ ప్రజలు కెనడియన్లుగానే ఉండేందుకు ఇష్టపడతారని స్పష్టం చేశారు. టారిఫ్‌లు విధిస్తే వాటి ధరలు అకస్మాత్తుగా పెరిగే అవకాశం ఉందని ట్రూడో పేర్కొన్నారు.2018 వాణిజ్య వివాదం సమయంలో అమెరికా వస్తువులను లక్ష్యంగా చేసుకొని కెనడా కౌంటర్ టారిఫ్‌లను ఉపయోగించడాన్ని ఈ సందర్భంగా ట్రూడో ప్రస్తావించారు. అయితే, ఈ సారి తాము అలా చేయకూడదని అనుకుంటున్నట్లు స్పష్టం చేశారు. ఒకవేళ అలా చేస్తే కెనడియన్లకు ధరలను పెంచినట్లైతుందని.. వాణిజ్య సంబంధాలను కూడా దెబ్బతీస్తుందని ట్రూడో వివరించారు. వివాదం ఏంటి..?అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన ట్రంప్.. తాను అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మొదటిరోజే కెనడా, మెక్సికో, చైనా వస్తువులపై భారీ సుంకాలు విధిస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికాలోకి అక్రమ వలసలు, మాదక ద్రవ్యాల స్మగ్లింగ్ నివారణకు ఇవి సహాయపడతాయని ఆయన చెప్పారు. మెక్సికో, కెనడాల నుంచి వచ్చే ప్రతి వస్తువుపై 25 శాతం సుంకం విధించే ఉత్తర్వులపై జనవరి 20 సంతకం చేస్తానని ట్రంప్ చెప్పారు. ఫెంటానిల్ స్మగ్లింగ్‌ను చైనా అరికట్టే వరకు ఆ దేశం నుంచి వచ్చే వస్తువులపై అదనంగా 10 శాతం సుంకం విధించాలనుకుంటున్నట్లు తెలిపారు.ఈ ప్రకటన తర్వాత ట్రంప్‌తో కెనడా ప్రధాని ట్రూడో భేటీ అయ్యారు. ఈ భేటీ సందర్భంగా ట్రూడోకు ట్రంప్ కీలక హెచ్చరికలు జారీ చేశారు. వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణాలను సరిహద్దుల్లోనే కట్టడి చేయాలని, లేదంటే సుంకాలు పెంచుతామని హెచ్చరించారు. ఇందులో విఫలమైతే అమెరికాలో 51వ రాష్ట్రంగా చేరాలని సూచించారు. ఈ క్రమంలో 'గవర్నర్ ఆఫ్ కెనడా' అంటూ ట్రూడోపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.ఇక ఇంతలో కెనడా పధాని ట్రూడో రాజీనామా చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆయన ప్రకటన తర్వాత ట్రంప్ మరోసారి కెనడాను 51వ రాష్ట్రంగా చేయాలనే ప్రతిపాదనను పునరుద్ఘాటించారు. అమెరికాలో 51వ రాష్ట్రంగా ఉండటం కెనడాలో చాలా మంది ప్రజలకు ఇష్టమేనని వ్యాఖ్యానించారు. కెనడాకు అధికంగా రాయితీలు ఇచ్చి తమ దేశం ఎక్కువ కాలం నష్టపోవాల్సిన అవసరం లేదన్నారు. ఈ విషయం కెనడా ప్రధాని ట్రూడోకు తెలుసు కాబట్టే రాజీనామా చేశారని వ్యాఖ్యానించారు. అమెరికాలో విలీనమైతే దిగుమతి సుంకాలు ఉండవని, పన్నులు తగ్గుతాయన్నారు. అంతేకాకుండా రష్యా, చైనాలకు చెందిన నౌకల నుంచి ఎలాంటి ముప్పు ఉండదని ట్రంప్ పేర్కొన్నారు. ఈ మేరకు ట్రంప్ ప్రతిపాదనపై ట్రూడో ఘాటుగా స్పందించారు. అలా జరిగే సమస్యే లేదని తేల్చి చెప్పారు. ఇదే అంశంపై ఇప్పుడు మరోసారి క్లారిటీ ఇచ్చారు.

# మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి కొప్పుల ఈశ్వర్.. రైతులకు సాగునీరందించాలని రిక్వెస్ట్!



**అమరావతి :** గోదావరి నదిలో నీరులేక ఎడారిని తలపిస్తున్నది.. ఈ సీజన్‌లో రైతులకు సాగునీరందక పంటలు ఎండిపోయే ప్రమాదమున్నది.. గోదావరిలోకి సరిపడా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవలసిన అవసరం ఉంది".. అంటూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో మాజీ మంత్రి ఈశ్వర్ ఫోన్‌లో మాట్లాడి సాగునీరందించాలని కోరారు. కొప్పుల ఈశ్వర్ విజ్ఞప్తికి మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే జిల్లా కలెక్టర్, సంబందింత శాఖ అధికారులతో రివ్యూ నిర్వహించి రైతులకు సాగునీటిని తప్పక అందిస్తామని హామీ ఇచ్చారు.మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం నాడు ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రిని కలిసిన రైతులు.. సాగునీరందక పంటలు ఎండిపోయే ప్రమాదం ఉన్నదని తెలిపారు. ఉన్నతాధికారులతో మాట్లాడి ఎస్సారెస్పీ ద్వారా నీరందింపజేసి సమస్యను పరిష్కరించాలని వేడుకున్నారు. దీంతో కొప్పుల ఈశ్వర్ స్పందించి ధర్మపురం మండలంలోని ధమ్మన్నపేట వద్ద ఎండిపోయిన గోదావరి నదిని రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి ఫోన్ చేసి సమస్యను వివరించారు.అనంతరం కొప్పుల ఈశ్వర్ విలేకరులతో మాట్లాడుతూ.. నదిలో నీరులేక ఏడారిని తలపిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. యాసంగి సీజన్ ప్రారంభమై వరి నాట్లు చివరి దశకు చేరుకున్న తరుణంలో గోదావరిలో నీరులేక వరి ఎండిపోయే ప్రమాదమున్నదని రైతులు విన్నవించిన సందర్భంగా గోదావరి నదిని పరిశీలించడం జరిగిందన్నారు. గతంలో నిండుకుండలా ఉన్న గోదావరి ప్రస్తుతం చుక్కనీరులేక ఏడారిని తలపిస్తున్నదని తెలిపారు. కమ్మునూర్, మంగేళ, బోర్నపల్లి నుండి ధర్మపురి వరకు గోదావరి నది ఆధారంగా 18 లిఫ్టులు నడుస్తున్నాయని పేర్కొన్నారు. ఒక్కో లిఫ్ట కింద దాదాపు 2వేల నుంచి 3వేల ఎకరాల ఆయకట్టు సాగవుతున్నదనీ, ఇవి కాకుండా స్వతహాగా పంపుసెట్లు పెట్టుకున్న రైతులు వేల సంఖ్యలో ఉన్నారని తెలిపారు. ఇప్పటికే రైతులు నాట్లు వేసుకున్నారనీ, పొలాలకు నీటి తడి అందక.. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం నీరు ఇస్తారో ఇవ్వరో తెలియక ఆందోళనలో రైతులు కొట్టుమిట్టాడుడున్నారని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఎస్సారెస్పీ ద్వారా గోదావరిలోకి నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ హయాంలో యాసంగి సీజన్‌లో మత్తడి దూకిన చెరువులుకేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అధికారులతో నిత్యం సమీక్ష నిర్వహించి గోదావరి నది, చెరువులు, కుంటలు, వాగులు, చెక్‌డ్యామ్‌లను నిండుకుండల్లా ఉంచి నాడు రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారని కొప్పుల ఈశ్వర్ గుర్తుచేశారు. యాసంగి సీజన్‌లో కూడా నాడు ఎన్నో చెరువులు మత్తళ్లు దూకిన సందర్భాలు అనేకం ఉన్నాయని తెలిపారు. ధర్మపురి ఎమ్మెల్యేగా 15 ఏళ్లు పనిచేసిన సందర్భంలో ఎప్పుడు అవసరం వచ్చినా కేటీఆర్, హరీశ్‌రావులతో మాట్లాడి ఎస్సారె-స్పీ నుంచి నీటిని కావలసినంతగా విడుదల చేయించామని గుర్తుచేశారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని నీటిని డిమాండ్ చేశారు.

# రూ. 1200 కోట్ల బకాయిలు.. ఆరోగ్య శ్రీ ఈహెచ్ఎస్, జేహెచ్ఎస్ సేవలు నిలిపివేత




**హైదరాబాద్ :** మాది ప్రజా పాలన అంటూ ప్రగల్భాలు పలుకుతున్న రేవంత్ సర్కార్.. ఈ రాష్ట్రంలోని పేదలు, ఉద్యోగులు, జర్నలిస్టుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుంది. రాజీవ్ ఆరోగ్య శ్రీ సాయం రూ. 10 లక్షలకు పెంచుతున్నట్లు కాంగ్రెస్ సర్కార్ ప్రకటనలు చేసింది తప్ప.. ఆచరణలో మాత్రం అమలుకు నోచుకోవడం లేదు. ఒక్క ఆరోగ్య శ్రీనే కాదు.. ప్రభుత్వ ఉద్యోగులకు అందించే ఎంప్లాయి హెల్త్ స్కీం, జర్నలిస్టులకు సంబంధించిన జర్నలిస్ట్ హెల్త్ స్కీం పథకాలు అటకెక్కాయి. ఈ మూడింటికి సంబంధించిన పెండింగ్ బకాయిలను రేవంత్ సర్కార్ చెల్లించకపోవడంతో.. ఈ సేవలను నిలిపివేస్తున్నట్లు తెలంగాణ ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం ప్రకటించారు. ఈ నిలిపివేత తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ. 1200 కోట్ల బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాకు అసోసియేషన్ సభ్యులు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వీ రాకేశ్ మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ కింద రోగులకు సేవలు అందిస్తున్నప్పటికీ.. బిల్లుల చెల్లింపులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. ఆయా జిల్లాల్లోని ఆస్పత్రులన్నీ ఈ సమస్యలను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఆరోగ్య శ్రీ సేవలు ప్రారంభమయ్యాయి. ఇప్పుడు అదే కాంగ్రెస్ ప్రభుత్వం.. పెండింగ్ బకాయిలను చెల్లించకపోవడం, ఆరోగ్య శ్రీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించకపోవడం ఇబ్బందిగా మారిందన్నారు.ఆరోగ్య శ్రీ, ఈహెచ్ఎస్, జేహెచ్ఎస్ స్కీంల కింద అందిస్తున్న వైద్య సేవలకు గానూ నెలకు దాదాపు రూ. 100 కోట్ల బిల్లులను ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. సంవత్సరానికి అయితే రూ. 1200 నుంచి రూ. 1300 కోట్ల బిల్లులు చెల్లించాలి. ఏడాదికి సంబంధించిన రూ. 1200 కోట్ల బిల్లులు చెల్లించడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తున్న కారణంగానే ఆరోగ్య శ్రీ, ఈహెచ్ఎస్, జేహెచ్ఎస్ సేవలను నిలిపివేయాల్సి వచ్చిందని డాక్టర్ రాకేశ్ పేర్కొన్నారు.ఆరోగ్య శ్రీ సీఈవో శివశంకర్, నెట్ వర్క్ ఆస్పత్రుల మధ్య గురువారం జరిగిన సమావేశంలో నెల రోజులకు సంబంధించిన వైద్య బిల్లులను కవర్ చేసే రూ. 100 కోట్ల టోకెన్‌ను ప్రభుత్వం అందించింది. ఈ టోకెన్ అమౌంట్‌ను అసోసియేషన్ సభ్యులు తిరస్కరించారు. పెండింగ్ బిల్లుల చెల్లింపులో జాప్యం జరిగినప్పుడల్లా.. రూ. 100 కోట్ల టోకెన్ అమౌంట్‌ను విడుదల చేయడం అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు. ఈ అమౌంట్‌తో ప్రయివేటు ఆస్పత్రులు దారిలోకి వస్తాయని ప్రభుత్వం అనుకోవడం పొరపాటు అని అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో పెండింగ్ బిల్లులను చెల్లించాల్సిందేనని వారు డిమాండ్ చేశారు.

# రైలు ప్రయాణికుడ్ని బెల్టుతో కొట్టిన కోచ్ అటెండెంట్స్, టీటీఈ



**న్యూఢిల్లీ:** కోచ్ అటెండెంట్స్, టీటీఈ కలిసి రైలు ప్రయాణికుడ్ని దారుణంగా కొట్టారు. కోచ్ అటెండెంట్ అతడ్ని బెల్ట్‌తో బాదాడు. ఆ తర్వాత వారంతా కలిసి కిందపడిన ప్రయాణికుడి మీదకు ఎక్కి కాళ్లతో తొక్కి తన్నారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఆ ముగ్గురు రైల్వే ఉద్యోగులను సస్పెండ్ చేశారు. అమృత్‌సర్-కతిహార్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో ఈ సంఘటన జరిగింది. కదులుతున్న రైలులో ప్రయాణికుడు షేక్ తాజుద్దీన్‌తో కలిసి టీటీఈ రాజేష్ కుమార్, కోచ్ అటెండెంట్ విక్రమ్ చౌహాన్ మద్యం సేవించారు.
కాగా, మద్యం మత్తులో టీటీఈపై దాడికి ప్రయాణికుడు షేక్ తాజుద్దీన్ ప్రయత్నించాడు. దీంతో కోచ్ అటెండెంట్ విక్రమ్ చౌహాన్ రెచ్చిపోయాడు. బెల్ట్‌తో అతడ్ని చితకబాదాడు. మరో కోచ్ అటెండెంట్ సోను మహతో కూడా అక్కడకు చేరుకున్నాడు. వారంతా కలిసి తాజుద్దీన్ మీదకు ఎక్కి కాళ్లతో తన్నారు.మరోవైపు రిజర్వేషన్ కంపార్ట్‌మెంట్‌లో జరిగిన ఈ సంఘటనను కొందరు ప్రయాణికులు మొబైల్ ఫోన్లలో రికార్డ్ చేశారు. రైల్వేకు ట్యాగ్ చేయడంతోపాటు సోషల్ మీడియాలో షేర్ చేశారు. దీంతో ఈ వీడియో క్లిప్ వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో రైల్వే పోలీసులు స్పందించారు. మద్యం సేవించిన ప్రయాణికుడు షేక్ తాజుద్దీన్‌ను స్టేషన్‌లో రైలు నుంచి దించివేశారు.
కాగా, డ్యూటీలో మద్యం సేవించిన టీటీఈని రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే కోచ్ అటెండర్లు పరారయ్యారు. ఈ ముగ్గురు రైల్వే సిబ్బందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. రైల్వే కూడా ఈ సంఘటనపై స్పందించింది. ఆ ముగ్గురు రైల్వే ఉద్యోగులను సస్పెండ్ చేసింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## పతంగులకు చైనా మాంజలను
# వాడొద్దు



### - అంబిటస్ పాఠశాల డైరెక్టర్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి
### - సిద్దిపేటలో పతంగుల ర్యాలీ

**సిద్దిపేట, జనవరి 10 :**

పతంగులు ఎగురవేసేందుకు ప్రాణాంతకమైన ప్లాస్టిక్ చైనా మాంజ దారాలను వాడద్దని అంబిటస్ పాఠశాల డైరెక్టర్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సిద్దిపేట పట్టణంలోని అంబిటస్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో శుక్రవారం పేపర్ పతంగుల ర్యాలీని అంబిటస్ పాఠశాల నుంచి పట్టణంలోని పలు చౌరస్తాల గుండా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాగితపు గాలిపటాలకు చైనా మాంజను వాడకుండా నూలు దారాలను వాడుతూ సంక్రాంతి పండుగను ఆనందోత్సాలతో జరుపుకోవాలని సూచించారు. చైనా మాంజ దారాలతో గాలి పటాలను ఎగురవేయడం ద్వారా పక్షులు, జంతువులు చివరికి మనుషులకు సైతం ప్రాణాంతకంగా మారుతున్నదని తెలిపారు. పాఠశాల పర్యావరణ మిత్ర ఆధ్వర్యంలో కాగితపు గాలి పటాలతో ర్యాలీ నిర్వహించడం సంతోషకరంగా ఉందని అన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతిరెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా పాఠశాల పర్యావరణ మిత్ర ఆధ్వర్యంలో పర్యావరణహిత కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. భవిష్యత్తులో పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధం, నీటి సంరక్షణ పర్యావరణ రహిత దీపావళి, హోలీ పండుగలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ విజయభాస్కరరావు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



## మెరిడియన్ లో ఘనంగా
# సంక్రాంతి సంబరాలు




### - ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన
### - గాలి పటాలు ఎగురవేసిన విద్యార్థులు

**సిద్దిపేట, జనవరి 10 :**





సంక్రాంతి పండుగను పురస్కరించుకుని స్థానిక మెరిడియన్ పాఠశాలలో శుక్రవారం ముందుగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని విద్యార్థులు అందమైన రంగవల్లులతో ప్రాంగణాన్ని అలంకరించారు. అబ్బాయిలు పాఠశాల మైదానంలో గాలి పటాలు ఎగురవేసి సంబురాలు నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కోడిపందాలు, గంగిరెద్దుల సెట్టింగులతో పాఠశాల వాతావరణం మొత్తం గ్రామీణ శోభను సంతరించుకుంది. కుండల తయారీ విధానానికి సంభందించిన కుమ్మరి చక్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. హరిదాసుల వేషదారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. సంక్రాంతి పండుగకు సంబంధించి నృత్యాలు చేసి అలరించారు. పిల్లలు, ఉపాధ్యాయులు భోగి మంటలు ఏర్పాటు చేసి, కోలాటం ఆడారు. ఉత్తమ రంగవల్లులు వేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు పండుగ యొక్క విశిష్టతను పిల్లలకు తెలిపారు. ప్రిన్సిపాల్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు సంస్కృతి సంప్రదాయాలు తెలియజేయాలనే దృక్పథంతో పాఠశాలలో పండుగలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు దేవేందర్ రెడ్డి రాజా వెంకట్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ రాజేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లి దండ్రులు, పాల్గొన్నారు.

## పుల్లూరులో వైభవంగా
# వైకుంఠ ఏకాదశి



### - ఉత్తర ద్వార దర్శనానికి పెద్దఎత్తున తరలి వచ్చిన భక్తులు
### - బండపై ఉత్సవ మూర్తుల ఊరేగింపు

**సిద్దిపేట, జనవరి 10** వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా సిద్దిపేట మండలం పుల్లూరు స్వయం భూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవం వైభవం గా జరిగింది. వైష్ణవ సంప్రదాయంతో నిర్వహించే దేవాలయాల్లో వైకుంఠ ఏకాదశి ఉత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీ గా వస్తున్నదన్నారు. ఉదయం నాలుగు గంటల నుంచే దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి కి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి మూల విరాట్టు కు పూజలు నిర్వహించి అందంగా అలంకరించారు. స్వయం భూ లక్ష్మీ నరసింహ స్వామి ని కూడా అందంగా అలంకరించారు. లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవ మూర్తులను శావ పై అందంగా అలంకరించారు. దేవాలయ వంశపారంపర్య అర్చకులు కలకుంట్ల రంగాచార్య, పొడిచేటి రామకృష్ణ, పొడిచేటి శ్రీనివాసా చారి, కలకుంట్ల వెంకట్, కలకుంట్ల నచికేత.. విజయ్ కుమార్ ల నేత్రుత్వంలో జరిగిన వైదిక కార్యక్రమాల్లో దేవాలయ కమిటీ చైర్మన్ పుల్లూరు కనకయ్య, కుమ్మరి రాములు, కుమ్మరి వెంకటి, మాజీ సర్పంచ్ గడ్డం తిరుపతి రెడ్డి, తొర్నల దుర్గారెడ్డి,ఉడుత మల్లేశ్ యాదవ్, సుధాకర్ ముదిరాజ్, కోడూరు శ్రీనివాస్, సందీప్, బాలరాజు, మురికి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. సిద్దిపేట నియోజకవర్గం లోని వివిధ గ్రామాల నుంచి పుల్లూరు గ్రామం నుండి పెద్ద సంఖ్య లో భారీ గా భక్తులు వచ్చి ఉత్తర ద్వారం గుండా వెళ్లి స్వామిని దర్శించుకున్నారు. వంశపారం పర్య అర్చకులు, దేవస్థాన కమిటీ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు.



## మృతుని కుటుంబానికి రాజేశ్వర్ రెడ్డి ఆర్థికసాయం



**నంగునూరు, జనవరి 10** మండలంలోని అప్పలయ్య చెరువు గ్రామానికి చెందిన గట్టు రవీందర్ ఇటీవల గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు రవీందర్ చిన్న వయస్సులో మృతి చెందడం చాలా బాధాకరమని, వారి కుటుంబానికి అండగా ఉంటానని హామినిచ్చారం అనంతరం ధైర్యం చెప్పి రూ.10 వేల ల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గట్టు శ్రీనివాస్, బాలమల్లు, కొండల్, భాస్కర్ రెడ్డి, సత్తయ్య, గణేశ్, మహేశ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

### - త్రీ టౌన్ పీఎస్ లో కేసు నమోదు

**సిద్దిపేట,జనవరి 10** రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శుక్రవారం జరిగింది. కోహెడ మండలం తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన బాలకిష్టయ్య (59), తన భార్య రేణుకతో కలిసి వారి స్వంత పని నిమిత్తం ఇద్దరు కలిసి హెూండా యాక్టివా మోటార్ సైకిల్ పై స్వగ్రామం నుండి సిద్దిపేట కలెక్టరేట్ కు వస్తుండగా ఉదయం అందాజ 10.30 గంటలకు కలెక్టరేట్ ముందర సిద్దిపేట-హైదరాబాద్ రాజీవ్ రహదారిపై వెనుకల నుండి అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ వచ్చిన లారీ డ్రైవర్ వ్యక్తిని ఢీకొట్టారు. వెనుక కూర్చున్న రేణుకకు స్వల్ప గాయలు అయినవి. మృతుని భార్య రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పరిశోధన చేస్తున్నామని తెలిపారు.

## గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ



**దుబ్బాక, జనవరి 10,:**
మా ఇంటి మహాలక్ష్మి శ్రీమంతం కానుక కార్యక్రమంలో భాగంగా కత్తి కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ దుబ్బాక మున్సిపాలిటీ 20వ వార్డుకి చెందిన రాయని లాస్య గర్భిణి స్త్రీకి చీరతో న్యూట్రిషన్ కిట్టును అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు ఈ న్యూట్రిషన్ కిట్లతో ఆరోగ్యంగా ఉండాలని అలాగే తల్లికి ప్రసవ సమయంలో బలంగా ఉండాలని తల్లి బిడ్డ క్షేమంగా ఆరోగ్యంగా ఉండాలని పండింటి బిడ్డ క్షేమంగా ప్రసవించాలని ఈ కార్యక్రమం ఒక గట్టి సంకల్పంతో చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డ్ కౌన్సిలర్ లోంక రాజవ్వ- లచ్చయ్య, సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి,కామోజీ అనురాధ,బింగి చంద్రకళ,లావణ్య పాల్గొన్నారు.

## ఐటీ హబ్ లో సంక్రాంతి వేడుకలు



**సిద్దిపేట, జనవరి 10 :** సిద్దిపేట ఐటీ హబ్ లోని ఇన్ టోన్ నెట్ వర్క్ కంపెనీ ఆధ్వర్యంలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పతంగులు ఎగురవేశారు. కార్యక్రమంలో హారిక, అఖిల, అనుష, సాక్షిత, సాత్విక, నిఖిత, అచ్యుత్, హిరాలాల్, శంకర్, చరణ్, శివ, వినయ్, సాయికిరణ్, సాయి కృష్ణ, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో రంగవల్లుల పోటీలు

### - విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ఎంఈఓ శ్రీనివాసరెడ్డి



**కొండపాక జనవరి 10** కొండపాక మండలం థమక్క పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రామచంద్రారెడ్డి రంగవల్లుల పోటీల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఇట్టి కార్యక్రమానికి మండల విద్యాధికారి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రంగవల్లులు తిలకించారు.అనంతరం అందమైన రంగవల్లులను వేసిన విద్యార్థులను ఎంపిక చేసి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు వారి నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలు ఉపయోగపడతాయన్నారు.దానితోపాటు తెలుగు పండుగలు సంప్రదాయ విలువలను విద్యార్థులకు చిన్న వయసు నాటి నుండి నేర్పించడం పట్ల ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.గ్రామపంచాయతీ పచ్చదనం పరిశుభ్రత ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి ,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు .

# మీ బిడ్డ బాగా చదువుతుందా

- మూడు నెలలు టీవీ, ఫోన్లకు దూరంగా ఉంచండి
- విందులు, సినిమాలకు వెళ్లనీయొద్దు
- నా స్వంత ఖర్చులతో స్నాక్స్ ఏర్పాటు చేస్తున్న
- పదిలో ఉత్తమ ప్రతిభ కనబర్చాలన్నదే నా తపన
- పదిలో అదే పంథాను కొనసాగించాలి
- మాజీ మంత్రి హరీశ్ రావు
- విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాధికారులతో టెలీ కాన్ఫరెన్స్





**సిద్దిపేట, జనవరి 10 :**

మార్చిలో జరిగే పదో తరగతి వార్షిక పరీక్షలకు తమ పిల్లలను ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివించాలని తల్లిదండ్రులకు మాజీ మంత్రి హరీశ్‌రావు సూచించారు. సిద్దిపేట నియోజకవర్గంలోని పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో హరీశ్‌రావు శుక్రవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "నేను రాసిన ఉత్తరం అందిందా.. మీ బిడ్డ బాగా చదువుతుందా" అని ఆరా తీశారు. పిల్లల్ని పొద్దుగాల్ల 5 గంటలకు లేపి చదివించాలని సూచించారు. పదో తరగతి మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు అని విద్యార్థుల తల్లిదండ్రులతో హరీశ్‌రావు తెలిపారు. మరి కొద్ది రోజుల్లోనే మీ పిల్లలు పదో తరగతి పరీక్షలు రాయబోతున్నారని.. వారి చదువులో ఇది అత్యంత కీలకమైన ఘట్టమని పేర్కొన్నారు. ఇది మంచి మార్కులతో గట్టెక్కితేనే ఉన్నత చదువుల దిశగా ముందడుగు వేసే అవకాశం ఉంటుందని చెప్పారు. లేదంటే మీరు ఇన్నాళ్లు పడిన కష్టానికి, మీ పిల్లల చదువుకు ఎలాంటి అర్థం ఉండదన్నారు. మీ పిల్లలు తమ చదువుల్లో విజయం సాధించాక మీరు ఇచ్చే అభినందన కన్నా మీ పిల్లలు పరీక్షలు రాసే ముందు మీరు తీసుకొనే ప్రత్యేక శ్రద్ధ ఎంతో ముఖ్యమని చెప్పారు.. అందుకే వార్షిక పరీక్షలు ముగిసేదాకా పిల్లలపై దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా పిల్లలను సెల్ ఫోన్లకు దూరంగా ఉంచాలన్నారు. విందులు, వినోదాలు, ఫంక్షన్లు, సినిమాలు, టీవీల జోలికి వెళ్లకుండా చూడాలని చెప్పారు. మీ ఇంటికి సంబంధించిన పనులను, వ్యవసాయ పనులు కూడా చెప్పవద్దని కోరారు. నూటికి నూరు శాతం పాసవుతున్నారని పేర్కొన్నారు. ప్రతిష్టాత్మకమైన బాసర ట్రిపుల్ ఐటీ విద్యాసంస్థలోనూ 169 మంది సిద్దిపేట నియోజకవర్గ విద్యార్థులు గత ఏడాది సీట్లు సాధించడం గర్వకారణమని అన్నారు. ఉచిత ఇంజనీరింగ్ విద్యతోపాటు మంచి ఉద్యోగాలను దక్కించుకుంటున్నారని తెలిపారు. మీ పిల్లలు మంచి మార్కులతో పాస్ కావాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు. తన వంతుగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులతో పాటు అల్పాహారం ఏర్పాటు చేస్తున్నానని హరీశ్‌రావు తెలిపారు.

**అదే పంథా కొనసాగించాలి...**

సిద్దిపేట నియోజకవర్గంలో పదవ తరగతి విద్యార్థుల ప్రిపరేషన్ పై జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారులు, ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్స్ లతో హరీశ్ రావు కాన్ఫరెన్స్ నిర్వహించారు. గతంలో మాదిరిగానే ఈ సారి కుడా అదే పంథాతో పది లో ఫస్ట్ నిలవాలన్నారు. ఐదు ఏళ్ల నుండి జిల్లా లో అగ్రస్థానం స్థానం లో నిలిచిందన్నారు. గత సంవత్సరం సిద్దిపేట నియోజకవర్గం 99శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రం లో ఆదర్శం గా నిలిచిందన్నారు. ప్రతి పది మందికి ఒక్క టీచర్ ఏర్పాటు చేయాలని, ఉపాధ్యాయులు విద్యార్థులను దత్తత తీసుకోవాలని అన్నారు. అదే స్ఫూర్తి, అదే పంథాతో ముందుకు వెళ్దామన్నారు. సిద్దిపేట నియోజకవర్గం మంచి ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలన్నారు.

# పండుగలు సంస్కృతిలో భాగం



- మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు
- కౌన్సిలర్ బ్రహ్మం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు
- చిన్నారులకు భోగి పండ్ల కార్యక్రమం
- విజేతలకు బహుమతుల ప్రదానం





**సిద్దిపేట, జనవరి 10 :**
పండుగలు సంస్కృతిలో ఒక భాగమని, సంక్రాంతి పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు అన్నారు. శుక్రవారం స్థానిక శారదా నికేతన్ పాఠశాలలో కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు, చిన్నారులకు భోగి పండ్ల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంజుల రాజనర్సు మాట్లాడుతూ రాబోయే తరాలకు ఆచార సంప్రదాయాలు అందించాలన్నారు. మహిళల కోసం ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించిన బ్రహ్మం కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతిగా 30 గ్రాముల వెండి కుంకుమ భరణి, రెండో బహుమతిగా 15 గ్రాముల వెండి కుంకుమ భరణి, పాల్గొన్న వారందరికీ కన్సోలేషన్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు గ్యాదరి రవి,సద్ది నాగరాజు రెడ్డి,నాయకం లక్ష్మణ్,రేణుక,శ్రీలత,కవిత, భాగ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# పండుగకు ఊరెళ్తున్నారా.. జాగ్రత్త!

- చోరీల నియంత్రణకు చర్యలు తీసుకుంటాం
- బంగారం, విలువైన వస్తువులను బ్యాంకు లాకార్లలో పెట్టుకోవడం ఉత్తమం
- సీపీ డా. అనురాధ



**సిద్దిపేట, జనవరి 10 :**

సంక్రాంతి పండుగకు ఊరేళ్లేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీపీ డా. అనురాధ సూచించారు. శుక్రవారం సంక్రాంతి పండుగకు ఊరేళ్లే వారికోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఊరేళ్ళే వారు ఇంట్లో విలువైన వస్తువులను, నగదు ఉంచొద్దని, బ్యాంక్ లాకర్లలో జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని అన్నారు. ఇంటి ముందు గదిలో లైట్ వేసి ఉంచాలని తెలిపారు. ఊరు వెళ్ళే ముందు స్థానికులకు, నమ్మకస్తులకు, పోలీసుస్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని కోరారు. పేపర్, మిల్క్‌బాయ్స్‌ను రావొద్దని చెప్పాలని అన్నారు. పోలీసుల సలహాలు, సూచనలు పాటించి దొంగతనాల నివారణకు కృషి చేయాలని అన్నారు. స్వీయ రక్షణకు సీసీ కెమెరాలను బిగించుకోవాలన్నారు. కాలనీలలో గుర్తుతెలియని వ్యక్తులు అనుమానస్పదంగా సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, డయల్ 100కు లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 కు సమాచారం ఇవ్వాలని సీపీ సూచించారు.

# ధైర్యంగా ఉండండి



- మాజీ మంత్రి హరీశ్ రావు
- ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి పరామర్శ

**సిద్దిపేట, జనవరి 10 :**



అధైర్యపడొద్దు.. ధైర్యంగా ఉండాలని మాజీ మంత్రి హరీశ్ రావు సూచించారు. హైదరాబాద్ రెనోవో ఆస్పత్రిలో గుండె శస్త్ర చికిత్స పొందుతున్న సిద్దన్నపేట మాజీ ఎంపీటీసీ బెదురు తిరుపతి, నిమ్స్ ఆస్పత్రిలో బ్రెయిన్ స్ట్రోక్ చికిత్స పొందుతున్న మెరుగు మహేశ్ తండ్రి మల్లేశంను శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఇరువురి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి డాక్టర్లను కోరారు. ధైర్యంగా ఉండాలని వారికి మనోధైర్యం కల్పించారు. తాను అన్ని విధాలా అండగా ఉంటానని హామీనిచ్చారు.

# ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాలకు వెలుగు ఫౌండేషన్ ప్రింటర్ అందజేత




**సిద్దిపేట, జనవరి 10** ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాలకు శుక్రవారం వెలుగు ఫౌండేషన్ సురేఖ ప్రభాకర్ ప్రింటర్ ని అందించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం పద్మావతి మాట్లాడుతూ వెలుగు ఫౌండేషన్ వారు సమాజంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రింటర్ చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, వెలుగు ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## కీ శే చంద్రగిరి కమల పేరిట సేవా కార్యక్రమాలు.. అన్నదాన కార్యక్రమాలు.. చీరల పంపిణీ





**కోరుట్ల , జనవరి 10:** కోరుట్ల పట్టణం బాట్రీ చౌక్ కు చెందిన చంద్రగిరి జగ్గయ్య అతని భార్య కమల ఇటీవల నెల కిందట తన భార్య అనారోగ్యంతో మృతి చెందడంతో, భౌతికంగా ఆమె మరణించినప్పటికీ, తను ఇతరుల గుండెల్లో శాశ్వతంగా నిలిచి ఉండాలన్న సదుద్దేశంతో, ఆమె పేరిట సేవా కార్యక్రమాలు చేపట్టాడు, సాతారం వృద్ధాశ్రమంలో న్యూ లైఫ్ హాస్పిటల్ డాక్టర్ రమేష్ చేతుల మీదుగా, మందుల పంపిణీ, చీరల పంపిణీ, పండ్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమం చేపట్టారు,

## 54 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చల్మెడ ఆనందరావు ఆసుపత్రి లోకరీంనగర్ లో విజయవంతం



**కోరుట్ల , జనవరి 10:**జగిత్యాల జిల్లా:కోరుట్ల మండల కేంద్రం నుండి కోరుట్ల ప్రెస్ క్లబ్ మరియు లయన్స్ క్లబ్ విజన్ కేర్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం నుండి 54 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చల్మెడ ఆనందరావు ఆసుపత్రి కరీంనగర్ లో విజయవంతమయ్యాని లయన్స్ క్లబ్ విజన్ కేర్ ఉపాధ్యక్షులు,నేత్రవైద్య నిపుణులు మరియు మా ఐ కేర్ నిర్వాహకులు లయన్ ముబీన్ తెలిపారు. వీరందరని కోరుట్లలో శుక్రవారం దింపామన్నారు.

ఉచిత రవాణా భోజన వసతులు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ స్టేట్ కౌన్సిల్ మెంబెర్ డా. అనూప్ రావు,నేత్రవైద్య నిపుణులు పూదరి దత్తా గౌడ్,డా. అనురాగ్ పవార్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్, మొహమ్మద్ అహ్మద్ పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 5,6న పాల్వంచ పట్టణంలో ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**జనవరి 10 :**స్థానిక పాల్వంచ పట్టణంలో ఎస్ఎఫ్ఐ ముఖ్యకా ర్యక ర్తల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమి టీ సభ్యులు రామ్ చరణ్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ భద్రాద్రికొత్తగూడెం జిల్లా 4వ మహాసభలు పాల్వంచ పట్టణంలో ఫిబ్రవరి 5,6 తేదీలలో నిర్వహించనునట్లు తెలిపారు. జిల్లాలో అన్ని మండలాల నుండి ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు ఈ మహాసభలకు హాజరవుతారన్నారు. ఎస్ఎఫ్ఐ భవిష్యత్తు ఉద్యమాలకు కావాల్సిన కార్యాచరణను ఈ మహాసభలలో తీసుకొనున్నట్లు తెలిపారు. నిరంతరం విద్యారంగా మరియు సామాజిక సమస్యలపై ఉద్యమిస్తూ దేశ సమైక్యత, సమగ్రతల కోసం కృషి చేస్తూ, విద్యారంగం కాషాయీకరణ, వ్యాపారీకరణ, కేంద్రీకరణ విధానాలకు వ్యతిరేకంగా, విద్యారంగంలో ప్రజాతంత్ర, లౌకిక భావాలు వ్యాప్తికై, విద్యా పరిరక్షణకై విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు నిరంతరం విద్యార్థుల మధ్య ఉండి పోరాడేటువంటి సంఘం ఎస్ఎఫ్ఐ అన్నారు. జిల్లాలో విద్యార్థుల సమస్యలపై 15 రోజులు పాటు 1250 కిలోమీటర్లు సైకిల్ యాత్ర, కలెక్టరేట్ ముట్టడిలు,

ఐటిడిఏ ముట్టడిలు నిర్వహిస్తూ, విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రతి సంవత్సరం పదో తరగతి టాలెంట్ టెస్ట్, మోడల్ ఎంసెట్ వంటి పరీక్షలు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు విద్యావేత్తలు,మేధావులు, విద్యార్థి ఉద్యమ పోరాటాలకు సూచనలు, సలహాలు ఉద్యమాల నిర్వహణకు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్, జానకి రామ్, లక్ష్మీనారాయణ, కార్తీక్, సురేష్, సుమంత్, వివేకానందతదితరులు పాల్గొన్నారువిప్లవభినందనలతోలిఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులురామ్ చరణ్ 9573375531

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల , జనవరి 10:** పవిత్ర ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని పురాతన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు కుటుంబ సమేతంగాఈరోజు ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అర్చకులు జువ్వాడి కృష్ణారావు దంపతులకు వేద ఆశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావ్ తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ వార్డ్ కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం పుప్పాల ఉమాదేవి ప్రభాకర్ వాసం అజయ్ మచ్చ కవిత నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మిదేవిపల్లి మండలంలోని కొమరంభీమ్ భవన్ లో

**ఆదివాసీ ఉద్యోగుల సాంస్కృతిక మరియు సంక్షేమ సంఘం క్యాలెండర్ మరియు డైరీలను పూణె శ్రీనివాస్ ఆవిష్కరించారు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**జనవరి 10 :**లక్ష్మీదేవి పల్లి ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వర్స. లక్ష్మణ్, పొలెబోయిన. వెంకటేశ్వర్లు, ముడిగ. ఎర్రయ్య, తొలెం. వెంకటేశ్వర్లు, మలకం. సాములు, పూణె. సమ్మయ్య, చింత. బుచ్చి రాములు, జజ్జర. లింగేశ్వరావు, కట్టం. వీరేష్, పెండకట్ల. రామనాధం, కోరెం. వేణుకు మా ర్, బొల్లి. పాపారావు, పెండకట్ల. ప్రసాద్, మేకల. ఉపేందర్, తాటి. తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జగిత్యాల నగర శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం




**కోరుట్ల , జనవరి 10:**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జగిత్యాల నగర శాఖ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా డ్రగ్ అవేర్నెస్ సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ ఎస్ ఎస్ జిల్లా సహకార్యవాహ గుండు సాయి మధుకర్ ఎబివిపి జిల్లా కన్వీనర్ మడవేణి సునీల్ గారు , ఆర్ కే డి సి చైర్మన్ రామకృష్ణ , కళాశాల ప్రిన్సిపాల్ మునీందర్ జోనల్ ఇంచార్జ్ నిఖిల్ పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.

## కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కూనంనేనికి పాలాభిషేకం చేసిన

**సిపిఐ యువజన సంఘం( ఏఐవైఎఫ్) జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల భూపేష్ ,జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె. ఖయ్యూం**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**జనవరి 10 :**కొత్తగూడెం మున్సిపాలిటీని కార్పొరేషన్ గా ఏర్పాటుకు కృషి చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మె ల్యే కూనంనేని సాంబశివరావు కి అభినందన సభ మరియు కృతజ్ఞతలు తెలియజేస్తూ పాలాభిషేకం చేసిన అఖిల భారత యువజన సమాఖ్య( సిపిఐ) జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల భూపేష్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె ఖయ్యూం. ఈ కార్యక్రమంలో సిపిఐ యువజన సంఘం జిల్లా నాయకులు మజ్జిగ రణధీర్, రసూల్, నారాజు, అజీమ్, వెంకట్, సోహెల్, శివ, గిరిప్రసాద్, హేమంత్, సతీష్,

## నేడు విద్యుత్ కు అంతరాయం

**హుజూరాబాద్, జనవరి 10:**హుజూరాబాద్ మండలంలోని తేదీ 11-01-2025 శనివారం రోజున హుజూరాబాద్ సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమ్మత్తుల సందర్భంగా మధ్యాహ్నం ఒంటిగంట నుండి రెండు గంటల 30 నిమిషాల వరకు విద్యుత్తు సరఫరా నిలిపి వేయబడుననీ కావున హుజూరాబాద్ పట్టణం మొత్తం అలాగే బోర్నపల్లి, కొత్తపల్లి, తుమ్మనపల్లి ప్రజలు సహకరించగలరని విద్యుత్ శాఖ హుజూరాబాద్ టౌన్ ఏఇ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## జగన్నాధపురం యాక్సిడెంట్ బాధితులను పరామర్శించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



**భద్రాద్రి కొత్తగూడెం జిలా**
**జనవరి 10 :**పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో శుక్రవారం కారు, ఆటో ఢీకొనగా ఐదుగురు వ్యక్తులకు గాయా ల య్యాయి. క్షతగాత్రులను పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పరామర్శించారు. ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ సోమరాజుదొర తో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని కొత్వాలకోరారు. క్షతగాత్రుల బంధువులకు దైర్యం చెప్పారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, గంధం నరసింహారావు, దారా చిరంజీవి, మాలోత్ కోటి నాయక్, కొండం పుల్లయ్య, కుమార్, జగన్నాధపురం గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో జిల్లాలో లస్కర్ పోస్టులు స్థానిక నిరుద్యోగ ఆదివాసులకు కేటాయించాలి.జేపిసి. చైర్మన్ పాయం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**జనవరి 10 :**భద్రాచలం శుక్రవారం నాడు ఐటీడీఏ ఆవరణలో ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ పాయం సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యధికంగా గిరిజనులు మరియు ఆదివాసులు సన్న చిన్న కారు పేద ఆయకట్టు రైతులు వ్యవసాయం సాగుచే స్తున్నారని ప్రభుత్వ చెరువులు గాని ప్రవేట్ చెరువులు ప్రాజెక్ట్ కెనాల కాలువలు పరిధిలో ఉన్నటువంటి ఆయకట్టు రైతు భూములకు నీరు సరఫరా చేయుటకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ నుండి ఈ మధ్యకాలంలో ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్ విడుదల చేశారని అందులో ముఖ్యంగా భద్రాచలం పినపాక అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యేలు శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు కొత్తగూడెం జిల్లాలో ఉన్నటువంటి గిరిజన రైతులకు మరియు ఈ ప్రాంతమ్ ఏజెన్సీ ప్రాంతం అయినందున నిరుద్యోగ ఆదివాసీ యువకులకు ముందుగా అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు ఈయొక్క కార్యక్రమంలో ఆదివాసి లాయర్స్ ఫోరం చీమల నరసింహారావు కోర్స కృష్ణార్జునరావ్ కోర్స నరేష్ ఇ ర్ప ప్రకాష్ వజ్జ నరసింహారావు పూనెం వరప్రసాద్ కాక సురేష్ తదితరులు పాల్గొన్నారు

## స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు విద్యార్థునులు వేసే రంగవల్లుల ముగ్గులు ఎంతగానో అలరించాయి

**జి. భాస్కరరావు కరస్పాండెంట్ ఆధ్వర్యంలో**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**జనవరి 10 :**పాల్వంచ మార్కెట్ ఏరియా లో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో శుక్రవారం నాడు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు, బొమ్మల కొలువు, భోగి పండ్లు కార్యక్రమాలను సాంప్రదాయ పద్ధతిలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి కరస్పాండెంట్ జి భాస్కరరావు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో సాంప్రదాయ పద్ధతిలో జరుపుకునే ముఖ్యమైన పండుగ సంక్రాంతి అని పేర్కొన్నారు. అన్ని పండుగలు తిధి ఆధారముగా జరుపుకుంటామని, సంక్రాంతి పండుగను మాత్రం కాల గమనం ఆధారంగా జరుపుకుంటామని తెలియజేసినారు. సంక్రాంతి సూర్యునికి ప్రీతి పాత్రమైన పండుగని,అందుకనే సూర్యుని రంగు,రూపం పోలిన భోగిపండ్ల లో నాణెములు, అక్షింతలు, బంతి చేమంతి పూలరెమ్మలు కలిపి చిన్నపిల్లలపై పోస్తారని దీనివల్ల సూర్య భగవానుని ఆశీర్వాదం పిల్లలపై ఉండి ఆరోగ్యంగా ఉంటారనే విశ్వాసం ఉందని పేర్కొన్నారు. గంగిరెద్దు ఆటలు, హరిదాసు కీర్తనలు,ముత్యాల ముగ్గులు ఈ పండుగ ప్రత్యేకత లని తెలియజేసినారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రంగవల్లుల కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలచినది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి శ్రీనివాసరెడ్డి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. జి భాస్కరరావు,కరస్పాండెంట్,స్టార్ చిల్డ్రన్ హైస్కూల్,పాల్వంచ 9866806532

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**కె. జనార్ధన్ ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో**








**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**జనవరి 10 :**స్థానిక లక్ష్మీదేవి పల్లి మండలం లక్ష్మీదేవి పల్లి లో శుక్రవారం నాడు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు, బొమ్మల కొలువు, భోగి పండ్లు కార్యక్రమాలను సాంప్రదాయ పద్ధతిలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి కె. జనార్ధన్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో సాంప్రదాయ పద్ధతిలో జరుపుకునే ముఖ్యమైన పండుగ సంక్రాంతి అని పేర్కొన్నారు. అన్ని పండుగలు తిధి ఆధారముగా జరుపుకుంటామని, సంక్రాంతి పండుగను మాత్రం కాల గమనం ఆధారంగా జరుపుకుంటామని తెలియజేసినారు. సంక్రాంతి సూర్యునికి ప్రీతి పావిత్రమైన పండుగని,అందుకనే సూర్యుని రంగు,రూపం పోలిన భోగిపండ్ల లో నాణెములు, అక్షింతలు, బంతి చేమంతి పూలరెమ్మలు కలిపి చిన్నపిల్లలపై పోస్తారని దీనివల్ల సూర్య భగవానుని ఆశీర్వాదం పిల్లలపై ఉండి ఆరోగ్యంగా ఉంటారనే విశ్వాసం ఉందని పేర్కొన్నారు. గంగిరెద్దు ఆటలు, హరిదాసు కీర్తనలు,ముత్యాల ముగ్గులు ఈ పండుగ ప్రత్యేకత లని తెలియజేసినారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రంగవల్లుల కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలచినది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె జనార్ధన్ ఉపాధ్యాయులు టీచర్లు తల్లిదండ్రులు మరియు విద్యార్థులు విద్యార్థునులు చిన్నారులు పాల్గొన్నారు

## రోజూ ఒక కప్పు ద్రాక్ష పండ్లను తింటే ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా..?

మనకు ఏడాది పొడవునా అందుబాటులో ఉండే పండ్లలో ద్రాక్ష పండ్లు కూడా ఒకటి. చలికాలంలో ఇవి మనకు విరివిగా లభిస్తుంటాయి. ముఖ్యంగా ఆకుపచ్చ, నలుపు రంగుల్లో ఉండే ద్రాక్షలను చాలా మంది తింటుంటారు. అలాగే ఎరుపు రంగులో ఉండే ద్రాక్ష కూడా మనకు లభిస్తుంది. అయితే ద్రాక్ష పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. ద్రాక్ష పండ్లలో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా అనేక యాంటీ ఆక్సిడెంట్లు, మినరల్స్ ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాలు రాకుండా చూస్తాయి. వ్యాధుల నుంచి రక్షణ అందిస్తాయి. కనుక ద్రాక్ష పండ్లను రోజూ తినాలని వైద్య నిపుణులు చెబుతున్నారు.గుండె పనితీరుకు..దాక్ష పండ్లలో పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి. అలాగే కాటెకిన్స్, యాంథోసయనిన్స్ కూడా ఉంటాయి. ఇవన్నీ యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. కనుక ద్రాక్ష పండ్లను తింటే ఇవి మనకు లభిస్తాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. కణాలను డ్యామేజ్ అవకుండా రక్షిస్తాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ పండ్లను తింటే పొటాషియం అధికంగా లభిస్తుంది.



ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది. హైబీపీ ఉన్నవారికి ద్రాక్ష పండ్లు ఎంతగానో మేలు చేస్తాయి. ఇవి కండరాల పనితీరును సరిచేస్తాయి. దీంతో శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గిపోతాయి.షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి..ద్రాక్ష పండ్లలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్, షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. ద్రాక్ష పండ్లలో విటమిన్ కె కూడా అధికంగానే ఉంటుంది. ఇది గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డకట్టేలా చేస్తుంది.

# ఆరోపణలు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా : ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**యాదాద్రి,జనవరి 10 :** తనపై మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత చేసిన ఆరోపణలు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సవాల్ చేశారు. నిరూపించకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటావా.? అని ప్రతి సవాల్ విసిరారు. యాదాద్రి జిల్లాలో బీర్ల అయిలయ్య పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో బీర్ల అయిలయ్య మాట్లాడుతూ... గొంగిడి సునీత మతి స్థిమితం కోల్పోయి ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. బీర్ల అయిలయ్య బదులు నీళ్ల అయిలయ్య అని ఆలేరు ప్రజలు తన పేరు మార్చారని అన్నారు. కొలనుపాక ల్యాండ్ ఇష్యూతో తనకు సంబంధం లేదని అన్నారు. తన బినామీలు ఎవరో నిరూపించాలని సవాల్ విసిరారు. 150 డాక్యుమెంట్లలో తన అనుచరుల పేర్లలో ఒక్కటి ఉన్నా రాజీనామా చేస్తానని అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ తప్పు చేసిండు కాబట్టే ప్రశ్నించానని అన్నారు. బీసీ ఎమ్మెల్యేను కాబట్టే ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. దమ్ముంటే పది రోజుల్లో నిరూపించాలి....బహిరంగ చర్చకు రావాలని అన్నారు. ఎర్రగడ్డకు వెళ్లి చూపించుకో.. రెఫర్ చేస్తానని బీర్ల అయిలయ్య విమర్శించారు.

# సెంట్ మేరీ గీతాంజలి స్కూల్ విద్యార్థిని హర్షిత కుంగ్ ఫు స్పైరింగ్ విభాగంలో ప్రథమ బహుమతి గోల్డ్ మెడల్ కైవసం

### స్కూల్ ప్రిన్సిపాల్ జగదీష్, కరస్పాండెంట్ రాజన్ అబ్రహం చేతుల మీదుగా మెడల్, సర్టిఫికెట్ అందజేత



**షాద్ నగర్ జనవరి 10:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్: షాద్ నగర్ పట్టణం లోని కుంట్ల రామ్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ మాస్టర్ సాయినాథ్ అధ్వర్యంలో జరిగిన 38 వ ఆల్ ఇండియా లెవల్ ఓపెన్ కరాటే, కుంగ్ ఫు ఛాంపియన్ షిప్ 2025 టోర్నమెంట్ లో షాద్ నగర్ పట్టణానికి చెందిన న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్స్ బాలరాజ్, అహ్మద్ ఖాన్( బ్రూస్ లీ ) అధ్వర్యంలో సెంట్ మేరీ గీతాంజలి స్కూల్ విద్యార్థిని హర్షిత స్పైరింగ్ విభాగంలో అద్భుతమైన ప్రదర్శన కనబర్చి గోల్డ్ మెడల్, సర్టిఫికెట్ కైవసం చేసుకుంది. స్కూల్ కరస్పాండెంట్ రాజన్ అబ్రహం విద్యార్థిని శాలువాతో ఘనంగా సన్మానించి సర్టిఫికెట్,గోల్డ్ మెడల్ అందజేశారు . ఈ సందర్బంగా బాలరాజ్ మాస్టర్ మాట్లాడుతూ ఈ రోజుల్లో అమ్మాయిలు, చిన్నపిల్లలు దృడంగా తయారు కావాలంటే కుంగ్ ఫు, కరాటే నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు కిరణ్, ఇంద్ర, స్కూలు ఉపాధ్యాయులు మాణిక్యం పిటి, నరేష్,విదార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సలాం కబీర్ భాయ్ ప్రజా సేవలో ఎప్పుడు ముందుండాలి

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రభుత్వ కళాశాల లో క్రీడాసామాగ్రి అందజేత



**షాద్ నగర్ జనవరి10:**ప్రజాసేవ కు మంచి హృదయం ఉండాలి. స్పందించే గుణం ఉండాలి. అలాంటి మంచి గుణం, స్పందించే తత్వం షాద్ నగర్ క్రికెట్ క్లబ్ ప్రధాన అధ్యక్షులు, కాంగ్రెస్ యువనేత, షాద్ నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కబీర్ భాయ్ సొంతం.క్రీడాకారులను ప్రోత్సహించడం లో ఎప్పుడు ముందుండే కబీర్ అహ్మద్ వారిని ప్రోత్సహించి ముందుకు సాగుతూ క్రీడాకారులకు కావాల్సిన సామాగ్రి అందజేస్తూ తన దానగుణం తో మన్ననలు పొందుతూ ముందుకు సాగుతున్నారు.
ఈ సందర్బంగా షాద్ నగర్ లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రతిష్టత్మాకంగా చేపడుతున్న నూతన కళాశాల భవనం కు తనవంతు సాయంగా కళాశాల విద్యార్థులకు క్రీడాసామాగ్రి అందజేశారు. క్రికెట్ కిట్స్, క్యారం బోర్డ్స్, చెస్ బోర్డ్స్, రింగ్ బాల్స్, షటిల్ బ్యాట్స్,తదితర సామాగ్రి తన సొంత ఖర్చులతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో కళాశాల విద్యార్థులకు అందజేశారు. ఇంతకుముందు కూడ కళాశాల కొరకు 100 కుర్చీలు తనవంతు సాయం గా అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎల్లప్పుడూ క్రీడాకారులను ప్రోత్సహస్తున్న కబీర్ అహ్మద్ ను అభినందించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, చెంది తిరుపతి రెడ్డి,బస్వం అప్ప, పురుషోత్తం రెడ్డి,భార్గవ్ రెడ్డి,వీర్లపల్లి అన్వార్,తంగళ్లపల్లి శంకర్,చిన్న తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో ఆవరణలో సంక్రాంతి పండుగ సంబరాలు

### పాఠశాల ఆవరణలో సంక్రాంతి ముగ్గుల మాయం



**షాద్ నగర్ జనవరి10:**రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల భాగ్యనగర్ కాలనీ షాద్ నగర్ నందు పాఠశాల ఆవరణలో విద్యార్థులు అందరూ సంక్రాంతి సంబరాలు ఎంతో ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు అందరూ పాఠశాల ప్రాంగణంలో ఎంతో అందమైన రంగు రంగుల రంగవల్లికలను ఎంతో చాకచక్యంగా నైపుణ్యంతో ఓర్పుతో చక్కగా ప్రదర్శించారు. పాఠశాల ప్రిన్సిపల్ రఫత్ సుల్తానా పండగ ప్రాముఖ్యతను దాని వెనుక ఉన్న కథను పిల్లలందరికీ వివరించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే రోజును మకర సంక్రాంతి అంటారు అని తెలియ పరచారు.రాళ్ళూ రప్పలూ లేకుండా ఒక పద్ధతిలో అలకబడిన నేల, మేఘాలు లేని ఆకాశానికి సంకేతం. ఒక పద్ధతిలో పెట్టబడు చుక్కలు రాత్రి వేళ కనిపించే నక్షత్రాలకు సంకేతం. చుక్కలచుట్టూ తిరుగుతూ చుక్కలను గళ్ళలో ఇమిడ్చే ముగ్గు ఖగోళంలో ఎప్పుడికప్పుడు కనిపించే మార్పులకు సంకేతం. ఎంత పెద్దదైనా చిన్నదైనా ముగ్గు మధ్య గడిలో పెట్టే చుక్క సూర్య స్థానానికి సంకేతం. ఇంకొక దృక్పథంలో గీతలు స్థితశక్తికి,చుక్కలు గతిశక్తి కు సంకేతాలని వివరించారు. మరియు ఈ పండగ మూడు రోజుల్లో జరుపుకొనే పండగ అని తెలియ పరిచారు. ఇట్టి పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఇందులో పాఠశాల ఉపాధ్యాయులు బృందం విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**మద్దూరు, (జనవరి 10) :** మద్దూరు పట్టణ కేంద్రంలోని గీతాంజలి హై స్కూల్ లో శుక్రవారం స్వయంపరిపాలన దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. పాఠశాల ప్రధా నోపాధ్యాయులుగా భాస్కర్, విద్యాశాఖ మంత్రిగా వి వైష్ణవి,కలెక్టర్ గా మరియా అంజూమ్, జిల్లా విద్యాశాఖ అధికారిగా శిల్ప, ఎంఈఓ గా అక్షర గంగ అను విద్యార్థలు విధులు నిర్వహించారని పాఠశాల ప్రిన్సిపాల్ కే విజయ్ కుమార్ తెలిపారు. అలాగే మకర సంక్రాతి పండుగను పురస్కరించుకొని విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ వెంకటయ్య, వైస్ ప్రిన్సిపాల్ కె మహేష్ పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాత శిశు మరణాల నియంత్రణకు ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్



**మంచిర్యాల** -జిల్లాలో మాత శిశు మరణాల నియంత్రణపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అర్మాన్ సంస్థ చే ఆరోగ్య కార్యకర్తలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి అర్మాన్ సంస్థకు చెందిన డాక్టర్ సౌజన్య, డాక్టర్ అనిల్, ప్రశాంత్ కుమార్, భాస్కర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ మాట్లాడుతూ, జిల్లాలో మాత శిశు మరణాల నియంత్రణపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గర్భం దాల్చిన మహిళలు సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో వివరాలు నమోదు చేసుకుని, సమయానుసారంగా వైద్య పరీక్షలు నిర్వహించుకుని, అవసరమైన మందులు, పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. తల్లులను శక్తివంతం చేయడానికి, ఆరోగ్యవంతమైన పిల్లల ఎదుగుదలకు, మాత శిశు మరణాలు తగ్గించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అధిక ప్రమాద గర్భాలను నివారించడానికి, జ్ఞానము, నైపుణ్యాలను మెరుగుపరిచి, తల్లి, బిడ్డల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, మరణాల నివారణకు కృషి చేయాలని సూచించారు. రక్తహీనత, అధిక రక్తపోటు, ప్రసవ పూర్వ రక్త శ్రావణం, మధుమేహం, మూర్ఛ, సి సెక్షన్ చరిత్ర, కామెర్లు, గుండె జబ్బుతో గర్భధారణ, గర్భధారణలో ఊపిరి సరిగా అందకపోవడం, క్షయ, జ్వరము, పిండం ఎదుగుదల పరిమితి 20 వారాల ముందు రక్తస్రావం అవడం, నెలలు నిండకుండా ప్రసవం, గర్భధారణ సమయంలో హెచ్ఐవి, మానసిక ఆరోగ్యం, గర్భధారణ సమయంలో బరువు పెరగడం మొదలైన వాటిపై శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణ కొరకు యూనిసెఫ్, అర్మాన్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా శిక్షణ కరదీపికలను అందించడం జరిగిందన్నారు. వైద్యాధికారులు, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి, జిల్లాలో మాత శిశు మరణాలను నియంత్రించే దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ కృపాబాయి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఎస్ అనిత, డాక్టర్ సీతారామరాజు, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ అనిల్, మాస్ మీడియా అధికారి బక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తరద్వార దర్శనం చేస్తే పుణ్య ఫలం లభిస్తుంది వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు తో ఉత్తర ద్వార దర్శనంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### హిందూ సనాతన ధర్మం ప్రకారం వైకుంఠ ఏకాదశి ఒక ప్రత్యేకత షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్, జనవరి10 :**ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే పుణ్యఫలం లభిస్తుం దని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం వైకుంఠ ఏకాదశిని పురస్కరి ంచుకొని పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు తో కలిసి ఉత్తర ద్వార దర్శనాన్ని చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.... హిందూ సనాతన ధర్మం ప్రకారం వైకుంఠ ఏకాదశి ఒక ప్రత్యేకత ఉందని అన్నారు. వైకుంఠ ఏకాదశి రోజున సూర్య భగవానుడు ఉత్తర దిగ్భాగంలో ప్రయాణం చేస్తూంటారని అన్నారు. ఈ రోజున మనం ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నట్లయితే తప్పకుండా కైవల్యం లభిస్తుందని అన్నారు. ఆ శ్రీమన్నారాయణ మూర్తి అనుగ్రహంతో పాటు భవ బంధనాలన్నీ కూడా తొలగిపోయి మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. వైకుంఠ ఏకాదశి రోజు ముప్పది మూడు కోట్ల దేవతలతో ఆ స్వామి మనకు దర్శనమిస్తారని అన్నారు. కాబట్టి ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే తప్పకుండా కోరిన కోరికలు నేరవేరుతాయి అన్నారు. ఆ స్వామివారి చల్లని చూపులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. స్వామి వారిని దర్శించుకున్న వారిలో నాయకులు కొంకళ్ళ చెన్నయ్య, చెంది తిరుపతి రెడ్డి, చల్లా శ్రీకాంత్ రెడ్డి, అగ్గనూరి బస్వం అప్ప, తుపాకుల శేఖర్, నెహ్రూ నాయక్, రాయికల్ శ్రీనివాస్, మాధవులు, అంజి యాదవ్, బచ్చలి నరేష్, మాణిక్యం, లింగారెడ్డి గూడ అశోక్, నందిగామ శేఖర్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు బహుమతులు అందజేత



**:-తొర్రూరు :**నెహ్రూ యువ కేంద్రం వరంగల్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లాక్ స్థాయి క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమ తులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ చేతులమీదుగా బహుమతులను అం దజేశారు. బాలికల కబడ్డీ విభా గంలో మొదటి బహుమతి హరిపిరాల గ్రామ బాలికలు, ద్వితీయ బహుమతి జిల్లా పరిషత్ పాఠశాల బాలికలు, బాలికల బ్యాట్మెంటన్ విభాగంలో మొదటి బహుమతి ఈ. స్ఫూర్తి కంటయపాలెం, ద్వితీయ బహుమతి ఏ. ఐశ్వర్య హరిపిరాల, 200 మీటర్స్ రన్నింగ్ విభాగంలో మొదటి బహుమతి ఎస్డి అసిఫా జిల్లా పరిషత్ హరిపిరాల, ద్వితీయ బహుమతి జె.నిఖిత జిల్లా పరిషత్ తొర్రూర్, బాలుర వాలీబాల్ విభాగంలో తొర్రూర్ హై స్కూల్ విద్యార్థులు మొదటి బహుమతి గెలుచుకున్నారు.
ద్వితీయ బహుమతి కంటయపాలెం పాఠశాల విద్యార్థులు, బ్యాట్మెంటన్ విభాగంలో మొదటి బహుమతి వివేక్, ద్వితీయ బహుమతి సాయి ప్రకాష్,రన్నింగ్ విభాగంలో మొదటి బహుమతి ఎ.నీలేష్ జడ్.పి.హెచ్.ఎస్ కంటేపాలెం, ద్వితీయ బహుమతి ఎం సాయి కృష్ణ జడ్పీహెచ్ఎస్ తొర్రూర్ లు బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఈటిలు, నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్, యూత్ ప్రధాన కార్యదర్శి లునావత్ అఖిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ ఫెస్టివల్ లో తొర్రూరు విద్యార్థుల ప్రతిభ



**తొర్రూరు :**కాకతీయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో తాజాగా హనుమకొండలో వాగ్దేవి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన యూత్ ఫెస్ట్ కార్యక్రమంలో తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. సాంస్కృతిక పోటీలు, ముగ్గుల పోటీలు, క్విజ్, పేపర్ ప్రజెంటేషన్ తదితర పోటీల్లో తొర్రూరు విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు. రంగోలి పోటీలో దీక్షిత ప్రథమ బహుమతి సాధించింది. నృత్య ప్రదర్శనలో అమ్ములు ప్రత్యేక బహుమతి సాధించింది.వాలంటీర్ గా సేవలందించిన లావణ్యను నిర్వాహకులు అభినందించి బహుమతులు అందజేశారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులను ప్రిన్సిపాల్ అరుణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణ,అధ్యాపకులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.విద్యార్థులు యువజనోత్సవాల్లో పాల్గొనడం ద్వారా వారిలో దాగివున్న ప్రతిభ నైపుణ్యాలు బయటికి వస్తాయని తెలిపారు. విద్యతో పాటు ఇతర నైపుణ్యాలపై దృష్టి సారించాలని కోరారు. విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సువర్ణ, ఉప్పలయ్య, అన్నపూర్ణ, మల్లయ్య, నరసయ్య , అ నిత, శివరామకృష్ణ , రామ్ బ్రహ్మాచారి ,రాజేష్ , రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ యుపిఎస్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం వికలాంగుల కాలనీ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు బొమ్మల కొలువు కైట్స్ పండుగ కార్యక్రమాలను సాంప్రదాయ పద్ధతిలో జరుపుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.రామకృష్ణ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో సాంప్రదాయ పద్ధతిలో జరుపుకునే ముఖ్యమైన పండుగ సంక్రాంతి అని పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ పిల్లలందరికి పెద్దలకి చాలా ప్రత్యేకమైన పండుగ హిందువుల పండుగలలో సంక్రాంతి మాత్రమే సౌరగమనాన్ని అనుసరించి వస్తుందని పేర్కొన్నారు. గ్రెగోరియను కాలెండరు కూడా సౌరమానాన్ని అనుసరిస్తుంది కనుక సంక్రాంతి ప్రతీ సంవత్సరం ఒకే తేదీన వస్తుందని మిగిలిన పండుగలన్నీ భారతీయ సాంప్రదాయం ప్రకారం చాంద్రమానాన్ని అనుసరించి వస్తాయని కాబట్టి గ్రెగోరియను కాలెండరు ప్రకారం ఏటికేడాది వేరువేరు రోజుల్లో వస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వై.రామకృష్ణ, ఉపాధ్యాయులు అరుణ, కాళి, చిరంజీవి, నరసింహారావు, సువర్చల, విజయ లక్ష్మి, సునీత, రఘురాం పాల్గొన్నారు.

# సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూత అవసరం



**:-తొర్రూరు :**సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూత అవసరమని ఎరుకల సంఘం మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నడిగడ్డ శైలజ అన్నా రు.శివయాద్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక సేవకురాలు నడిగడ్డ శైలజ జన్మదిన వేడుకల్లో భాగంగా డివిజన్ కేంద్రంలోని నితిన్ భవన్ లో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ.సమాజాన్ని సన్మార్గంలో నడప డంలో స్వచ్ఛంద సంస్థల కృషి ఎనలేనిదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌక ర్యాల కల్పన, విద్యార్థుల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు పాటుపడటం ప్రశం సనీయ మన్నారు. శివ యాద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు సమాజ పురోగతికి దోహదపడతాయన్నారు. తొర్రూరు వాసి నడిగడ్డ యాదగిరి సామాజిక, కళారంగాల్లో విశేష కృషి చేశారని, ఆయన ఆశయ సాధనకు అంకితమవ్వాలని సూచించారు.అనంతరం గేమ్ చేంజర్ సినిమా విడుదల సందర్భంగా పట్టణంలోని ఏషియన్ రామకృష్ణ థియేటర్ లో సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షుడు జలకం శ్రీనివాస్, మెగా పవర్ యువసేన గౌరవాధ్యక్షులు చాంద్ పాషా, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ డివిజన్ అధ్యక్షుడు పస్తం లక్ష్మణ్, టీపీ వైఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దుగ్యాల స్వామి, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఫ్యాన్స్ డివిజన్ అధ్యక్షుడు పల్లెర్ల రమేష్,మెగా పవర్ యువసేన ప్రతినిధులు కొండ్లె ఉమేష్, జక్కుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్న సన్నిధిలో మంత్రి గొట్టిపాటి రవికుమార్



**శ్రీశైలం:**శ్రీశైల శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను ఏపీ ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డిలు దర్శించుకున్నారు. శుక్రవారం ఆలయ ప్రధాన గోపురం వద్దకు చేరుకున్న వారికి ఆలయ ఈవో పలికారు.

## టీటీడీ, ప్రభుత్వ వైఫల్యంతోనే తొక్కిసలాట : భూమన కరుణాకర్‌రెడ్డి

**తిరుపతి, జనవరి 10:** తొక్కిసలాట ఘటనకు టీటీడీ, ప్రభుత్వ వైఫల్యమే కారణమని వైసీపీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఆరోపించారు. ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ నెలరోజులుగా వైకుంఠ ఏకాదశి పేరుతో సమీక్షలు నిర్వహించారే తప్పా ఆచరణలో తగిన ఏర్పాట్లు చేయలేదని విమర్శించారు. టీటీడీలో పనిచేసే వారు తక్కువయ్యారని పర్యవేక్షించేవారు ఎక్కువ అయ్యారని అన్నారు. దర్శనాలకు సంబంధించిన అంశం పూర్తిగా తిరుమల అడిషనల్ ఈవో వెంకన్నకు సంబంధించిందని ఆయనకు చంద్రబాబు సేవ తప్ప భక్తుల సేవ కనబడటంలేదని విమర్శించారు.

## చదువుతోపాటు సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన ఉండాలి : పురందేశ్వరి

**పశ్చిమగోదావరి, జనవరి 10** చదువుతోపాటు విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కల్పించాలని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. నర్సాపురం వైఎన్ కళాశాల డైమండ్ జూబ్లీ వేడుకలు శుక్రవారం జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పురందరేశ్వరి హాజరయ్యారు. కళాశాల ప్రాంగణంలో సరస్వతి దేవి విగ్రహం ఆవిష్కరణ గావించారు. భోగి మంటలు వెలిగించి విద్యార్థులతో సంక్రాంతి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పురందరేశ్వరి మాట్లాడుతూ.. విద్యార్థులకు సమగ్రమంతమైన, వికాసవంతమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు, అధ్యాపకులు కృషి

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# గుండె పోటుతో ఫీల్డ్ అసిస్టెంట్ మృతి



**వికారాబాద్ జనవరి 10 :** పరిగి మండల పరిధి లోని ఇబ్రహీంపూర్ గ్రామంలో విషాదం నెలకొంది.గ్రామానికి చెందిన బూరుగు బాబయ్య,గత 15 సంవత్సరాలుగా గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు.అకస్మాత్తుగా గురువారం రాత్రి ఛాతిలో నొప్పి వస్తుందంటూ కుటుంబ సభ్యులకు చెప్పడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలిస్తున్న సమయంలో గుండెపోటుతో మృతి చెందినట్లు తెలిపారు.ఇట్టి విషయం తెలుసుకున్న గ్రామస్తులు కన్నీరు మున్నీరు అయ్యారు.గ్రామ మాజీ సర్పంచ్ బాలయ్య,తో పాటు పలువురు మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పడం జరిగింది.

# మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా నియామక పత్రం అందుకున్న అవుసుల భవాని



**నారాయణఖేడ్ పెద్ద శంకరంపేట జనవరి 10.** హైదరాబాదులోని గాంధీభవన్ లో తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు చేతుల మీదుగా బుధవారం పెద్ద శంకరంపేట కు చెందిన అవుసుల భవాని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా నియామక పత్రం అందుకున్నారు.. అనంతరం అవుసుల భవాని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సునీత రావు ను శాలువా తో. బొకేతో సన్మానించారు. మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పట్టిష్టత కోసం తన వంతు నిరంతరం కృషి చేస్తామని ఆమె తెలిపారు. తనపై నమ్మకం ఉంచి మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా నియమించినందుకు రాష్ట్ర జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు.

# భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి పూజలు



**నారాయణఖేడ్ పెద్ద శంకరంపేట జనవరి 10** బేటా మండల పరిధిలోని శ్రీదేవి భూదేవి వెంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు వేణుగోపాల స్వామి బాలాలయంలో ముక్కోటి ఏకాదశి పూజలు వైష్ణవ సాంప్రదాయ పద్ధతులు ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు

వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని పెద్ద శంకరంపేట లోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు.. పూజలు నిర్వహించారు వేణుగోపాల స్వామి బాలాలయంలో గురువారం ఆలయ తిరుమంజనం చేపట్టిన అర్చకులు శుక్రవారం స్వామివారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు భక్తుల శ్రద్ధలతో నిర్వహించారు వెంకటేశ్వర ఆలయంలో. ఆలయ ధర్మకర్త విగ్రా %శీ% శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి పూజలు నిర్వహించారు ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని భక్తులు వేకువజాము ఉండే ఆలయాలకు వెళ్లి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు వేణుగోపాలస్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మురళి పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రసాద వితరణ గావించారు పలువురు స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు చేశారు. వేకువ జాము నుండి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.. స్వామివారిని ప్రత్యేక అలంకరణలో. ఆలయాన్ని వివిధ రకాల పూలతో అరటాకులతో. కొబ్బరి మట్టలతో. మామిడి కొమ్మలతో. విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అందంగా అలంకరించారు. పేట ఎస్ఐ శంకర్.మాజీ ఎంపిటిసి సుభాష్ గౌడ్. దాదిగారి గంగాధర్ .. గంగాధర్ గౌడ్. మహంకాళి కృష్ణమూర్తి. భూమేశ్వర్ గౌడ్. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.

# కబడ్డీ అసోసియేషన్ అనంతగిరి మండల అధ్యక్షుడిగా ముత్తినేని కోటేశ్వరరావు.......



**అనంతగిరి జనవరి 10** కబడ్డీ అసోసియేషన్ అనంతగిరి మండల అధ్యక్షుడిగా ముత్తినేని కోటేశ్వరరావు నియామకమయ్యారు.శుక్రవారం అనంతగిరి మండల కేంద్రంలో రైతు వేదికలో అసోసియేషన్ జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన హడక్ కమిటీ అధ్యక్షులు భూలోకరావు, కర్తయ్య మధు ఆధ్వర్యంలో ముత్తినేని కోటేశ్వరరావు మరియు ప్రధాన కార్యదర్శి బి రామకోటి, వైస్ ప్రెసిడెంట్ మల్లెపల్లి నరేష్, కుక్కల కిరణ్ బి గన్న, బాబు నాయక్, సుంకరి బిక్షం, కోశాధికారి కోటేశ్వరావు, బాలాజీ, కోటేశ్వరరావు, మధు, ప్రేమ్ చందు, ఏపూరి సతీష్ కార్యవర్గ సభ్యులు చిలివేరి శీను, నాగార్జున, ఆరేళ్ల నరసింహ చైర్మన్ బెక్కం చంద్రావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను గుర్తించి వారిని ప్రోత్సహించాలన్నారు. కబడ్డీ క్రీడకు పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులకు నియామక పత్రం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఏలాంటి హొదా లేని తిరుపతి రెడ్డి కి రాచా మర్యాదలు

**-ఎర్రటి ఎండలో విద్యార్థులతో పరేడు చేయించి తిరుపతి రెడ్డికి స్వాగతం**
**- అధికారులు సైతం కాంగ్రెస్ కార్యకర్తల పని చేస్తున్న వైనం**
**- కొడంగల్ లో ముఖ్యమంత్రి లా తిరుపతిరెడ్డి వ్యవహార శైలి**



**వికారాబాద్ జనవరి 10 కొడంగల్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి సీఎం రేవంత్ రెడ్డి తో పాటు అతని సోదరులు సైతం ముఖ్యమంత్రు లా వ్యవహారిస్తున్నారు.ముఖ్యంగావికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి,మరో సీఎం లా వ్యవహరిస్తున్నారని చెప్పాలి. కనీసం వార్డ్ మెంబర్ హొదాలో కూడా లేని తిరుపతి రెడ్డి,కి అధికారులు చేస్తున్న రాచా మర్యాదలు చూస్తే రాష్ట్రానికి ఈయనే ముఖ్యమంత్రి అనుకునే స్థాయిలో ప్రొటెక్షన్స్ ఏర్పాటు చేస్తున్నారు.ఏ హొదాలో లేని తిరుపతి రెడ్డి,కి పోలీస్ ప్రొటెక్షన్ తో పాటు విద్యార్థులతో పరేడ్, చేయించి తిరుపతిరెడ్డి,కి స్వాగతం పలికిన అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు,అక్కడే ఉన్న వికారాబాద్ కలెక్టర్, తో పాటు అధికారులు సైతం కాంగ్రెస్ కార్యకర్తల వ్యవహరిస్తున్నారంటూ విద్యార్థుల తల్లిదండ్రుల మండిపాటు.రాష్ట్రానికి సీఎం రేవంత్ రెడ్డి,అయితే వికారాబాద్ జిల్లాలో మాత్రం ఆయనే ముఖ్యమంత్రి అనడానికి ఇదే నిలువెత్తు నిదర్శనం అని చెప్పాలి.కొడంగల్ నియోజకవర్గంలో ఓ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా శంకుస్థాపన కార్యక్రమానికి భారీ కాన్వాయ్‌తో పోలీస్ ప్రొటెక్షన్ తో తిరుపతి రెడ్డి,వెళ్ళి గ్రామ చివరిలో కాన్వాయ్ లు నిలిపి ఎర్రటి ఎండలో విద్యార్థుల



పరేడుతో ఆయనకు స్వాగతం పలికారు.తిరుపతి రెడ్డి ఏ హొదా లో ఉన్నాడని విద్యార్థులతో పరేడ్ చేస్తున్నారు.ఇట్టి కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు,తిరుపతి రెడ్డి,కి వంగి వంగి దండాలు పెట్టడం ఎంతవరకు సమంజసం అని సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజ్యాంగ విరుద్ధంగా అధికారిక ప్రజాప్రతినిధులు తిరుపతి రెడ్డికి రాచ మర్యాదలు చేస్తున్నాడంతో రాష్ట్రానికి ముఖ్యమంత్రి ని నేనే అన్నట్టు కాంగ్రెస్ నాయకులకు అభివాదం చేస్తూ తెగ సంబరపడిపోతూన్నారు.ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.ఈ ఘటనకు సంబంధించి నేటిజన్స్ ఫన్నీగా కామెంట్లు చేస్తున్నారు.ఇటీవల కాలంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎవరు అనే విషయంపై ఎంతో మంది సినిమా సెలబ్రిటీలు మర్చిపోయి ఇంకెవరో పేర్లు చెబుతున్నారు.ఇలా సీఎం తరహాలో ప్రతి ఒక్కరూ కూడా రాచ మర్యాదలు అందుకుంటే సీఎం పేరు మర్చిపోక ఇంకేం చేస్తారు అంటూ కామెంట్ చేస్తున్నారు.

# నాణ్యతతోనే వ్యాపారానికి వన్నె శాసనసభ్యులు పద్మావతి రెడ్డి



**కోదాడ జనవరి 10** కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి వినియోగదారులకు నాణ్యతతో కూడిన సేవలందించినప్పుడే వ్యాపారానికి వన్నె తీసుకొస్తుందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన విజయ టెక్స్ టైల్స్ షోరూంను వారు ప్రారంభించి మాట్లాడారు. కోదాడ నుంచి హైదరాబాద్, విజయవాడ వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా కోదాడ పట్టణంలోనే అందరికీ అందుబాటులో ఉండేలా ఆకర్షణీయమైన డిజైన్ల వస్త్రాలతో ఏర్పాటుచేసినందుకు నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. నమ్మకంతో, నాణ్యమైన సేవలందించి వినియోగదారుల మన్ననలు పొందాలన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, డాక్టర్ సుబ్బారావు, చిలకమూడి విజయ్ కుమార్, శ్రీనివాసరావు, విశ్వేశ్వరరావు, రామినేని శ్రీనివాసరావు, రామినేని లక్ష్మీనారాయణ, చిలకమూడి రవి కిరణ్, సుంకరి బిక్షం, ధనుంజయ రావు, మల్లేపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు......

# అప్పు తీసుకున్న పాపానికి భూమి కాజేసిన వైనం

**- మా భూమి మాకు ఇవ్వాలంటూ వేడుకుంటున్న దంపతులు**

**వికారాబాద్ జనవరి 10 నవాబ్ పేట్ :** అవసరానికి అప్పు తీసుకున్న పాపానికి అప్పు కింద భూమి కాజేసిన ఘటన వికారాబాద్ జిల్లాలో చోటుచేస్తుంది.వికారాబాద్ పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో భూ బాధితుడు కావలి నర్సిములు తెలిపిన వివరాల ప్రకారం నవబ్ పేట్ మండలం మాదారం గ్రామానికి చెందిన కావలి నర్సిములు,అనే వ్యక్తి. తన అవసరానికి అతని కుటుంబానికి చెందిన అతని పెదనాన్న కూతురు పేరు పైన అతని పేరు మీద పట్ట ఉన్న ఏడు గంటల భూమిని పెద్దల సమక్షంలో రిజిస్ట్రేషన్ చేసి సంవత్సరం గడువు పెట్టి గత ఏడాది ఏప్రిల్ నెలలో ఏడు లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నాడు ఇది ఇలా ఉండగా తొమ్మిది నెలలు గడిచిన తర్వాత తీసుకున్న డబ్బులు వడ్డీతో కలిపి ఇచ్చి భూమి తిరిగి నర్సింలు పేరుపై చేయాలని డబ్బులు తీసుకున్న వారి



ఇంటికి వెళ్లి అడగగా నువ్వు డబ్బులు ఇచ్చిన మేము తిరిగి భూమి ఇవ్వము అంటూ వారి పైన దౌర్జన్యానికి పాల్పడడమే కాకుండా నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని నవాబ్ పెట్ పోలీస్ స్టేషన్లో కావలి నరసింహులు పై ఫిర్యాదు చేశారు. ఇది విషయంపై పోలీస్ స్టేషన్కు హాజరైన నర్సింహులు ను ఫిర్యాదు చేసిన అతని అక్క వరమ్మ, నో గ్రామంలో పెద్దల సమక్షంలో కూర్చుని మాట్లాడుకొని సమస్య పరిష్కరించుకోవాలని ఇరువురికి చెప్పి పోలీసులు గ్రామానికి పంపించారు. పెద్దల సమక్షంలో 7 లక్షలకు పది లక్షల రూపాయలు కట్టిస్తానని కావలి నరసింహులు ఒప్పుకోవడం జరిగింది. గెలిచిన వారి దగ్గర అప్పు చేసి మరీ 10 లక్షలు తీసుకొని తన అక్కకు ఇచ్చేందుకు వెళితే మళ్లీ నన్ను వేధిస్తున్నాడంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఆమెకు తోడుగా విషయం పూర్తిగా తెలుసుకోకుండానే ప్రజాసంఘాల నాయకులు, విలేకరుల సమావేశాలు నిర్వహిస్తూ నా భూమి నాకు దక్కకుండా చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.నన్ను తీవ్ర ఇబ్బందుల గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇట్టి విషయంపై నాకు న్యాయం చేయాలంటూ మీడియా ముఖంగా వేడుకున్నారు.

# రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ వైజ్ఞానిక ప్రదర్శనలో మెదక్ జిల్లా విద్యార్థుల ప్రతిభ



**పెద్ద శంకరంపేట జనవరి 10**

ఈనెల 7 నుండి 9 వరకు జరిగిన రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ ప్రదర్శనలో సంజన శ్రీ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మెదక్ విద్యార్థిని రూపొందించిన ప్రాజెక్టు జాతీయ స్థాయికి రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో మూడు ప్రాజెక్టులు దక్షిణ భారతస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైనట్లు జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధాకిషన్ జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు . శివ చైతన్య జడ్పిహెచ్ఎస్ లింగాయపల్లి చీకోడ్ . యుమన్ గీత హై స్కూల్ మెదక్ . అంజన శ్రీ గీతా హై స్కూల్ మంబోజి పల్లి వీరితోపాటు గీత హై స్కూల్ తూప్రాన్ చెందిన రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతిని పొందినట్లు వారు తెలియజేశారు ఇదేస్ఫూర్తితో జాతీయస్థాయిలో దక్షిణ భారత స్థాయిలో రాణించి జిల్లాకు మంచి గుర్తింపు తేవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు అదనపు కలెక్టర్ నగేష్ అభినందనలు తెలియజేశారు

# ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడించిన ఆశా కార్యకర్తలు

**హైదరాబాద్, జనవరి 10:** రాష్ట్రంలో ఆశా వర్కర్లు ఉద్యమబాట పట్టారు. తెలంగాణ శాసనసభ సమావేశాల సందర్భంగా ఆశా కార్యకర్తల సమస్యలపై శాసనసభలో చర్చించాలని కోరుతూ.. ఈనెల జనవరి 10న ఎమ్మెల్యేల ఇండ్ల ముందు ధర్నాలు, చేపట్టాలని ఆశా యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. అందులో భాగంగా ఖమ్మం జిల్లాలో పిలుపునిచ్చారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయం ఆశా వర్కర్లు ధర్నా చేపట్టారు. ఆశాల పట్ల ప్రభుత్వ వైఖరి నశించాలంటూ నినాదాలు చేశారు. అలాగే వికారాబాద్ జిల్లా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని ఇంటిని ముట్టడించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. దీంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు, ఉద్యోగభద్రత కోసం పదిహేడేళ్లుగా పోరాడుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. జాబ్‌చార్ట్ లేకుండా నిర్ణీత పనే కాకుండా సర్వేలకు, ఇతర పనులకు వినియోగిస్తూ శ్రమదోపిడీకి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# జనగామ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి**

**జనగామ, జనవరి 10 : జనగామ** జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కొడకండ్ల మండలం గిర్ని తండా వద్ద హైవేపై డీసీఎం-తుఫాన్ వాహనం ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఆరుగిరికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, మృతులు సూర్యాపేట జిల్లా ఈటూరు వాసులుగా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## యాదగిరిగుట్టలో వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**యాదాద్రి భువనగిరి, జనవరి 10 :** యాదగిరిగుట్టలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముక్కోటి ఏకాదశి సందర్భంగా యాదగిరి లక్ష్మీనరసింహా స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకునేందుకు శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయం వద్ద బారులు తీరారు. పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తున్నారు. ఉదయం 5:15 నిమిషాలకు గరుడ వాహనంపై యాదగిరీశుడు ఉత్తరద్వార దర్శన మిచ్చారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా లక్షపుష్పార్చన, ఆర్జిత సేవలు రద్దు చేశారు. అలాగే నేటి నుంచి ఈ నెల 15 వరకు యాదగిరిగుట్టలో అధ్యయనోత్సవాలు నిర్వహిస్తారు. 6 రోజుల పాటు అలంకార సేవల్లో లక్ష్మీనరసింహా స్వామి భక్తులకు దర్శనమివ్వనున్నారు.

# దేశ నిర్మాణమే మా ప్రధాన లక్ష్యం.. చైర్మన్ వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన ఎల్ అండ్ టీ సంస్థ



ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారి తీస్తున్నాయి. ముఖ్యంగా 'ఎప్పుడూ ఇంట్లోనే ఉంటూ ఏం చేస్తారు..? ఎంతసేపని భార్య ముఖం తదేకంగా చూడగలరు? ' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఆయన వ్యాఖ్యలపై నెట్టింట తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పలువురు సెలబ్రిటీలు సైతం ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎల్ అండ్ టీ చైర్మన్ చేసిన వ్యాఖ్యలపై కంపెనీ స్పష్టతనిచ్చింది.దేశ నిర్మాణమే తమ సంస్థ ప్రధాన లక్ష్యం అని పేర్కొంది. గత ఎనిమిది దశాబ్దాలకు పైగా భారతదేశ మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, సాంకేతిక సామర్థ్యాలను ఎల్ అండ్ టీ మెరుగుపరిచిందని వివరించింది. అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే క్రమంలో అసాధారణ ఫలితాలు సాధించాలంటే అసాధారణమైన కృషి అవసరమని పేర్కొంది. ఈ విస్తృత లక్ష్యాన్నే చైర్మన్ వ్యాఖ్యలు ప్రతిబింబిస్తాయని వివరణ ఇచ్చింది.వారానికి 90 గంటలు పని చేయాలన్న ఎల్అండ్‌టీ చైర్మన్ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఎల్అండ్‌టీ ఉద్యోగులతో ఇటీవల ఆన్‌లైన్‌లో సుబ్రహ్మణ్యన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంస్థలో వారానికి ఆరు రోజుల పని విధానాన్ని అమలు చేయడాన్ని ఓ ఉద్యోగి ప్రశ్నించారు. దీనికి సమాధానంగా.. 'ఆదివారాలు కూడా మీతో పని చేయించలేకపోతున్నందుకు నేను బాధపడుతున్నాను. మీతో ఆదివారాలు సైతం పని చేయిస్తే చాలా సంతోషపడతాను. ఎందుకంటే, నేను ఆదివారాలు కూడా పని చేస్తున్నాను. ఎంత సేపు ఇంట్లో కూర్చుంటావు? ఎంతసేపు నీ భార్యను అలా తదేకంగా చూస్తూ ఉండగలవు? ఆఫీసుకు వెళ్లి పని చేయడం ప్రారంభించు' అని ఆయన వ్యాఖ్యానించారు.అంతటితో ఆగని సుబ్రహ్మణ్యన్.. వారానికి 90 గంటలు పని చేయాలని సైతం ఆయన సెలవిచ్చారు. తాను ఒక చైనా వ్యక్తితో మాట్లాడానని, చైనా కార్మికులు వారానికి 90 గంటలు పని చేస్తారని, అమెరికన్లు 50 గంటలే పని చేస్తారు కాబట్టి కొన్ని రోజుల్లో అమెరికాను చైనా దాటేస్తుందని ఆ వ్యక్తి చెప్పినట్టు సుబ్రహ్మణ్యన్ చెప్పుకొచ్చారు. 'మీరు కూడా ప్రపంచంలో ఉన్నత స్థాయిలో ఉండాలంటే వారానికి 90 గంటలు పని చేయాల్సిందే. ముందుకొచ్చి పని చేయండి' అని ఆయన పిలుపునిచ్చారు. ఆయనపై నెటిజన్లు మండిపడుతున్నారు.

# వారాంతంలో కూడా భారీ నష్టాలు.. ఆల్‌టైం కనిష్టానికి రూపాయి..



దేశీయ స్టాక్ మార్కెట్లు వారాంతంలో (జనవరి 10న) భారీ నష్టాలతో ముగిశాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 241 పాయింట్లు పడిపోయి 77,378.62 వద్దకు చేరుకోగా, నిఫ్టీ 95 పాయింట్లు తగ్గిపోయి 23,431కు చేరింది. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ 769 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 1160 పాయింట్లు పతనమయ్యాయి. దీంతో మదుపర్లు ఒక్కరోజులోనే లక్షల కోట్ల రూపాయలను నష్టపోయారు. మధ్యాహ్నం 3 గంటలకు 779 షేర్లు పురోగమించగా, 3,173 షేర్లు క్షీణించాయి. 93 షేర్లు మారలేదు.కరెన్సీ బలహీనతఈ క్రమంలోనే 52 వారాల గరిష్టాన్ని నమోదు చేసిన స్టాక్‌ల సంఖ్య 99 కాగా, 52 వారాల కనిష్ట స్థాయిని నమోదు చేసిన స్టాక్‌ల సంఖ్య 255గా ఉంది. అప్పర్ సర్క్యూట్‌లో మొత్తం 166 షేర్లు, లోయర్ సర్క్యూట్‌లో 366 షేర్లు ట్రేడయ్యాయి. %ఖూ% వ్యవసాయేతర పేరోల్స్ నివేదిక నేపథ్యంలో డాలర్ పుంజుకుంది. దీంతో ప్రాంతీయ కరెన్సీ బలహీనత పెరిగింది. ఈ నేపథ్యంలో %ఖూ% డాలర్‌తో పోలిస్తే భారతీయ రూపాయి ఆల్ టైమ్ కనిష్ట స్థాయి 85.9400కి చేరుకుంది.టాప్ 5 లాసింగ్ స్టాక్స్ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 3 గంటలకుటాప్ గెయినర్లుగా టెక్ మహీంద్రా, టెక్నాలజీస్, విప్రో, ఇన్ఫోసిస్ ఉండగా, టాప్ లూజర్స్ స్టాక్స్‌లలో శ్రీరామ్ ఫైనాన్స్, ఇండస్ఇండ్ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఉన్నాయి. దీంతో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 2.08 శాతం తగ్గి 54,585.75 వద్ద ముగిసింది. మరోవైపు, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 2.61 శాతం నష్టాలతో 17,645.55 వద్ద ముగిసింది.టాప్ 5 లాసింగ్ స్టాక్స్ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 3 గంటలకు టాప్ గెయినర్లుగా %బజూ%, టెక్ మహీంద్రాటెక్నాలజీస్, విప్రో, ఇన్ఫోసిస్ ఉండగా, టాప్ లూజర్స్ స్టాక్స్‌లలో శ్రీరామ్ ఫైనాన్స్, ఇండస్ఇండ్ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఉన్నాయి. దీంతో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 2.08 శాతం తగ్గి 54,585.75 వద్ద ముగిసింది. మరోవైపు, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 2.61 శాతం నష్టాలతో 17,645.55 వద్ద ముగిసింది.ఇక రంగాల వారీగా చూస్తే..రంగాల వారీగా నిఫ్టీ ఐటీ లాభాలలో అగ్రగామిగా 3.44 శాతం పెరిగింది. మీడియా (3.59 శాతం తగ్గింది), రియాల్టీ (2.77 శాతం తగ్గింది), %భూాఖ% బ్యాంక్ (2.72 శాతం తగ్గింది). హెల్త్‌కేర్ (2.21 శాతం) తగ్గింది. టెక్ స్టాక్‌లు కొంత ఉపశమనం కలిగించినప్పటికీ, బేరిష్ సెంటిమెంట్‌ను ప్రతిబింబిస్తూ మెటల్స్, ఫైనాన్షియల్స్ ఒత్తిడిలోకి వెళ్లాయి.ఒప్పందాలు..గుజరాత్ ఫ్లోరోకెమికల్స్ లిమిటెడ్ కంపెనీ అనుబంధ సంస్థ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ద్వారా విదేశీ అనుబంధ సంస్థను విలీనం చేయడం గురించి ఎక్స్ఛేంజీకి తెలియజేసింది. డిష్‌మాన్ కార్బోజెన్ ఎమెసిస్ లిమిటెడ్ తన పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థగా ప్రకటించింది. బెంగళూరులో రూ. 700 కోట్ల భూ సేకరణ తర్వాత పురవంకర షేర్లు 2.22% పడిపోయాయి.

# రూ. 7 లక్షలకే.. టాటా ఎలక్ట్రిక్ కార్

మీరు తక్కువ ధరల్లో ఓ మంచి కారు కొనుగోలు చేయాలని చూస్తున్నారా. అయితే ఈ వార్త మీ కోసమే. ఎందుకంటే టాటా నుంచి తక్కువ ధరల్లో వచ్చే టియాగో కార్ మోడల్స్ రేట్లు వెలుగులోకి వచ్చాయి. ఆ విశేషాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. టాటా కార్ల ప్రియులకు గుడ్ న్యూస్. 2025లో టాటా టియాగో భారతదేశంలో దీని కొత్త మోడల్ ధరలను అనౌన్స్ చేసింది. తన సోషల్ మీడియా వేదికగా ఈ మేరకు ధరలను ప్రకటించింది. దీంతో కారు బాహ్య రూపానికి సంబంధించిన కొన్ని వివరాలను కూడా తెలిపింది. టాటా టియాగో %×జజు% ధర రూ. 4.99 లక్షల (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుందని సోషల్ మీడియా పోస్ట్ పేర్కొంది. అయితే 2025 టాటా టియాగో ఎలక్ట్రిక్ మోడల్ ధర రూ. 7.99 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా ఉంది. టియాగో 2025 జనవరిలో జరగనున్న ఇండియా మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో ప్రదర్శించబడుతుందని భావిస్తున్నారు.టాటా టియాగో పెట్రోల్ వేరియంట్ ధరలురూ. 4,99,990 రూ. 5,69,990రూ. 6,29,990రూ. 6,89,990 రూ. 7,19,990 రూ. 7,29,990




ఇది కాకుండా టాటా వేరియంట్ల ధరలను కూడా వెల్లడించింది. ఈ రేట్లు ఎలా ఉన్నాయో క్రింద తెలుసుకోవచ్చు.
వేరియంట్ ధరలురూ. 5,99,990 రూ. 6,69,990 రూ. 7,29,990 రూ. 7,89,990 రూ. 8,19,990
ఈ కారులో కొత్త ఫీచర్లుకొత్త టియాగోలో వాడ్‌లైట్లు, షార్క్ ఫిన్ యాంటెన్నా, ఉచిత ఫ్లోటింగ్ 10.25 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లే వంటి ఫీచర్లు ఉన్నాయి. ఈ వాహనంలో వెనుక పార్కింగ్ సెన్సార్లు, ఫాబ్రిక్ సీట్లు, వంటి ఫీచర్లు కూడా ఉన్నాయి. నివేదికల ప్రకారం వంటి వేరియంట్‌లు నిలిపివేయబడ్డాయి. ఇప్పటికే ఉన్న ఇతర వేరియంట్‌ల ధర దాదాపు రూ.30,000 పెరిగింది. ఇది కాకుండా టాటా పెట్రోల్, వేరియంట్‌లలో వేరియంట్‌ను కూడా పరిచయం చేశారు.టాటా టియాగో కూడా త్వరలో విడుదల కానుంది. ఈ మోడల్‌లో హైపర్ స్టైల్ వీల్ కవర్, షార్క్ ఫిన్ యాంటెన్నా, అధునాతన ఇన్ఫోటైన్‌మెంట్ క్లస్టర్, ఫ్లోటింగ్ టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ డిస్‌ప్లే, హెడ్‌ల్యాంప్, రెయిన్ సెన్సింగ్ వైపర్, క్రూయిజ్ కంట్రోల్, కూల్డ్ గ్లోవ్‌బాక్స్ వంటి ఫీచర్లు ఉంటాయి. దీంతోపాటు ఎలక్ట్రిక్ టెయిల్‌గేట్ సహా అనేక ఇతర ఫీచర్లు కూడా ఉండనున్నాయి. మీరు చిన్న వినియోగం కోసం కోసం చూస్తున్నట్లయితే టాటా మీకు మంచి ఎంపిక అని చెప్పవచ్చు. ఈ వాహనం కొత్త ఫేస్‌లిఫ్టెడ్ వెర్షన్ వెలుగులోకి వచ్చింది.

# టీసీఎస్ లాభం రూ.12,380 కోట్లు



ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25).. డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికానికి (క్యూ3) దేశీయ ఐటీ సేవల దిగ్గజం టీసీఎస్ రూ.12,380 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి నమోదు చేసిన రూ.11,058 కోట్ల లాభంతో....
టీసీఎస్ లాభం రూ.12,380 కోట్లు
క్యూ3లో 12% వృద్ధి
నమోదురూ.63,973 కోట్లకు కంపెనీ ఆదాయం
ఒక్కో షేరుకు మొత్తం రూ.76 డివిడెండ్ముంబై: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25).. డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికానికి (క్యూ3) దేశీయ ఐటీ సేవల దిగ్గజం టీసీఎస్ రూ.12,380 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి నమోదు చేసిన రూ.11,058 కోట్ల లాభంతో పోలిస్తే 11.95 శాతం వృద్ధి కనబరిచింది. కాగా, ఈ క్యూ3లో కంపెనీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 5.6 శాతం వృద్ధితో రూ.63,973 కోట్లకు చేరుకుంది. క్రితం ఆర్థిక సంవత్సరంలో ఇదే త్రైమాసికానికి రాబడి రూ.60,583 కోట్లుగా నమోదైంది. ఈ క్యూ3లో కంపెనీ నిర్వహణ లాభాల మార్జిన్ 24.5 శాతానికి పెరిగింది. గత క్యూ3లో ఇది 24.1 శాతంగా ఉంది. బీఎసఈలో టీసీఎస్ షేరు ధర గురువారం 1.72 శాతం తగ్గి రూ.4,036.65 వద్ద స్థిరపడింది.
1,020 కోట్ల డాలర్ల కొత్త ఆర్డర్లు: ఉత్తర అమెరికా సహా పాశ్చాత్య మార్కెట్లకు క్రిస్మస్ సెలవుల సీజన్ కావడంతో సాధారణంగానే క్యూ3లో ఐటీ రంగ పనితీరు బలహీనపడుతుంది. కానీ, ఈ డిసెంబరు త్రైమాసికంలో టీసీఎస్ 1,020 కోట్ల డాలర్ల విలువైన కొత్త కాంట్రాక్టులు దక్కించుకుంది. గత ఆర్థిక సంవత్సరపు క్యూ3లో లభించిన 810 కోట్ల డాలర్ల కాంట్రాక్టులతో పోలిస్తే 25.93 శాతం అధికమిది. అంతేకాదు, గత ఐదేళ్లలో మూడో త్రైమాసికానికి కంపెనీ నమోదు చేసిన అత్యధిక కొత్త ఆర్డర్ల విలువ ఇదే.

# బుమ్రా సంగతేంటి?



**న్యూఢిల్లీ:** ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీలో భారత స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ప్రాతినిధ్యంపై సస్పెన్స్ కొనసాగుతోంది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో విశేషంగా రాణించిన అతడు సిడ్నీ టెస్టులో గాయపడిన విషయం తెలిసిందే. దీంతో ముందు జాగ్రత్తగా ఇంగ్లండ్‌తో జరిగే పరిమిత ఓవర్ల సిరీస్‌ల్లో విశ్రాంతినిస్తారని భావిస్తున్నారు. కానీ వచ్చే నెల 19 నుంచి పాక్, దుబాయ్‌లో చాంపియన్స్ ట్రోఫీ జరుగబోతోంది. ఈ మెగా టోర్నీకి బుమ్రా అందుబాటులో ఉంటాడా? లేడా? అనేది ఉత్కంఠగా మారింది. ఈ ఆదివారం లోపు టీమిండియా ప్రాథమిక జట్టును ప్రకటించాల్సి ఉంది. ఈ జట్టులో ఎలాగూ మార్పులు చేసుకునే సౌలభ్యం ఉండడంతో 15 మందితో కూడిన టీమ్‌లో బుమ్రా పేరును చేర్చే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఇక టోర్నీ ఆరంభం నాటికి అతను పూర్తి ఫిట్‌నెస్ సాధించి బౌలింగ్ చేయగలిగితే.. తుది జట్టులో ఉంటాడు. ప్రస్తుతానికైతే బుమ్రా గాయం తీవ్రతపై బీసీసీఐ ఎలాంటి ప్రకటనా చేయలేదు.ఒకవేళ అతడి గాయం గ్రేడ్ 3 విభాగంలో ఉంటే మాత్రం కోలుకునేందుకు మూడు నెలల సమయం పడుతుంది. అదే జరిగితే ఇంగ్లండ్‌తో సిరీసలతోపాటు చాంపియన్స్ ట్రోఫీ, ఐపీఎల్‌లో ఆడేది కూడా సందేహంగా మారుతుం ది. ఈనేపథ్యంలో భారత బౌలింగ్ విభాగం బలహీనంగా మారుతుంది.

# క్వార్టర్స్‌లో సాత్విక్ జోడీ



**కౌలాలంపూర్:** భారత స్టార్ డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ షెట్టి మలేసియా సూపర్ 1000 బ్యాడ్మింటన్ టోర్నీ క్వార్టర్‌ఫైనల్లో అడుగుపెట్టింది. అయితే పురుషుల సింగిల్స్‌లో హెచ్ఎస ప్రణయ్ పోరాడి ఓడాడు. గురువారం జరిగిన డబుల్స్ రెండో రౌండ్‌లో సాత్విక్/చిరాగ్ జంట 21-15, 21-15తో స్థానిక ద్వయం అజ్రిన్/టాన్‌పై గెలుపొందింది. హోరాహోరీగా సాగిన సింగిల్స్ రౌండ్-16 పోరులో ప్రణయ్ 8-21, 21-15, 21-13తో లి షి ఫెంగ్ (చైనా) చేతిలో ఓటమితో టోర్నమెంట్ నుంచి నిష్క్రమించాడు. మహిళల సింగిల్స్ ప్రీక్వార్టర్ ఫైనల్లో మాళవికా బన్సోడ్ 18-21, 11-21తో ప్రపంచ ఐదో ర్యాంకర్ హాన్ యూ (చైనా) చేతిలో పరాజయం పాలైంది. ఇక మహిళల డబుల్స్‌లో గాయత్రీ గోపీచంద్/ట్రీసా జాలీ జంట 21-15, 19-21, 19-21తో చైనా ద్వయం జియా యి/జాంగ్ షు చేతిలో పోరాడి ఓడిపోయింది. మిక్స్‌డ్‌లో సతీష్ కరుణాకరన్/ఆద్య 10-21, 17-21తో నాలుగో సీడ్ సూన్/షెవాన్ (మలేసియా) చేతిలో పరాజయం పాలయ్యారు.

# 13 నుంచి ఖో-ఖో వరల్డ్ కప్



మొట్టమొదటి ఖోఖో ప్రపంచ కప్ ఈనెల 13 నుంచి 19 వరకు ఇక్కడి ఇందిరా గాంధీ స్టేడియంలో జరగనుంది. భారత ఒలింపిక్ సంఘం పూర్తి సహాయ సహకారాలు...13 నుంచి ఖో-ఖో వరల్డ్ కప్20 పురుషుల, 19 మహిళల జట్లులీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో పోటీలు
న్యూఢిల్లీ: మొట్టమొదటి ఖోఖో ప్రపంచ కప్ ఈనెల 13 నుంచి 19 వరకు ఇక్కడి ఇందిరా గాంధీ స్టేడియంలో జరగనుంది. భారత ఒలింపిక్ సంఘం పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న ఈ మెగా టోర్నమెంట్‌లో..20 పురుషుల, 19 మహిళల జట్లు పాల్గొంటున్నాయి. తొలుత గ్రూపు మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అనంతరం నాకౌట్ దశ పోటీలు జరుగుతాయి. ఒక్కో గ్రూపులో తొలి రెండు స్థానాలలో నిలిచే జట్లు క్వార్టర్‌ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి.భారత కెప్టెన్లు ప్రతీక్, ప్రియాంక: ఖోఖో ప్రపంచ కప్‌లో తలపడే భారత పురుషులు, మహిళల జట్లను గురువారం ప్రకటించారు. పురుషుల జట్టుకు ప్రతీక్ వైకర్, మహిళల జట్టుకు ప్రియాంక ఇంగ్లే సారథ్యం వహించనున్నారు.మహిళలు: గ్రూప్-ఎ: భారత్, ఇరాన్, మలేసియా, దక్షిణ కొరియాబీ గ్రూప్-బి: ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, కెన్యా, ఉగాండా, నెదర్లాండ్స్‌బీ గ్రూప్-సి: నేపాల్, భూటాన్, శ్రీలంక, జర్మనీ, బంగ్లాదేశ్‌బీ గ్రూప్-డి: దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, పోలెండ్, పెరూ, ఇండోనేసియాబీ పురుషులు: గ్రూప్-ఎ: భారత్, నేపాల్, పెరూ, భూటాన్, బ్రెజిల్ బీగ్రూప్-బి: దక్షిణకొరియా, ఘనా, అర్జెంటీనా, నెదర్లాండ్స్, ఇరాన్ గ్రూప్-సి: బంగ్లాదేశ్, శ్రీలంక, దక్షిణకొరియా, అమెరికా, పోలెండ్‌బీ గ్రూప్-డి: ఇంగ్లండ్, జర్మనీ, మలేసియా, ఆస్ట్రేలియా, కెన్యా.

# అమ్మాయిలూ అదరగొట్టండి!వెస్టిండీస్ సిరీసలో అదరగొట్టిన భారత మహిళల జట్టు




అదే జోరును కొనసాగించాలనుకొంటోంది. ఐర్లాండ్‌తో తొలి ద్వైపాక్షిక సిరీస్‌లో భాగంగా.. శుక్రవారం జరగనున్న మొదటి వన్డేలో డాషింగ్ బ్యాటర్ స్మృతి మంధాన నేతృత్వంలో...
అమ్మాయిలూ... అదరగొట్టండి!. 11 నుంచి స్పోర్ట్స్-18లోమంధాన కెప్టెన్సీలో దూకుడుగా భారత్ఐర్లాండ్‌తో తొలి వన్డే నేడురాజ్‌కోట్: వెస్టిండీస్ సిరీసలో అదరగొట్టిన భారత మహిళల జట్టు.. అదే జోరును కొనసాగించాలనుకొంటోంది. ఐర్లాండ్‌తో తొలి ద్వైపాక్షిక సిరీస్‌లో భాగంగా.. శుక్రవారం జరగనున్న మొదటి వన్డేలో డాషింగ్ బ్యాటర్ స్మృతి మంధాన నేతృత్వంలో భారత్ బరిలోకి దిగనుంది. వరల్డ్‌కప్ నేపథ్యంలో యువ క్రికెటర్లను పరీక్షించడానికి మేనేజ్‌మెంట్‌కు ఇదో సువర్ణావకాశం. విండీసతో టీ20 సిరీసను 2-1తో సొంతం చేసుకొన్న భారత్.. వన్డే సిరీసను 3-0తో దక్కించుకొంది. ఈ రెండు ఫార్మాట్లలోనూ పరుగుల వరద పారించిన మంధాన అదే ఫామ్‌ను కొనసాగించాలనుకొంటోంది. హర్మన్‌ప్రీత్ కౌర్‌కు విశ్రాంతినివ్వడంతో.. మిడిలార్డర్‌లో హర్లీన్ డియోల్, ప్రతీక, జెమీమా కీలకంగా మారారు. విండీసతో వన్డే సిరీసలో డియోల్ సెంచరీ నమోదు చేసింది. ఓపెనర్‌గా ప్రతీక మెరుగ్గా రాణిస్తోంది. అయితే, పేసర్ రేణుకా సింగ్ గైర్హాజరీలో టిటాస్ సాధు, సైమా ఠాకూర్‌పై భారం పడనుంది.దీప్తి శర్మ, ప్రియా మిశ్రా, తనూజ కన్వర్‌తో స్పిన్ విభాగం బలంగానే ఉంది. ఆల్‌రౌండర్లు రాఘవి బిస్త్, సయాలిపై అందరి దృష్టి ఉండే అవకాశం ఉంది. మరోవైపు గాబీ లూయిస్ సారథ్యంలో బరిలోకి దిగుతున్న ఐర్లాండ్‌కు భారత్‌ను ఎదుర్కోవడం సవాలే. ఈ రెండు జట్లు వన్డేల్లో 12 సార్లు తలపడగా ఐర్లాండ్ ఒక్కసారి కూడా గెలవలేదు. అయితే, ఈసారి గెలిచి సత్తాచాటుతామని గాబీ ఆత్మవిశ్వాసం వ్యక్తం చేస్తోంది. ఆల్‌రౌండర్ ఓర్లా పెండర్‌గాస్టకు బిగ్‌బాషలో ఆడిన అనుభవం ఉంది.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రాయలసీమ నా అడ్డా.. పవర్‌ఫుల్‌గా 'డాకు మహారాజ్' రిలీజ్ ట్రైలర్

నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్. 2023లో వాల్తేరు వీరయ్యతో బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. శ్రద్ధ శ్రీనాథ్, పగ్యా జైశ్వల్ కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమా సంక్రాంతి




కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే మూవీ నుంచి రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఇప్పటికే మూవీ నుంచి ట్రైలర్‌ను పంచుకున్న విషయం తెలిసిందే. అయితే రిలీజ్ ట్రైలర్‌ను ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో లాంఛ్ చేద్దాం అనుకున్నారు. కానీ తిరుమల తొక్కిసలాట ఘటనలో భక్తులు మరణించడంతో ఈ వేడుకను వాయిదా వేశారు.

# 'పుష్పకా బాప్' అంటూ తండ్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అల్లు అర్జున్..

పుష్ప 2 ఘటనతో అల్లు ఫ్యామిలీలో చికటి కమ్ముకున్న విషయం తెలిసిందే. ఈ సినిమా విడుదల సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందడంతో పాటు ఆమె కుమారుడు శ్రీతేజ్ గాయలతో ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై అల్లు అర్జున్‌ని చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అరెస్ట్ చేసి నాంపల్లి కోర్టు ముందు హాజరుపర్చగా.. అతడికి 14 రోజు జ్యూడిషియల్ రిమాండ్ విధించింది కోర్టు. దీంతో అతడిని చంచల్‌గూడ జైలుకు తరలించగా.. తెలంగాణ హైకోర్ట్ మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసింది. దీంతో బెయిల్ మీద బయటికి వచ్చాడు బన్నీ. అయితే రీసెంట్‌గా బెయిల్ గడువు కూడా ముగియడంతో రెగ్యులర్ బెయిల్ కోసం అప్లయ్ చేసుకోగా.. నాంపల్లి కోర్టు బన్నీకి పలు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది.




అయితే ఈ ఘటనతో అటు టాలీవుడ్‌తో పాటు అల్లు ఫ్యామిలీని చాలా సైలెంట్ అయిపోయింది. అల్లు అర్జున్ బయటరు రాకుండా ఇంట్లోనే ఫ్యామిలీతో గడుపుతున్నాడు. అయితే చాలా రోజులు తర్వాత తన తండ్రి అల్లు అరవింద్ పుట్టినరోజు సందర్భంగా ట్విట్టర్ వేదికగా పోస్ట్ పెట్టాడు అల్లు అర్జున్. పుట్టినరోజు శుభాకాంక్షలు నాన్న. మా జీవితాల్ని ఇంత స్పెషల్‌గా మార్చినందుకు థాంక్యూ. ఇదంతా మీ వల్లే అంటూ అల్లు అర్జున్ రాసుకోచ్చాడు. దీనికి రెండు ఫోటోలను కూడా జత చేశాడు. ఇందులో ఒక కేకుకి పుష్పకి బాప్ బర్త్‌డే (పుష్ప తండ్రి బర్త్‌డే) అంటూ ప్రత్యేకంగా డిజైన్ చేసిన కేకుని అల్లు అరవింద్‌తో కట్ చేయించారు. కాగా ఈ ఫోటోలను మీరు చూసేయండి.

### గేమ్ ఛేంజర్ రివ్యూ : రామ్ చరణ్ మెగా బ్లాక్ బస్టర్ కొట్టాడా?

పవర్ స్టార్ రామ్ చరణ్ శంకర్ కాంబినేషన్ అనగానే ఓ స్థాయిలో అంచనాలు ఏర్పడ్డాయి. ట్రిపులార్ తర్వాత చరణ్ నుంచి వస్తున్న సినిమా కావడం, ఎన్నో పాత్ బ్రేకింగ్ సినిమాలు అందించిన శంకర్ నేరుగా తెలుగులో తీసిన తొలి సినిమా కావడం, దిల్ రాజు లాంటి నిర్మాత చేతులు కలపడం, సంక్రాంతి బరిలో అందరికంటే ముందుగా అడుగుపెట్టడం.. ఇలా ఎన్నో ప్రత్యేకతలు, అంచనాలున్న సినిమాగా 'గేమ్ ఛేంజర్' ప్రేక్షకులు ముందుకు వచ్చింది. మరా అంచనాలని గేమ్ ఛేంజర్ అందుకుందా? చరణ్ ఖాతాలో మరో బ్లాక్ బస్టర్ చేరిందా? రివ్యూలో చూద్దాం.కథ గురించి:రామ్‌నందన్ (రామ్‌చరణ్) విశాఖ కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకుంటాడు. ఇదే సమయంలో అభ్యుదయ పార్టీ నాయకుడు, ముఖ్యమంత్రి సత్యమూర్తి (శ్రీకాంత్) పదవీకాలం మరో ఏడాదిలో ముగుస్తుంది. సత్యమూర్తి కొడుకు బొబ్బిలి మోపిదేవి (ఎస్.జె.సూర్య) ముఖ్యమంత్రి కుర్చీపై కన్నేస్తాడు.



తండ్రిని అడ్డుతొలగించి పదవి కోసం ఓ పన్నాగం పన్నుతాడు. సరిగ్గా ఇదే సమయంలో రామ్‌నందన్‌కు సంబంధించిన ఓ రహస్యం బయటపడుతుంది. ఏమిటా రహస్యం..? రామ్‌నందన్‌కు సత్యమూర్తికి వున్న అనుబంధం ఏమిటి..? ఈ కథలో అప్పన్న (రామ్‌చరణ్) ఎవరు? ముఖ్యమంత్రి కుర్చీ కోసం మోపిదేవి చేసిన కుట్రలని రామ్‌నందన్ ఎలా తిప్పికొట్టాడు? ఇవన్నీ తెరపై చూడాలి.కథా విశ్లేషణ :ఓ ఐఏఎస్ అధికారికీ, రాజకీయ నాయకుడికీ మధ్య సాగే పోరాటమే గేమ్ ఛేంజర్. గతంలో వ్యవస్థలని ప్రక్షాళన చేసే లార్జర్ దెన్ లైఫ్ కథలని తీసి ప్రేక్షకులు మన్ననలు అందుకున్న శంకర్ గేమ్ ఛేంజర్ కూడా తనదైన శైలిలో కమర్షియల్ ఎలిమెంట్స్ జోడిస్తూ బ్యూరోక్రసీ పవర్ ఏమిటో చూపించాలనే ప్రయత్నం చేశాడు. అయితే ప్రయత్నం కాసేపు కాలక్షేపాన్ని అందించినప్పటికీ చాలా వరకూ శంకర్ పాత సినిమాలని గుర్తు చేస్తూ సాగుతుంది.ముఖ్యమంత్రి సత్యమూర్తి పాత్ర కోణంలో కథ మొదలౌతుంది. ఆ పాత్ర చుట్టూ ఎదో బలమైన ఫ్లాష్ బ్యాక్ వుందని ఆరంభ సన్నివేశాల్లో అర్థమౌతుంది. నిజానికి ఆ ఫ్లాష్ బ్యాక్ బావుంది. చరణ్ అప్పన్న పాత్రలో కనిపించే ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ లో ఆయన నటన, ఎమోషన్ చాలా వరకూ పండింది. ఇక ప్రథమార్థంలో చరణ్ ఎంట్రీ ఫైట్ ఫ్యాన్స్ కోసం అన్నట్టుగా వుంటుంది. ఐఎఎస్ అధికారికగా తన విధులుని నిర్వర్తించే మొదటి రెండు ఎపిసోడ్స్ లో శ్రుతి మించిన నాటకీయత కనిపిస్తుంది.ఇంటర్వెల్ ట్విస్ట్ ముందుగానే ఊహించేదే అయినప్పటికీ సెకండ్ హాఫ్ పై అంచనాలు పెంచింది. సెకండ్ హాఫ్ లో అప్పన్న ఎపిసోడ్ పాసైనట్లుగా.. ఎలక్షన్ ఎపిసోడ్ కుదరలేదు. ఎమోషనల్ గా ఆ ఎపిసోడ్ ఎంతమాత్రం కనెక్టింగ్ గా వుండదు. వ్యవస్థపై సరైన ప్రేక్షకుడు లీనం

# జిమ్‌లో గాయపడిన రష్మిక.. ఇప్పుడెలా ఉందంటే.?

నేషనల్ క్రష్ రష్మిక మందన్నాకి ప్రమాదం జరిగింది. రష్మిక జిమ్‌లో ఎక్సర్‌సైజ్ చేస్తుండగా.. కాలికి గాయం అయినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ఈ విషయంపై డాక్టర్‌ను కలువగా.. గాయం చిన్నదే అని.. పెద్దగా ప్రమాదం లేదని చెప్పినట్లు తెలుస్తుంది. అయితే ఒక వారం పాటు రెస్ట్ తీసుకోవాలని సూచించినట్లు సమాచారం. దీంతో రష్మిక ప్రస్తుతం ఇంట్లో ఉండి రెస్ట్ తీసుకుంటున్నట్లు సమాచారం. ఇటీవలే పుష్ప 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ భామ బ్లాక్ బస్టర్ హిట్‌ని అందుకుంది. ఇప్పటికే యానిమల్‌తో హిట్‌ని ఖాతాలో వేసుకున్న ఈ భామకి పుష్ప 2 తోడవడంతో రష్మిక రేంజ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. మరోవైపు ఈ ఏడాది రష్మిక నటిస్తున్న చిత్రాలలో చావా సినిమా ఒకటి. విక్కీ కౌశల్ హీరోగా వస్తున్న ఈ సినిమా మహారాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. ఇదే కాకుండా సల్మాన్ ఖాన్ కథానాయకుడిగా వస్తున్న సికిందర్ చిత్రంలో కూడా



# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం.. సంక్రాంతి సినిమాలకి బెనిఫిట్ షోలు రద్దు



సంక్రాంతి సందర్భంగా విడుదలవుతున్న టాలీవుడ్ సినిమాలకు ఏపీ ప్రభుత్వం టికెట్ల రేట్ల పెంపుతో పాటు ప్రత్యేక షోలకి అనుమతినిచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే రామ్ చరణ్ నటించిన గేమ్ ఛేంజర్ ప్రేక్షకల ముందుకు వచ్చి సందడి చేస్తుండగా.. జనవరి 12న బాలకృష్ణ డాకు మహరాజ్, జనవరి 14న వెంకటేశ్ సంక్రాతికి వస్తున్నాం ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి. అయితే ఈ సినిమా టికెట్ల ధరలకు సంబంధించి ఏపీ హైకోర్టు పరిమితులు విధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే హైకోర్టు తీర్పు ఆధారంగా 'గేమ్ ఛేంజర్', 'డాకు మహారాజ్' సినిమా టికెట్ ధరల పెంపు, అదనపు షోలకు సంబంధించి ఏపీ ప్రభుత్వం వివరణతో పాటు కొత్త ఆదేశాలను జారీ చేసింది.తాజా ఆదేశాల ప్రకారం.. అర్ధరాత్రి 1 గంట, తెల్లవారుజామున 4 గంటలకు బెనిఫిట్ షోలకు అనుమతి నిరాకరించింది. అలాగే ఉత్తర్వుల ప్రకారం 10 రోజుల పాటు రోజుకు 5 షోలకు మించకుండా ప్రదర్శించుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఇక తాజాగా జారీ చేసిన జీవోలో సంక్రాంతికి వస్తున్న డాకు మహరాజ్‌తో పాటు సంక్రాంతికి వస్తున్నాం సినిమాలకు 4 గంటల బెనిఫిట్ షోను రద్దు చేసింది. అయితే డాకు మహరాజ్ సినిమాకి కొన్ని చోట్ల 4 గంటల షోకి సంబంధించి అయ్యాయి.

# ఫన్ బకెట్ భార్గవ్‌కి 20 ఏండ్ల కఠిన కారాగార శిక్ష



మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో తెలుగు యూట్యూబర్, ఫన్ బకెట్ భార్గవ్‌కి 20 ఏండ్ల జైలు శిక్ష పడింది. దీనిపై నేడు విచారణ జరిపిన విశాఖ జిల్లా పోక్సో కోర్టు భార్గవ్‌కి 20 ఏండ్ల కఠిన కారాగార శిక్షతో పాటు బాధిత బాలికకు రూ.4 లక్షల పరిహారం ఇవ్వాలంటూ తీర్పును వెల్లడించింది. టిక్‌టాక్‌లో కామెడీ వీడియోలు చేస్తూ ఫేమస్ అయ్యాడు భార్గవ్. అనంతరం ఫన్ బకెట్ అంటూ యూట్యూబ్‌లో ఫన్ వీడియోలు చేస్తూ గుర్తింపు తెచ్చుకున్నాడు. అయితే సోషల్ మీడియాలో వీడియోలు తీసే క్రమంలో మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. దీంతో ఆ బాలిక గర్భం దాల్చింది. అయితే ఈ విషయంపై బాలిక తల్లి 2021లో పెందుర్తి పోలీసులను ఆశ్రయించింది. దీంతో భార్గవ్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు.గత నాలుగు ఏండ్లుగా విశాఖ సిటీ దిశ ఏసిపి ప్రేమ్ కాజల్ ఆధ్వర్యంలో ఈ కేసు విచారణ కొనసాగగా.. బాలికను భార్గవ్.. చెల్లి పేరుతో లోబర్చుకొని గర్భవతిని చేసినట్లు తేలింది. దీంతో నేడు విశాఖ పోక్సో కోర్టు 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది.

# సంక్రాంతి స్పెషల్.. 'రాజా సాబ్' నుంచి క్రేజీ అప్‌డేట్.?



పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం రాజా సాబ్ . టాలీవుడ్ డైరెక్టర్ భలే భలే మొగాడివోయ్ ఫేమ్ మారుతి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని సమ్మర్ కానుకగా ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే.అయితే షూటింగ్ ఆలస్యం అవ్వడం.. పోస్ట్ ప్రోడక్షన్ పనులు పెండింగ్ ఉండడంతో ఈ చిత్రం ఏప్రిల్ నుంచి తప్పుకోబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ సినిమా అధికారిక విడుదల తేదీని సంక్రాంతి కానుకగా కొత్త పోస్టర్‌తో ప్రకటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా దీనిపై చిత్రబృందం క్లారిటీ ఇవ్వవలసి ఉంది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861